Digitized by Google

Vol. VI
No. 9

6th April, 1987.
(Monday)
16 Chaitra, 1909 S. E.

THE ANDHRA PRADESH
Legislative Assembly Debates
OFFICIAL REPORT

CONTENTS

	PAGES
ral Answers to Questions.	.. 1
hort Notice Question and Answer.	.. 39
siness of the House.	.. 40
Matter Under Rule 304 :	
re : Hindi Film 'Itiehac'.	.. 44
Calling Attention to Matters of Urgent Public Importance :	
re : Atrocities committed by some persons in Dechavaram, Rompacherla Village, Guntur District.	.. 47
: Police Lathi Charge in Tanikella Village, Sujathanagar Assembly Constituency, Khammam District.	.. 54
apers Laid on the Table.	.. 58
resentation of the Report of the Committee on Petitions.	.. 60
esentation of the Report of the Committee on Privileges.	.. 60
esentation of the Reports of the Committee on Public Accounts Committee.	.. 60
overnment Bills :	
The Andhra Pradesh Advocates' Welfare Fund Bill, 1987. —Introduced.	.. 61
he Andhra Pradesh Charitable and Hindu Religious Institutions nd Endowments Bill, 1987.	.. 62

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH AT LEGISLATIVE ASSEMBLY PRESS, PUBLIC GARDENS, HYDERABAD
1987

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

PRINCIPAL OFFICERS

Speaker :	..	Sri G. Narayana Rao
Deputy Speaker :	..	Sri A. V. Suryanarayana Raju.
Panel of Chairmen :	..	Sri M.V. Krishna Rao.
		Sri M. Rajaiah.
		Sri A. Dharma Rao.
		Smt. Y. Sita Devi.
		Sri Md. Rajabali.
		Sri Rama Narayana Reddy.
Secretary :	..	Sri E. Sadasiva Reddy.
Deputy Secretaries :	..	1. Sri A.V.G. Krishna Murthy.
		2. Sri C. Venkatesan.
		3. Sri N. Pattabhi Rama Rao.
Assistant Secretaries :	..	1. Sri P. Satyanarayana Sastry.
		2. Sri P.V.K.L.N.V. Raghava Sar
		3. Sri K. R. Gopal.
		4. Sri T. Muralidhara Rao.
		5. Sri V.V. Bhaskara Rao.
		6. Sri S. Suryanarayana Murthy.
		7. Sri B. K. Rama Rao.
		8. Smt. S.G. Sumitra Bai.
		9. Sri A. Iswara Sastry.
Chief Reporter :	..	Smt. M.V.S. Jayalakshmi.

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

Ninth Day of the Seventh Session of the

Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Monday, the 6th April, 1987.

The House met at Half-past Eight of the Clock

(Mr. Speaker in the Chair.)

ORAL ANSWERS TO QUESTIONS

Polyster Filament Project

81—

*4675-Q-Sarvasri U. Ramachandra Raju (Vijayawada-West); V. Narayana Rao (Sirpur) and G. Yadagiri Reddy (Ramannapet):—Will the Minister for Small Scale Industries, Commerce and Marketing be pleased to state :

(a) whether it is a fact that a letter of intent has been given by the Centre for the establishment of Polyster Filament Project in our State ;

(b) if so, whether the Project is going to be established ;

(c) the amount of investment involved therein ;

(d) the annual production capacity of the Filament ; and

(e) the employment potential of the said project ?

చిన్నపరిశ్రమల శాఖామంత్రి (శ్రీ ఎస్.రామచంద్రారెడ్డి):—(ఎ) అవునండీ.

(బి) ఈ ప్రాజెక్టుకోసం స్థలాన్ని ఇంకా ఎంపిక చేయవలసి వుంది. రాష్ట్రంలోని ఏదేని వెనుకబడిన ప్రాంతంలో ఈ ప్రాజెక్టును స్థాపించడానికి అనుమతివత్రం ఇచ్చారు.

(సి) ఈ ప్రాజెక్టు వ్యయం దాదాపు రూ. 120/ కోట్ల నుండి రూ. కోట్ల వరకు ఉంటుందని అంచనా.

*An asterisk before the name indicates confirmation by the Member.

(డి) ఈ ప్రాజెక్టు పడాదికి 15,000 టన్నులు ఉత్పత్తి చేసే సామర్థ్యం కలిగి వున్నది.

(ఇ) ఈ ప్రాజెక్టులో వేయి మందికి ఉపాధి లభించగలదని అంచనా.

శ్రీ యు. రామచంద్రరాజు:— ఈ ప్రాజెక్టును ఎక్కడ, ఎప్పుడు ఏ జిల్లాలో ప్రారంభించబోతున్నారు ? ఇంకా ఎక్కువ మందికి ఉపాధి కల్పించే అవకాశం వున్నదా ?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి:— వేయిమందికి ఉపాధి కల్పించటానికి అవకాశం వుందని అంచనా. వెనుకబడిన ప్రాంతంలో ప్రారంభించాలని ప్రభుత్వ నిర్ణయం. కో ప్రమోటర్స్ అభిప్రాయంబట్టి, అక్కడ దొరికే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బట్టి ఫైనల్ డెసిషన్ తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ డి. చినమల్లయ్య (ఇందుర్తి):— చేనేత కార్మికులు ప్రతుకు తెరువు కోసం ఇతర రాష్ట్రాలకు వలస పోతున్నారు కనుక వారికి జీవనాధారం కల్పించటానికి వారికి సహాయపడేట్లుగా త్వరగా ప్రారంభం అయ్యేటట్లు చూస్తారా ?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి:—పరిశీలించడం జరుగుతుంది.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి (నరసాపూర్) :— కేంద్రంనుండి ఎప్పుడు అనుమతి పొందారు ? ఎప్పుడు స్థాపిస్తారు ? జాప్యం కావడానికి కారణాలు ఏమిటి ? వెంటనే స్థాపించటానికి తీసుకుంటున్న చర్యలు ఏమిటి ?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి:— 21-1-86 న లెటర్ ఆఫ్ ఇంటెంట్ రావడం జరిగింది. ఎడ్వర్ టైజ్‌మెంట్ ద్వారా పదిహేనుమంది కోప్రమోటర్స్‌ను ఆహ్వానించడం జరిగింది. వారిలో కొంతమంది సముఖత వ్యక్తం చేశారు. నవభారత్ ఎంటర్ ప్రైసెస్, హైదరాబాద్, గార్డెన్ పేపర్స్ ప్రైవేటు లిమిటెడ్ హైదరాబాద్ వీరిద్దరూ సముఖత వ్యక్తం చేయడం వల్ల వారికి 30-10-86 వరకూ టైమ్ ఇచ్చి తొలత అండర్ స్టాండింగ్‌కు వచ్చినప్పుడు 30 లక్షలు, ఎగ్రిమెంట్ సమయంలో 130 లక్షలు డిపాజిట్ చేయాలని అనుకోవడం జరిగింది. ఇంకా తుది నిర్ణయం తీసుకోవలసివుంది. వారింకా చర్చలకు రాలేదు. కృష్ణా స్టీల్స్, బొంబాయి, సంఘీ కెమికల్స్, హైదరాబాదు, రియలెన్స్ వారిని కూడా ఆహ్వానించడం జరిగింది. తుది చర్చలు ముగిసిన తరువాత సాధ్యమయినంత త్వరగా దీనిని ప్రారంభించడానికి కృషి చేస్తాము.

శ్రీ మహమ్మద్ రజబలి (సుల్తానగర్):— వెనుకబడిన ప్రాంతంలో అంటే రాయలసీమలోనా తెలంగాణాలోనా, అనేది కూడా ఇంకా నిర్ధారణకు రాలేదా? ఇందులో వున్న రహస్యం ఏమిటి ?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :— వెనుకబడిన ప్రాంతంలో తప్పనిసరిగా ప్రారంభించాలని ఇన్‌సిస్ట్ చేస్తున్నాము. ఆర్థికపరమైన ఒడంబడిక, ఒప్పందము తుదిరిన తరువాత కో ప్రమోటర్స్ షాయిస్ బట్టి వెనుకబడిన ప్రాంతంలో

ప్రారంభిస్తాము. ఇప్పుడే ఎక్కడ అనేది చెప్పడం కష్టం. అది కోప్రమోటర్స్ ఛాయిస్ బట్టి వుంటుంది.

మిస్టర్ స్పీకర్:—గవర్నమెంటుకు ఏమీ ఛాయిస్ వుండదా ?

(శ్రీ) ఎస్. రామచంద్రారెడ్డి:— మేము ఆహ్వానించినా చాలామంది ముందుకు రావడం లేదు. ముగ్గురు వచ్చారు, కొత్త పార్టీలను రిక్వెస్ట్ చేస్తున్నాము.

డా. ఎన్. చంద్రమౌళి (చీరాల):— చేనేత వారిని ప్రోత్సహించాలను కున్నప్పుడు పవర్ లూమ్స్‌కు ఇస్తారా? చేనేత మగ్గములపై ఆధారపడిన వారికి దెబ్బ తగలకుండా కొంత వారికి కూడా ఇస్తారా ?

(శ్రీ) ఎస్. రామచంద్రారెడ్డి:— విదేశాలనుండి దిగుమతి చేసుకునే దౌర్భాగ్యస్థితి వుండకూడదని ఈ పరిశ్రమను ఇక్కడే స్థాపించాలని లెటర్ ఆఫ్ ఇంటెంట్ పొందడం జరిగింది. గౌరవసభ్యులు సూచించినట్లు కొంత పర్సంట్ వారికి కూడా ఇవ్వటం జరుగుతుంది.

(శ్రీ) డి. (శ్రీ)పాదరావు (మంథని):— లెటర్ ఆఫ్ ఇంటెంట్ ఎప్పుడు వచ్చింది ? ఎందుకు ఆలస్యం అవుతున్నది.

(శ్రీ) ఎస్. రామచంద్రారెడ్డి:—21-1-86 న లెటర్ ఆఫ్ ఇంటెంట్ వచ్చింది. సంవత్సరం దాటితే ఎక్స్‌టెన్షన్‌కు వ్రాసి అది కూడా పొందటం జరిగింది. కోప్రమోటర్స్‌తో చర్చించడం, వారు ఒక నెల టైమ్ అడిగితే అది ఇవ్వడం జరిగింది. సాధ్యమయినంతత్వరగా ప్రారంభించాలని అనుకుంటున్నాము. ఫైనల్ నిర్ణయం ఇంకా తీసుకోలేదు. అది కోప్రమోటర్స్‌యొక్క ఆభీష్టాన్ని బట్టి, అనుకూలాన్ని బట్టి ఆలోచన బట్టి, వుంటుంది.

Sri Bashiruddin Babu Khan (Bodhan):—I would like to know whether this Company has got any foreign colloboration in technical know how, planning, etc. Whether any foreign capital is to be invested in this ?

(No Answer)

Mr. Speaker:—Nothing like that.

Inclusion of Lingayat and Balija Castes In B.C. List

82—

*7060 Q.--Sarvasri Raichoti Ramaiah (Adoni), V. Rambhupal Choudary (Kurnool), N. Hulikuntappa (Rayadurg) and J.C. Divakara Reddy (Tadipatri):—Will the Minister for Banckward Classes Welfare be pleased to state :

whether there is any proposal to include Lingayat and Balija castes in the Backward Classes list?

రెవెన్యూశాఖామంత్రి (శ్రీ నల్లపరెడ్డి (శ్రీ) నివాసులురెడ్డి):— ఏ లేదండీ.

(శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:— ఈ రాష్ట్రంలో బలిజలో ఎన్ని తెగలు వున్నాయి? కొన్నిటిని బి. సి. లిస్టులో చేర్చి లింగాయతు బలిజను ఎందుకు చేర్చ లేదు? ఇప్పటికైనా చేరుస్తారా? ప్రభుత్వం ధరలను అదువు చేయలేకపోతున్నది కాబట్టి ఈరోజు వున్న ధరల ప్రకారం కమ్మ, రెడ్డి కులాలను కూడా బి. సి. లలో చేర్చవలసివుంది కనుక అలా చేర్చటానికి ఆలోచిస్తారా?

(శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి:— రాంభూపాల్‌చౌదరిగారు వెనుకబడిన తరగతులలో చేరాలనుకుంటున్నారు కాని వాడు కోటీశ్వరులు. బలిజలలో వాడ బలిజ వెనుకబడిన తరగతులలో వుంది. నెట్టి బలిజ విశాఖపట్టణం, తూర్పు, పశ్చిమ కృష్ణా జిల్లాలలో వెనుకబడిన తరగతులలో వుంది. వెలిక బలిజ, కృష్ణ బలిజ వెనుక బడిన తరగతులలో వుంది. లింగాయత్‌కు సంబంధించి జంగ్ అనే సబ్ కాస్టు వెనుకబడిన తరగతులలో వుంది. గాజుల బలిజను కూడా వెనుకబడిన తరగతులలో చేర్చాలని మురళీధరరావు కమిటి సిఫార్సు చేస్తే 166 జి.వో. ప్రకారం ఇంక్లూడ్ చేశారు. మెమో ఇస్యూ చేసిన దానిలో స్టాటిస్కో యాంటి అనే పదం ఉపయోగించబడింది. అది రిజర్వేషన్‌కు అప్లయి అవుతుందా అనేది లా డిపార్టుమెంటు వారి అభిప్రాయం తీసుకుంటాము.

(శ్రీ కుడిపూడి ప్రభాకరరావు (అమలాపురం):— వెనుకబడిన తరగతులలో చేరటానికి ఎలిజిబిలిటి కమ్యూనిటీస్ చాలా వున్నాయి. వాటిని చేర్చటానికి పూనుకుంటారా?

(శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి:— అనంతరామన్ కమీషన్, మురళీధర్ కమీషన్ సాంఘికంగా, విద్యా రూపంలో వెనుకబడిన వారిగా పరిగణించి చేయాలని ఏర్పాటు చేయబడ్డాయి, ఇప్పుడు రాష్ట్రప్రభుత్వం మరో కమీషన్ వేయాలని నిర్ణయం తీసుకున్నది. సిటింగ్ ఆర్ రిటైర్డ్ సుప్రింకోర్టు జడ్జిగాని, హైకోర్టు జడ్జిగాని అధ్యక్షునిగా వేసి బి.సి.కి చెందిన ఎమెనెంట్ పర్సన్‌ను మెంబర్‌గా వెట్టాలనే ఉదేశం వుంది. కాంపోజిషన్ ఆఫ్ ది కమీషన్ ఎట్లావుండాలనేది ఆలోచించి కమీషన్ వేయడం జరుగుతుంది. టరమ్స్ ఆఫ్ రిఫరెన్స్ పది అనేది కూడా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయిస్తుంది.

(శ్రీ ఎమ్. రాజయ్య (అందోలు):— విశాఖపట్టణం మొదలైన జిల్లాల నుండి ఉద్యోగ రీత్యా తెలంగాణా ప్రాంతానికి వచ్చిన నెట్టి బలిజలను ఇక్కడ బి.సి. లుగా ఒప్పుకోవడం లేదు. వారిని బి.సి. లుగా ట్రీట్ చేయాలని కలెక్టర్లకు ఉత్తర్వులు ఇస్తారా?

(శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి:— మురళీధరరావు రిపోర్టును అనుసరించి 166 జి.వో.లో 9 కాస్టులను బి.సి. లిస్టులో చేర్చడం జరిగింది. అందులో గాజుల బలిజవుంది. విశాఖపట్టణం, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు, కృష్ణా జిల్లాలో నెట్టిబలిజను బి.సి లిస్టులో చేర్చడం జరిగింది. దీనిలో ఇబ్బంది లేదు, రాదు.

(శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి:— మైసూరు స్టేటులో రెడ్లను, కమ్మవారిని బి.సి. లిస్టులో చేర్చారు. ఒకనాడు రాజ్యాలు పరిపాలించిన వీరిని ఇవాళ బిజాటనతో

బ్రతుకుతున్నవారున్నారు కనుక వారిని కూడా బి.సి. లిస్టులో చేర్చే ప్రతిపాదన వున్నదా?

(సమాధానం లేదు)

శ్రీ ఎమ్. మల్లేష్ (మైదారం):—లింగధర కోయ అనేవారు ఎస్.టి.లలో వున్నమాట వాస్తవమా? అదిలాబాద్ జిల్లాలో వారికి ఎస్. టి. సర్టిఫికెట్స్ ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్న మాట కూడా వాస్తవమా?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి:— ఇది బి.సి. లకు సంబంధించిన ప్రశ్న. ఎస్.టి.ల గురించి చెప్పాలంటే కష్టం.

శ్రీ ఎ. ధర్మారావు (దుగ్గిరాల):— గాజుల బలిజ కమ్యూనిటిని బి. సి. లిస్టులో చేర్చాలని మురళీధర రావు రిపోర్టులో వుంది ప్రభుత్వం ఇచ్చిన జి.వో. ను హైకోర్టు కొట్టివేసింది. వారిని బి.సి.లలో చేర్చటానికి పూనుకుంటారా?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి:— మురళీధరరావు కమీషన్ రిపోర్టును అనుసరించి 166 జి.వో.లో 9 కులాలను బి.సి. లిస్టులో చేర్చటం జరిగింది. ఆ 9 కులాలలో గాజుల బలిజ వుంది. 25 పర్సంటు నుండి 44 పర్సంటుకు ప్రభుత్వం పెంచిన తరువాత దానిని కోర్టు కొట్టివేస్తే ప్రభుత్వం ఒక మెమో ఇస్యూ చేసింది. ఆ మెమోలో "In view of the judgement dated: 5.9.86, of High Court of Andhra Pradesh, in Writ Petition No. 9457 of 1986, the Government have decided to restore status quo ante prior to the issue of the G.O. first cited in so far as the reservation in favour of B.Cs. is concerned." అన్నారు. నిన్నటినుండి ఈ పాయింట్ మీదనే చర్చజరుపుతున్నాము. నాకు అర్థమయింది ఏమిటంటే లాస్ట్ పార్టు చూస్తే స్టాటిస్కో యాంటి అంటే 166 జి. వో. లో వున్న అంశాలకు అన్వయించాలనే ఉద్దేశ్యం అని. కోర్టు జడ్జిమెంటును దృష్టిలో పెట్టుకుని, ఎన్. ఎస్. ఎస్. లీడర్స్‌లో ఎంటర్ అయిన ఎగ్రిమెంటును దృష్టిలో పెట్టుకుని రిజర్వేషన్స్‌కు మాత్రమే కన్‌ఫైన్ చేసినట్లు అనిపిస్తున్నది. ఇది యాంబిగ్యుయిటిగా కన్పిస్తున్నది. వెంటనే లా డిపార్టుమెంటుకు, ఎడ్వకేట్ జనరల్ రిఫర్ చేసి పిటైనంతవరకూ 15 వ తేదీ క్యాబినెట్ ముందుకు తీసుకువస్తే బాగుంటుందనిపిస్తున్నది. 166 జి. వో. ను రివైజ్ చేస్తూ ఇచ్చిన ఆర్డర్ మెమో అనిపిస్తున్నది. మెమో జి. వో. ను సూపర్ సీడ్ చేస్తుందా లేదా అనే అంశం వుంది. ఒక్క రిజర్వేషన్స్‌కు మాత్రమే స్టాటిస్కో యాంటికి రిస్ట్రిక్టు చేశారా అనిపిస్తున్నది. 15 వ తేదీ క్యాబినెట్‌లో చర్చించిన తరువాత నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

8-50 a.m. శ్రీ యం. వి. కృష్ణారావు (ఇచ్ఛాపురం) :—శ్రీకాకుళం, విశాఖపట్టణం, విజయనగరములలో వుండే తూర్పు కాపులు బి. సి. లో చేర్చబడినారు. మిగతా జిల్లాల్లో వున్నటువంటి తూర్పు కాపులను వెనుకబడిన తరగతులలో చేర్చే ఆలోచన వుందా ?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— మున్నూరు కాపులు, తూర్పు కాపులు కొన్ని జిల్లాల్లో బి. సి. లిస్టులో చేర్చబడి వున్నారు, మిగతా జిల్లాల విషయం పరిశీలించడం జరుగుతుందా అని అడిగారు. కమీషను ఏర్పాటు చేయ బోతున్నాము. కమీషను ముందు అవి అన్ని పెడితే పోతుంది.

శ్రీ బి. హన్మంతు (పాలేర్) :— మున్నూరు కాపు అనే కులానికి యింతకు ముందు బి. సి. సర్టిఫికెట్లు యిచ్చారు, యిప్పుడు యివ్వడానికి నిరాకరిస్తున్నారు. దాని గురించి వివరాలు చెబుతారా ?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— నాకు తెలిసినంతవరకు, two sects among Kapus, i. e. Munnuru Kapus and Thota Kapus are reserved as B. Cs. వారి రిజర్వేషనును డిస్టర్బ్ చేయవద్దు అని రికమండ్ చేయడం జరిగింది — మురళీధర్ కమీషను రికమండేషను, బి. సి. లిస్టులో వుంచుమన్నారు.

Wireless Equipment to Ambulance Fleet

83—

*6470-Q.—Sri M. Rajaiah:—Will the Minister for Health and Medical be pleased to state :

(a) whether there is any proposal to modernise the Government ambulance fleet operating in all the major towns in the State with wireless communication system;

(b) if so, whethre it is also a fact that the said Corporation is engaged in cutting forests and selling wood for paying its staff members; and

(c) the target fixed for the past three years in plantation and achievements thereof?

వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి(డాక్టరు యం ఎస్.ఎస్.కోటేశ్వరరావు):—(ఎ.బి.సి):—రాష్ట్రంలోని పెద్ద పట్టణాలన్నింటికి అంబులెన్స్ సర్వీసులను మెరుగుపరిచేప్రతిపాదన ఉంది. మొదటి దఫాగా బొంబాయిలోని గోల్డన్ హవర్ ప్రాజెక్టు మాదిరిగా జంట నగరాలలో సమర్థవంతమైన అంబులెన్స్ సర్వీసులను ఏర్పాటుచేయడానికి చర్య తీసుకోవడమవుతుంది. స్వచ్ఛంధ సంస్థల సహాయంతో దీన్ని నిర్వహిస్తారు.

Activities of Forest Development Corporation

84—

*6594-Q.—Sri M. Gopalakrishna (Kakinada):—Will the Minister for Forests be pleased to state:

(a) whether it is a fact that the Forest Development Corporation was formed with the object of development of Forests with set targets;

(b) if so, whether it is also a fact that the said Corporation is engaged in cutting forests and selling wood for paying its staff members; and

(c) the target fixed for the past three years in plantation and achievements thereof?

అటవీ శాఖ మంత్రి (శ్రీ ఎ. మహిపాల్ రెడ్డి) :—(ఎ) అవునండీ.

(బి) లేదండీ. పెంచిన తోటలు కాపుకొచ్చేకాలం తర్వాత సంస్థ వాటిని పూర్తిగా వినియోగించుకొంటుంది. విక్రయించడం ద్వారా వచ్చిన ఆదాయాన్ని తోటల నిర్వహణకు, కొత్త తోటలను నాటేందుకు జీతాలు భత్యాలు మొదలగు ఖర్చులతోపాటుగా నిర్వహణపరమయిన ఖర్చులకు, పరిపాలనపరమయిన ఖర్చులకు వినియోగించడమవుతున్నది.

(సి) వివరణను సభాసమక్షంలో ఉంచడమయింది.

సభాసమక్షంలో ఉంచిన వివరణ

గతమూడు సంవత్సరాలలో అనగా 1984–85, 1985–86, 1986–87 లలో సాధించిన మొక్కల పెంపకం లక్ష్యాలు

(హెక్టారులలో విస్తీర్ణం)

సంవత్సరం	యూకలిప్టస్		వెదురు		జీడిమామిడి		కాఫి		మొత్తం	
	లక్ష్యం	సాధించినవి	లక్ష్యం	సాధించినవి	లక్ష్యం	సాధించినవి	లక్ష్యం	సాధించినవి	లక్ష్యం	సాధించినవి
1984–85	2225	1911.97	—	—	1273	985.76	90	76.09	3588	2973.82
1985–86	2055	2560.84	—	—	987	930.62	—	—	3042	3491.66
1986–87	800	842.62	—	—	200	పెంచిన నర్సరీలు	—	—	1000	842.62
మొత్తం	5080	5315.43	—	—	2460	*1916.38	90	*76.09	7630	*7308.10

* మంజూరు చేసిన ప్రాజెక్టుల క్రింద గత సంవత్సరాలలో లక్ష్యాలను అధికమించగా, మిగిలిన విస్తీర్ణంలో మాత్రమే మొక్కలు నాటడమయింది.

(శ్రీ) సి హెచ్. రామచంద్రరావు (తాళ్లరేవు) :—రాష్ట్రములో అడవుల శాఖ క్రింద యిప్పుడు మనకున్నటువంటి ప్లాంటేషను ఎంత ? మనకున్న పరిశ్రమ అను లభ సప్లయి చేయడానికి మరకు ఎంత అయితే సరిపోతుంది ? ఇంకా మనం ఎంత ప్లాంటేషను చేసుకవలసి వుంటుంది ? దానిని చేయడానికి కొత్త స్కీమ్సు వున్నవా ?

(శ్రీ) ఎ. మహిపాల్ రెడ్డి :—ప్రస్తుతం కార్పొరేషను క్రింద యూకిలిప్టస్, బాంబూ 32 వేల హెక్టార్లు, క్యాజూనెట్స్ 4 వేల హెక్టార్లు, కాఫీ 15 వేల 500 హెక్టార్లు ప్లాంట్ చేశారు. ఇప్పుడున్న పరిశ్రమలకు సరిపోయే విధంగా కావాలంటే సంవత్సరానికి పదివేల హెక్టార్లు ప్లాంట్ చేయవలసి ఉంటుంది. ప్రస్తుతం 3500 హెక్టార్లకు చేరుకున్నాము. భవిష్యత్తులో అనేక స్కీమ్స్ చేపట్టడానికి వివిధ స్థాయిలలో ప్రభుత్వ కన్సిడరేషనులో వున్నవి. కొన్ని బ్యాంకు కన్సిడరేషనులో వున్నవి. అవి అన్నీ ఫైనలైజ్ అయితే రాబోయే రెండు సంవత్సరాలలో పదివేల హెక్టార్ల వరకు చేరుకుంటామని ఆశిస్తున్నాను.

(శ్రీ) అజ్మీరా గోవింద నాయక్ (భానాపూర్) :—కోట్ల రూపాయల ఖర్చుతో ఒక ప్రక్క ఫారెస్టువారు చెట్లు నాటుతున్నారు. అదే ఫారెస్టు డిపార్టుమెంటువారు మరోప్రక్క కొన్ని వేల ఎకరాలలో ఆదివాసీలతో చెట్లు నరకడములో వున్న అర్థం ఏమిటి ? దయచేసి మంత్రిగారు చెబితే బాగుంటుంది.

(శ్రీ) ఎ. మహిపాల్ రెడ్డి :— అధ్యక్షా, వారు అడిగినటువంటి ప్రశ్న ఫారెస్టు డిపార్టుమెంట్‌కు సంబంధించింది. యీ క్వశ్చన్ ఫారెస్టు డెవలప్‌మెంటు కార్పొరేషనుకు సంబంధించింది.

(శ్రీ) వి. శ్రీరాములు (వర్ధన్నపేట) :—ప్రశ్న 'సి'లో అడిగిన విధంగా ఫారెస్టు డెవలప్‌మెంటు కార్పొరేషను ద్వారా ఎన్నితోటలు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు, ఎన్ని సాధించారు ? ఈనాడున్న ఎకాలాజికల్ పరిస్థితులదృష్ట్యా చెట్లను నాటవలసిన పరిస్థితి ఉధృతం చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక ఫండ్సు యిస్తున్నామని చెబుతున్నాయి. ఆ కార్యక్రమం క్రింద గత మూడు సంవత్సరాలలో నిర్ణయించిన లక్ష్యం ఎంత ? ఎంతవరకు మొక్కలు నాటారో వివరాలు చెబుతారా ? రెండవది, యీ కార్పొరేషను ద్వారా గ్రామాల్లో మొక్కలు నాటే కార్యక్రమం క్రింద ఎన్.ఐ.పి సిలకు ఎంప్లాయిమెంటు కల్పించే పద్ధతిలో ఏ స్కీమ్సు వున్నవో చెబుతారా ?

(శ్రీ) ఎ. మహిపాల్ రెడ్డి :—గత మూడు సంవత్సరాలలో నిర్ణయించిన లక్ష్యం ఎంత, ఎంత సాధించామనే వివరాలు సభా సమక్షములో వుంచడమయింది. పోతే అనేక కార్యక్రమాలు కార్పొరేషను ద్వారా వేవారి అభివృద్ధికోసరకు తీసుకోవడం జరిగింది. ట్రయిబల్స్‌కు ఎంప్లాయిమెంటు జనరేట్ చేయాలనే ఉద్దేశముతో కాఫీ ప్లాంటేషను పెట్టాము. సిలోను కాందీశీకులకు వుద్దేశించబడి అనేక కార్యక్రమాలను విశాఖపట్టణం జిల్లాలోని పాడేరు ప్రాంతములో చేపట్టబడినవి అని మనవిచేస్తున్నాను.

Sri Bashiruddin Babu Khan :—The Forest Development Corporation's main objective is the development of the forests. The Corporation is also extracting timber from the forests which is not the part of their objective. Why the Corporation is going ahead with only eucalyptus plantations at a large scale ? Is it to have ecological balance ?

(శ్రీ) ఎ. మహిపాల్ రెడ్డి :—ఈనాడు అవసరానికి మించి చెట్లను నాటడం అనేది జరగడం లేదు. ఎక్కడైతే ప్లాంటేషను పెట్టారో - డిగ్రేడ్ ఫారెస్టును పరికివేసి కొత్త ఫారెస్టును డెవలప్ చేయడం జరుగుతోంది. కేవలం యూక్లిప్టస్‌ను ఎక్కువగా పెంచాలనే ఉద్దేశము - అది చాలా తొందరగా వచ్చే పల్ప్ కంటెంటు ఎక్కువగా వున్న స్పయిసెస్ - అతి తక్కువ కాలములో వస్తుంది. దానిని ఫ్యాక్టరీలకు సప్లయి చేస్తే నేచురల్ ఫారెస్టు మీద పెత్తడు తగ్గుతుందని మనవి చేస్తున్నాను.

(శ్రీ) సి. నర్సిరెడ్డి (మక్తల్) :—ప్లాంటేషను గురించి మూడు సంవత్సరాల టార్గెటును ఎచీవ్‌మెంట్‌ను చెప్పారు. ఎచీవ్‌మెంటు పెరుగుతుంది, అయితే మొక్కలు నాటినంత మాత్రాన సరిపోదు. నాటిన వాటిలో ఎన్ని మొక్కలు బ్రతుకుతున్నవి ? బ్రతుకుతున్నవా లేదా అనే దానినిబట్టి ఫారెస్టు ఎంత డెవలప్ అవుతుందనేది తెలుస్తుంది. అది చెప్పండి.

(శ్రీ) ఎ. మహిపాల్ రెడ్డి :—ఫారెస్టు డెవలప్‌మెంటు కార్పొరేషను క్రింద మొట్టమొదట స్టార్టు అయింది 76-77 సంవత్సరములో అయితే ఆ సంవత్సరములో మొక్కల పర్సంటేజ్ ఆఫ్ సర్వయివల్ కొంత తక్కువ అయినమాట వాస్తవము. యాజ్ ఆన్ టు డే ఫారెస్టు డెవలప్‌మెంటు కార్పొరేషను ద్వారా పెంచుతున్న మొక్కలలో 90 టు 95 పర్సంటు సర్వయివల్ వుందని మనవి చేస్తున్నాను.

Vidyut Centre on the Left Banks of Srisailam Project

85—

*4946—Q.—Sarvasri S. Satyanarayana Rao (Avanigadda), P. Venkatarathnam (Tiruvuru) and K. Venkata Rao (Malleswaram) :—Will the Minister for Power be pleased to state :

(a) whether there is any proposal to erect a Vidyut Centre on the Left Bank of Srisailam ; and

(b) if so, the time by which it is expected to be started and completed ?

విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి (శ్రీ యం. నర్సింహులు) :— అధ్యక్షా,

(ఎ) అవునండి.

(బి) ఈ ప్రాజెక్టు పని 1987—88వ సంవత్సరంలో ప్రారంభించి, 1994-95 నాటికి పూర్తి చేయాలని ఉద్దేశించడమయింది.

(శ్రీ ఎస్. సత్యనారాయణరావు :— గాని ఎస్టిమేటెడ్ ఎంత ? అది పూర్తి అయిన తరువాత ఎన్ని మెగావాట్స్ విద్యుత్ ఉత్పత్తి అవుతుంది ?

(శ్రీ యం. నర్సింహులు:— అది మొత్తం 990 మెగావాట్స్‌గల ప్లేషను. సుమారు 418 కోట్ల ఖర్చుతో పూర్తిచేయాలనే వుద్దేశమని మనవిచేస్తున్నాను.

(శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:— శ్రీశైలం లెఫ్టు బ్యాంకు పవరు హౌసు అదే విధంగా ముద్దనూరు థర్మల్ పవరు హౌస్ - యీ రెండు ప్రాజెక్టులను ఫారిన్ ఎసిస్టెన్స్‌కు పంపించిన విషయం వాస్తవమా ? వాటికి ఫారిన్ ఎసిస్టెన్స్ యివ్వడానికి ఆదేశాలు వచ్చినవా ? రెండవ ప్రశ్న. ఇప్పుడున్నటువంటి శ్రీశైలం రైట్ సైడ్ పవరు హౌసుకు వాటరు లేక 7 యూనిట్లలో 2 యూనిట్లు పనిచేస్తున్నవి. లెఫ్టుసైడ్ 6 యూనిట్సుకు వాటరు ఎక్కడి నుండి తెస్తారు ?

(శ్రీ ఎమ్. నర్సింహులు:— మన ప్రభుత్వం ఫారిన్ ఎయిడ్ కోసం అడిగిన మాట వాస్తవం. మే నెలలో జపాన్ నుంచి ఐక టీం రాబోతున్నది. వారు వచ్చి చూసిన తరువాత ఈ సంవత్సరంలో ఈ స్కీము ప్రారంభించడం జరుగుతుందని అనుకొంటున్నాము. ఈనాడుటున్నటువంటి వనరులను సద్వినియోగం చేసుకోవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. 9-00 a. m.

(శ్రీ కె. సి. దివాకర రెడ్డి:— ఈనాడు రైట్ సైడ్ రెండు టర్బయిన్సు మాత్రమే పనిచేస్తున్నాయి. అటువంటప్పుడు రేపు ప్రతిపాదించే 6 టర్బయిన్సుకు ఎక్కడి నుంచి నీరు తీసుకొని వస్తారు ? నీరు వెనుకకు పోతుంది, దానినుంచి చేయవచ్చునని మంత్రిగారు అంటారేమో. ఆ నీరు వేస్ట్ చేయడం వల్ల ఎంతో నష్టం అవుతున్నది. అది కాలిక్యులేట్ చేశారా ?

(శ్రీ ఎమ్. నర్సింహులు :— మనకు ప్లేషన్సు ఉండడంలో తప్పులేదు. వర్షపాతం ఉన్నప్పుడుయినా వాటిని ఉపయోగించుకోవడానికి వీలుఅవుతుందనే ఉద్దేశంతో ఈ ప్లేషన్సు ఏర్పాటుచేసుకోవాలని భావిస్తున్నాము.

(శ్రీ కె. సి. దివాకర రెడ్డి:— 414 కోట్లు ఖర్చు పెట్టి సీజనల్‌గా వాడుకుంటామని అనడంలో ఎంత న్యాయం ఉంటో ఆలోచించండి దానికి బదులు థర్మల్ ప్లేషను పెట్టే అవకాశం ఉంది కదా ?

(శ్రీ ఎమ్. నర్సింహులు:— వనరులను ఉపయోగించుకోవడంలో తప్పు లేదు. సెంట్రల్ ఎయిడ్ మనకు వచ్చే అవకాశం ఉంది. దానిని ఉపయోగించి ఈ ప్లేషను ఏర్పాటు చేసుకునే అవకాశం ఉంది.

(శ్రీ డి. చినమల్లయ్య:— మనరాష్ట్రానికి విద్యుచ్ఛక్తి కొరత నివారణోపాయానికి ఇచ్చంపల్లి ప్రాజెక్టు ప్రారంభించనున్న మాట వాస్తవమా ?

(శ్రీ ఎమ్. నర్సింహులు:— అది సెపరేటు క్వశ్చన్.

(శ్రీ ఎమ్. ఓంకార్ (నరసంపేట):— ఎడమ గట్టుపైన విద్యుత్ కేంద్రము అనేది ఎడమకాల్వ త్రవ్వి టన్నెల్ తీసిన తరువాత ప్రారంభిస్తారా ? లేకపోతే

చానితో నిమిత్తం లేకుండా ప్రారంభిస్తారా? ఎడమకాల్వ టన్నెల్ పని ఎప్పుడు ప్రారంభిస్తారు? ఎప్పుడు పూర్తి చేస్తారు?

శ్రీ ఎమ్. నర్సింహులు:—నేను నా జవాబులో చెప్పాను. 1987–88 లో ప్రారంభించి 1995 నాటికి పూర్తి చేయాలనే ఉద్దేశం ఉందని చెప్పాను.

శ్రీ ఎమ్. ఓంకార్ :— అది లెప్టు బ్యాంకు కెనాల్ కన్‌స్ట్రక్షనుతో ముడివడి ఉందా?

శ్రీ ఎమ్. నర్సింహులు:— దానికి సంబంధం ఏమీ లేదు.

డా. ఎమ్. వి. మైసూరారెడ్డి (కమలాపురం):—వర్షపాతం తగ్గిపోవడము వల్ల హైడల్ జనరేషనుకు చాలా ఇబ్బందికరంగాఉన్నమాట వాస్తవమని మంత్రిగారికి తెలుసు. వర్షపాతం తక్కువ ఉండడం వల్ల హైడల్ జనరేషను తగ్గి విద్యుచ్ఛక్తి కోత విధించవలసి వచ్చిందని శాసనసభలో మొన్న మంత్రిగారు చెప్పారు. కనుక దానిమీద ఎక్కువగా ఆధారపడడం మంచిది కాదుకదా. 40% హైడల్, 60 o/o థర్మల్ ఉంటే మేలు అని చాలామంది ఈనాడు అంటున్నారు. ముద్దనూరు థర్మల్ కేంద్రంలో 210 మెగావాట్లవి రెండు యూనిట్లు పెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని అడిగిన మాట వాస్తవమా? మీరు థర్మల్ విద్యుత్ కేంద్రాల గురించి ఎందుకు కాన్ సెంట్రేట్ చేయరు?

శ్రీ ఎమ్. నర్సింహులు:— ముద్దనూరు విషయంలో కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగింది. క్లియరెన్స్ ఇంకా రాలేదని మనవిచేస్తున్నాను.

Procurement of Cement in Open Market

86—

*5970–Q.–Sarvasri C. Ramachandraiah (Cuddapah), M. Gopala Krishna, S.V. China Appalanaidu (Bobbili), Ch. Ramachandra Rao, K. Adenna (Santhanuthalapadu) and T. Penchalaiah (Kodur) :—Will the Chief Minister be pleased to state :

(a) whether it is a fact that the Government have incurred heavy expenditure due to procuring cement from open market ; and

(b) if so, the steps proposed to allot sufficient quantity of controlled cement to the various projects ?

చిన్నతరహా పరిశ్రమల శాఖ మంత్రి (శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి) :—

(ఎ) లేదండి.

(బి) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ సిహెచ్. రామచంద్రరావు :— రాష్ట్ర ప్రభుత్వానికి ఫ్యాక్టరీల నుంచి లెవీ సిమెంటు సకాలంలో ఇవ్వనిమాట వాస్తవమా? ఒక్కొక్క ఫ్యాక్టరీనుంచి ఎంత లెవీ సిమెంటు ఇస్తున్నారు? అది సరిపోక బైట మార్కెట్ నుంచే కొనే మాట నిజమా? కంట్రోలు రేటు ఎంత? బైట మార్కెట్‌లో రేటు ఎంత? రెండింటికి ఖరీదులో వ్యత్యాసం ఎంత?

శ్రీ ఎస్. రామచంద్రా రెడ్డి :— వివిధ ప్రాజక్టులకోసం సరిపోయే కంట్రోలు సిమెంటు పరిమాణం గురించి నేను మాట్లాడం లేదు. మేజరు, మీడియం. ఇరిగేషను ప్రాజెక్టులకు సంబంధించి సెంట్రల్ వాటర్ కమీషను డైరెక్టుగా ఇవ్వడం జరుగుతున్నది. అదేవిధంగా ఎలక్ట్రిసిటీ బోర్డుకు సంబంధించి సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీవారు డైరెక్టుగా సిమెంటు ఇవ్వడం జరుగుతున్నది. ఈ రెండు డిపార్టుమెంట్సులో సిమెంటు కొరతవల్ల ఏ ప్రాజెక్టు ఆగిపోలేదు. బహిరంగంగా సిమెంటు కొనుగోలు చేసిన సందర్భాలు కూడా లేవు.

శ్రీ కె. ఆదెన్న :— గవర్నమెంటుకు కావలసినంత సిమెంటు ఇండెంటు చేసినప్పుడు వారు సకాలంలో సప్లయి చేయడం లేదని చాలా డిపార్టుమెంట్సు నుంచి కంప్లయింట్సు వస్తున్న మాట వాస్తవమా ?

శ్రీ ఎస్. రామచంద్రా రెడ్డి :— మనం అడిగినంత కోటా కేంద్ర ప్రభుత్వం ఇవ్వడం లేదు. అది వాస్తవమే.

శ్రీ ఎస్. పి. చిన అవ్వలనాయుడు :— ఈ లెవీ సిమెంటు సకాలంలో సప్లయి చేయకపోవడంవల్ల వివిధ ప్రోగ్రామ్సుయొక్క పనులు స్థంభించి పోతున్నాయి. అది ప్రభుత్వం దృష్టికి వచ్చిందా ?

శ్రీ ఎస్. రామచంద్రా రెడ్డి :— ఎలక్ట్రిసిటి బోర్డు, ఇరిగేషను ప్రాజక్టుల గురించి నేను చెప్పాను. 52, 60 డిపార్టుమెంట్సు ఉన్నాయి వారికి కావలసిన సిమెంటు మనం ప్రొక్యూర్ చేసి ఇవ్వాలనే సందర్భంలో బైట వర్కేజ్ చేసిన సందర్భాలు ఉంటాయి. దానికి డిపార్టుమెంటువైజు స్పెసిఫిక్‌గా ప్రశ్న వేస్తే దానికి సులభంగా సమాధానం చెప్పడం జరుగుతుంది. 50 డిపార్టుమెంట్సు లో ఎప్పుడు ఎవరు ఎంత కొన్నారు అని అడిగితే చెప్పడం కష్టం.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి :— బైట మార్కెట్లో ఏమైనా కొంటున్నారా అంటే లేదని మంత్రిగారు అన్నారు. కేంద్ర ప్రభుత్వంవారు మీకు అవసరమైనంత ఇస్తున్నారా అంటే లేదని అన్నారు. మనం వాళ్ళినంత ఇవ్వడం లేదు. అటు వంటప్పుడు మిగిలిన అవసరాలు ఎట్లాగ పూర్తి చేస్తున్నాము. మనం అడిగిన దానికి వారు ఇచ్చేదానికి ఎంత తేడా ఉంది ? ఆ తేడా ఎట్లాగ పూర్తి చేస్తున్నాము. ఆ మేరకు పనులు ఆగిపోతున్నాయా లేదా ?

శ్రీ ఎస్. రామచంద్రా రెడ్డి :— ఇరిగేషను ప్రాజెక్టు గురించి బహిరంగంగా కొన్నది లేదని మనవి చేస్తున్నాను. ఆర్. ఆడ్. బి., పంచాయతి రాజ్ మొదలైన డిపార్టుమెంట్సుకు క్వార్టరుకు 4 లక్షల మెట్రిక్ టన్నులు కావాలని అడిగితే 1.23 మాత్రమే ఇస్తున్నారు. ఇచ్చిన దానిలో పర్దుబాటు చేస్తున్నాము. ఆయా డిపార్టుమెంట్సులోని ఎస్. ఇ. బు., సి. ఇ. లు ప్రయివేటుగా కొనుగోలు చేసే మాట స్పెసిఫిక్‌గా ఇక్కడ చెప్పడం కష్టం. స్టార్డు క్వొశ్చన్ కాకుండా అన్‌స్టార్డు క్వశ్చన్ వేస్తే సమాధానం చెబుతాను.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి :— మీరు అడిగింది ఎంత, వారు ఇచ్చింది ఎంత, లోటు ఎంత ? ఆ లోటు ఎట్లాగ భర్తీ చేస్తున్నారు ?

(శ్రీ ఎస్. రామంచార్రి రెడ్డి :— 4 లక్షల మెట్రిక్ టన్నులు క్వార్టరుకు కావాలని రాష్ట్ర ప్రభుత్వం అడిగింది. కాని వారు 1.28 మెట్రిక్ టన్నులు ఇస్తున్నారు.

(శ్రీ వి. శ్రీరాములు :— మంత్రిగారు స్పెసిఫిక్‌గా అడిగితే చెబుతానని అంటున్నారు. ఇప్పుడు అడిగిన దానికి కూడా సమాధానం చెప్పవలసి ఉంది. హౌసింగు బోర్డు కాని వీకర్ సెక్షన్ను హౌసింగు కార్పొరేషను కాని సిమెంటును బైట కొనే విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా ? వరంగల్ జిల్లాలో అనేకసార్లు లెవీ సిమెంటు దొరకక బైట బహిరంగ మార్కెట్లో కొనడం జరిగింది. మీరు లెవీ కింద ఇచ్చే రేటు ఎంత, బైట మార్కెట్లో కొనే సిమెంటు రేటు ఎంత ?

9-10 a. m.

(శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :—లేవీ సిమెంటు రేటు రూ. 49.00 ఉంది. ఓపెన్ మార్కెట్‌లో సిమెంటు రేటు రూ. 58 నుంచి 60 వరకు ఉంది. ఎస్.ఇ.లు, ఇ.ఇ.లు జిల్లాలలో ఉండి పనులు చేయిస్తూ ఉంటారు. మొత్తం 64 డిపార్టుమెంటులలో ఎక్కడ ఎలా కొంటున్నది లిప్తపాటులో చెప్పడం వీలుకాదు. వేరే విధంగా అడిగితే సమాచారం తెప్పించి చెప్పడానికి వీలుంటుంది.

(శ్రీ పి. వెంకటపతి (సత్తెనపల్లి) :—వివిధ డిపార్టుమెంటులకు సంబంధించిన హౌసింగ్ స్కీమ్సు, ఎన్.ఆర్.ఇ.పి; ఆర్.ఎల్.ఇ.జి.పి; మొదలైన వాటిలో సిమెంటు లేనందువల్ల కర్ఫ్యూలో పడి సకాలంలో సిమెంటు సప్లయ్ చేయనందు వల్ల పనులు ఆగిపోతున్నాయి.

మిస్టర్ స్పీకర్ :—సిమెంటు లేకుండా చాలా పనులు ఆగిపోయాయి అంటే—ఎస్.ఇ.లు, ఇ.ఇ.లు; లోకల్‌గా సిమెంటు తీసుకుంటే ఆ వివరాలు సేకరిస్తాము అంటున్నారు.

(శ్రీ పి. వెంకటపతి :—సిమెంటు కొరకు చర్య తీసుకోవాలి కదా?

మిస్టర్ స్పీకర్ :—(మంత్రిగారితో) సిమెంట్ ఇవ్వడం లేదు—దాని కొరకు చర్య తీసుకోవాలి—ప్లీస్ మేక్ ఎఫర్ట్స్.

Supply of Essential Commodities by A.P. Marketing Federation

87—

*6306-Q.-Sri K.Nageswara Rao(Kothagudem) :-Will the Minister for Co-operation be pleased to state:

(a) whether it is a fact that the Andhra Pradesh Co-operative Marketing Federation (Markfed) is planning to supply essential commodities at the door-steps of the consumers in the Twin Cities of Hyderabad and Secunderabad at whole sale rates?

(b) if so, the details thereof; and

(c) whether the said scheme will be extended to the other Cities in the State?

సహకార శాఖ మంత్రి (శ్రీ వై. రామకృష్ణుడు) :— ఎ మరియు బి : ఆంధ్ర ప్రదేశ్ మార్క్ఫెడ్ సంస్థ 1978లో ఇంటింటికి వెళ్ళి నిత్యావసర వస్తువులు అందించే పనిని 17 కాలనీలలో ముందు ప్రారంభించి తరువాత పెద్ద పెద్ద పారిశ్రామిక సంస్థల క్యాంటీన్లకు — ఐ.డి.పి.ఎల్; బి.హెచ్.ఇ.ఎల్., ఇ.సి.ఐ.ఎల్., ఆర్.ఎస్.సి., ఆల్విన్, ఐ.డి.ఎల్. ప్రభుత్వ హాస్టల్స్, కెఫేలు వగైరాలకు విస్తరింప చేసింది. ఈ సంస్థ నిత్యావసర వస్తువులు బియ్యం, పప్పులు, వంటనూనె, గోధుమలు, చింతపండు సరఫరా చేస్తున్నది. దాదాపు 80 వేల మంది వినియోగదారులకు ఏడు లక్షల రూపాయల సరుకుల మేరకు అత్యంత తక్కువ ధరలకు సరఫరా చేస్తున్నది.

పి.—మార్క్ఫెడ్ జంటనగరాలలోని ఇతర స్థలములలోను, విశాఖపట్టణం, విజయవాడ నగరాలలోను ఈ కేంద్రాలను ఏర్పాటు చేసే సాధ్యాసాధ్యాలను గురించి ఆలోచిస్తున్నది.

శ్రీ ఏ. ధర్మారావు :—మార్క్ఫెడ్ సిటీలోనే కాకుండా రాష్ట్రంలో ఉన్న ఇతర కన్యూమర్స్ స్టోర్సులకు కూడా హోల్ సేల్ రేట్స్ సప్లయ్ చేసే విషయం పరిశీలిస్తారా ?

శ్రీ వై. రామకృష్ణుడు :—పరిశీలించడం జరుగుతుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నకిరికల్) :—వల్లెటూర్లలో కూడా సప్లయ్ చేయించడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ వై. రామకృష్ణుడు :—చాలావరకు నిత్యావసర వస్తువులు సప్లయ్ చేస్తున్నాము. గౌరవ సభ్యులు సూచించిన విధంగా పరిశీలించి తగిన చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—మొత్తం సొసైటీలలో ఇప్పటికే కొంత భాగం నిత్యావసర వస్తువులు సప్లయ్ చేస్తున్నారు.

శ్రీ వై. రామకృష్ణుడు :—నిత్యావసర వస్తువులు సప్లయ్ చేయడానికి—సూపర్ బజారులు, కన్యూమర్స్ సొసైటీలు కూడా నిత్యావసర వస్తువులు గ్రామాలలో సప్లయ్ చేస్తున్నాయి. 1500 నుంచి 2000 వరకు ఉన్న ఈ సొసైటీలు గ్రామాలల్లో ఈ పని చేపట్టడం జరిగింది. ఎక్కడా కూడా పూర్తిగా జరగడం లేదు. సొసైటీలను సింగిల్ విండో సిస్టమ్‌లోకి మార్చడం పూర్తయిన తరువాత సొసైటీలకు ఆ పనిని అప్పగించాలని ఆలోచన ఉంది. తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ మహమ్మద్ జానీ (గుంటూరు 1) :—పట్టణాలలో ఉన్న సూపర్ బజార్లు నిత్యావసర వస్తువులు లోకల్ మార్కెట్‌లో కొని సప్లయ్ చేయడంవల్ల ఉద్దేశం నెరవేరడం లేదు. సొసైటీల ద్వారా తక్కువకు వస్తుందనేది—ఈ విధానం ద్వారా ఆ లాభం పొందలేక పోతున్నారు. విజయవాడ, విశాఖపట్టణంలకు మార్క్ఫెడ్ విస్తరణ చేస్తాము అంటున్నారు. అట్లాగే ముఖ్యమైన గుంటూరు,

కాకినాడ, తిరుపతి పట్టణాలకు కూడా మార్కెట్‌ను విస్తరించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా?

(శ్రీ) వై. రామకృష్ణుడు:—ఎక్కడ నుంచి అయితే డిమాండు రావడం జరుగుతుందో అక్కడ ఫీజిబిలిటీ వర్క్‌వుట్ చేయడం జరుగుతుంది. విజయవాడ, విశాఖపట్టణాలలో పరిశ్రమలు ఎక్కువ ఉన్నందున అక్కడ డిమాండ్ రావడం జరిగింది. ఎక్కడ ఔట్‌లెట్స్ ఓపెన్ చేస్తే ఫీజిబిలిటీ ఉంటుంది పరిశీలన చేస్తున్నాము. అట్లాగే ఇతర పట్టణాల విషయంలో డిమాండు చూసి పరిశీలించడం జరుగుతుంది.

(శ్రీ) ఎమ్. ఓంకార్:—పబ్లిక్ సరఫరా సిస్టమ్‌ను స్ట్రెంథెన్ చేయాలని కోరుతూ వస్తున్నాము. నిత్యావసర వస్తువులు సామాన్యుడికి ధరలకు సప్లయ్ చేయడం అసాధ్యం అవుతున్న దృష్ట్యా సింగిల్ విండో విధానం వచ్చాక తప్పకుండా దీనిని అమలు చేస్తామని హామీ ఇస్తారా?

(శ్రీ) వై. రామకృష్ణుడు:—సింగిల్ విండో పెట్టడంలో ఉద్దేశంలో ఇది కూడా ఉంది. నిత్యావసర వస్తువుల పంపిణీ చేయాలనే ఈ కార్యక్రమం పెట్టడం జరిగింది. ఈ సంస్థలు కీఆర్గనైజ్ అయిన తరువాత నిత్యావసర వస్తువులు పంపిణి చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నాము.

శ్రీమతి వై. సీతాదేవి(ముదినేపల్లి):—మార్కెట్ సొసైటీల పై హౌస్ కమిటీ వేయడం జరిగింది. అది రిపోర్టు ఇవ్వలేదు. చాలా అవకతవకలు జరుగుతున్నాయని తెలుస్తున్నది—ముఖ్యంగా ఎరువుల విషయంలో వాటిని స్ట్రీమ్‌లైన్ చేయడానికి ఎలాంటి ప్రయత్నాలు జరగడం లేదు, వాటిని ఎలా స్ట్రీమ్‌లైన్ చేస్తారు?

(శ్రీ) వై. రామకృష్ణుడు:—మార్కెఫెడ్, డి.సి.ఎమ్.ఎస్. ల పై హౌస్ కమిటీ వేయడం జరిగింది. ఆ కమిటి రిపోర్టు వచ్చాక అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

Complaint Against Asst, Director Animal Husbandry Kothagudem

88—

*6660—Q.—Sarvasri A. Narendra (Himayatnagar), Baddam Bal Reddy (Karwan), Ch. Vidyasagar Rao (Metpalli) and N. Indrasana Reddy (Malakpet):—Will the Minister for Agriculture and Animal Husbandry be pleased to state :

(a) whether the A.P. State All Animal Husbandry Employees Union, Hyderabad Complained on 4–7–1986 that the Kothagudem Asst. Director, Animal Husbandry Sri C. Chandramouli attempted to commit rape on Smt. G. Anasuya, Attender on 23rd and again on 26th June, 1986 ;

(b) whether Smt. G. Anasuya also gave a representation to the Collector, Khammam ; and

(c) if so, the action taken thereon ?

వ్యవసాయ, పశు సంవర్ధన శాఖ మంత్రి(శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి):— (ఎ) ఈ విషయంలో, ఆంధ్రప్రదేశ్ పశు సంవర్ధన శాఖ ఉద్యోగుల సంఘం నుండి 27-6-1986 తేదీన ఖమ్మం జిల్లా కలెక్టరుకు వినతిపత్రం అందింది.

(బి) అవునండీ. అసోసియేషన్ శ్రీమతి జి. అనసూయ పశు సంవర్ధన శాఖ డైరెక్టరుకు ఇచ్చిన వినతిపత్రం ప్రతిని 4-7-1986 తేదీన ఖమ్మం జిల్లా కలెక్టరుకు ఇచ్చిన మాట నిజమే.

(సి) శ్రీమతి జి. అనసూయ నుండి 4-7-86 తేదీన అందిన ఆర్జీపై పశు సంవర్ధన శాఖ డైరెక్టరు ప్రాథమిక విచారణకు ఉత్తరువు చేశారు. ప్రాథమిక విచారణ నివేదిక ఆధారంగా నిందితుడయిన కొత్తగూడెం, పశు సంవర్ధన శాఖ అసిస్టెంటు డైరెక్టరు డా. చంద్రమౌళిని 25-7-1986 తేదీ నుండి వెంటనే సస్పెన్షన్‌లో ఉంచడమయింది. మహిళా అసోసియేషన్ పై అత్యాచారం చేయడ మయిందని ఆరోపింపబడిన డా. సి. చంద్రమౌళి పై సక్రమంగా విచారణ జరిపే నిమిత్తం 1968, ఆంధ్రప్రదేశ్ సివిలు సర్వీసు (సి.సి.ఎ.) నియమావళిలోని 19 (2), (ఎ) నియమావళి క్రింద ఖమ్మం, పశుసంవర్ధన శాఖ జాయింటు డైరెక్టరు డా. టి. చంద్రయ్యను విచారణ అధికారిగా నియమించడం కూడ జరిగింది. విచారణ అధికారి విచారణ చేస్తున్నారు. నిందితునిపై సంబంధిత పోలీసు అధికారులు కేసు రిజిస్టరు చేశారని ఈ కేసు విచారణకు తగు కోర్టులో చార్జిషీటు దాఖలు చేస్తున్నారని ఖమ్మం జిల్లా కలెక్టరు కూడ తెలియజేశారు.

శ్రీ ఎ. నరేంద్ర :—ఇది జరిగి దాదాపు 9, 10 మాసాలు అయింది. 8 మాసాల క్రిందట యీ ప్రశ్న వేయడం జరిగింది. వారిని సస్పెండు చేసి వారి మీద డిపార్టుమెంటల్ ఎంక్వయిరీ కొనసాగుతూనే ఉంది. కోర్టులో యింకా చార్జ్‌షీట్ చేయనే లేదు. ఎందుచేతనంటే యిది మా యూనియన్‌కు సంబంధించిన విషయం. అసిస్టెంటు డైరెక్టరు మీద చర్య తీసుకోవడం సస్పెన్షన్ అనేది జవాబు కాదు. ఎంక్వయిరీ పూర్తి చేసి ఆ నిందితునికి శిక్షయైన విధంగా యెప్పటిలోగా శిక్ష విధిస్తారు ? 9-20 a.m.

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి :—నేను యింతకుముందే మనవిచేసినాను. విచారణాధికారిని వేసినాము. విచారణ పూర్తి చేశారు. ప్రభుత్వం దగ్గర ఉంది. విగారిస్తున్నాము. రెండవది కోర్టులో కేసు వుంది. ఇది సబ్‌జుడీస్. వారంతా నిర్ణయం చేసిన తర్వాతనే మేము తగిన చర్యలు తీసుకోగల్గుతాము.

శ్రీ ఎ. నరేంద్ర :—మీరు విచారణ పూర్తి చేసినాము అంటున్నారు. మీరు విచారణ పూర్తి చేసిన తర్వాత తీసుకున్న చర్య యేమిటి ? వెంటనే సస్పెండు చేసినారు. విచారణ డిపార్టుమెంటు ద్వారా పూర్తి అయిందని అంటున్నారు. అది వాస్తవమా ? కాదా ? ఆ ఎంక్వయిరీ రిపోర్టులో ఏమి వచ్చింది ? దానిమీద ప్రభుత్వం తీసుకున్న చర్య యేమిటి ?

(శ్రీ) ఆర్. రాజగోపాలరెడ్డి:—విచారణ పూర్తి అయిందని మొన్న 1 వ తేదీన నివేదిక అందినదని అన్నారు. మనము యీ జవాబు పంపించే నాటికి అందలేదు. అందువల్లనే విచారణ పూర్తి కావలసి వుందని చెప్పినాము. ఇప్పినాము. ఇప్పుడేమో 1 వ తేదీన వచ్చిందని అన్నారు. అది పరిశీలిస్తున్నారు. ఏమైనా, కోర్టులో కేసు వుంది. అక్కడ విచారణ పూర్తి అయిన తర్వాత తగు చర్యలు తీసుకుంటాము.

(శ్రీ) బి. కాల్ రెడ్డి :—ఈ విధంగా ఒక మహిళపై అత్యాచారం ప్రభుత్వ డిపార్టుమెంటులో జరుగుతూ ఉంటే మన ప్రభుత్వం కేవలం సస్పెన్షన్ చేస్తుందని చెబుతున్నారు. 90 రోజులలో చార్జుషీట్ దాఖలు చేయవలసిన అవసరం వుంది. ఒకవేళ ఆ విధంగా చేయకపోతే వాడు తప్పించుకుంటారు. మరల ఉద్యోగంలోకి వస్తారు. నిన్నగాక, మొన్న పే అండ్ అక్కౌంట్స్ ఆఫీసులో ఎగ్జిబిషన్ దగ్గర ఒక మహిళను యిదేవిధంగా అత్యాచారం చేయబోతే, వారిద్దరిని అప్పటికప్పుడు సస్పెండు చేసినారు. తర్వాత మరల వారు ఉద్యోగాలలో చేరినారు. ఈ విధంగా యీ చంద్రమౌళికి కూడా అవకాశం కల్పిస్తారు? అతనిని యెందుకు భర్తరఫ్ చేయలేదు? చార్జుషీట్ దాఖలు చేసినవారా?

(శ్రీ) ఆర్. రాజగోపాల రెడ్డి :—పోలీసులు దాఖలు చేస్తున్నారని కలక్టరు గారు మాకు సమాచారం పంపించినారు. విచారణ అధికారి రిపోర్టు వచ్చింది. పరిశీలిస్తున్నాము. ఇంతకంటె తొందరగా చేయవలసిన కార్యక్రమం తక్షణమే సస్పెన్షన్ చేసినాము. చాలా స్ట్రిక్ట్‌గా యాక్ట్ చేసినామని యిందులో యెవరికి యేమీ అనుమానం ఉండవలసిన అవసరం లేదని మనవిచేస్తున్నాను.

(శ్రీ) బి. కాల్ రెడ్డి :—చార్జుషీట్ సబ్‌మిట్ అయిందా అని అడిగినాము 90 రోజులలో చార్జుషీట్ సబ్‌మిట్ చేయాలి కదా? మానభంగం చేయడానికి ప్రయత్నం చేసిన వ్యక్తి కేవలం సస్పెన్షన్ మాత్రమే యెందుకు చేసినారు? గవర్నమెంటు దీనిని తప్పించుకోవడానికి అవకాశం కల్పిస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ :—గవర్నమెంటు తప్పించుకొనే అవకాశం కల్పించడం లేదు. అది వేరే ప్రశ్న. దీనికి సంబంధించింది కాదు.

(శ్రీ) మహమ్మద్ గజబాలీ (సుజాతానగర్) :—తమరు చెలవిచ్చినట్లుగా తప్పించుకొనేందుకు మార్గం లేదు. కాని విలంబన జరుగుతోంది. దీనిమీద ప్రాంప్టు యాక్షన్ జరగలేదు. ఒక స్త్రీ పైన జరిగిన అవమానం యే దైతే ఉందో అది డిపార్టుమెంటులో.....

(శ్రీ) ఆర్. రాజగోపాలరెడ్డి :— ఫిర్యాదు అందిన వెంటనే చర్యలు డిపార్టుమెంటల్‌గా తీసుకోవడం జరిగింది ఏజ్ ఫార్ ఏజ్ దిస్ డిపార్టుమెంటు కన్సర్నెడు ఎక్కడో కలక్టరు దగ్గర ఆయన తీసుకొని, కేసు చార్జుషీటు పోలీసు అధికారులు దాఖలు చేస్తున్నారు. కోర్టులో విచారణ అది అంతా అయిన తర్వాతనే మేము యేమైనా చేయగల్గుతాము.

(శ్రీ మహమ్మద్ రజబాలి :—విచారణ పూర్తి అయిందని ఒకవైపు చెబుతున్నారు. రెండవది విలంబన జరుగుతోంది. చర్య తీసుకోడానికి ఆయనను సస్పెండు చేస్తే యింత పెద్ద నేరానికి యిది పెద్ద పనిష్‌మెంట్ కాదని మనవిచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :—రజబాలీగారూ, దీనిలో రెండు స్టేజస్ ఉన్నాయి. అది ఒక డిపార్టుమెంటల్ ఎంక్వయిరీ, రెండవది రెగ్యులర్ ప్రాసిక్యూషన్. చార్జుషీట్ పడబోతోందని కలక్టరుగారు జవాబు చెప్పినారు. తర్వాత డిపార్టుమెంటల్ ఎంక్వయిరీలో సస్పెన్షన్ యిమిడియట్లీ డిస్‌మిషన్ చేస్తే దీనిలో మరల దీనికి అభ్యంతరాలు ఉంటాయి. దీనికి ప్రొసీజర్ ఉంటుంది.

(శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—యిప్పటికి రిపోర్టు పెట్టినామంటున్నారు. ఆ ఒక్క అమ్మాయి వాంగ్మూలం తీసుకోవలసిన సమస్య యిది. అంతకన్నా పెద్ద సమస్య లేదు. అసలు యీ ఆలస్యం యెందుకు అయింది? మంత్రిగారు చక్కగా చేసినామంటున్నారు. ఆ జాయింట్ కలక్టరు 6 మాసాల నుంచి 7 మాసాల దాకా యెందుకు ఆలస్యం చేసినారు.

(శ్రీ మహమ్మద్ రజబాలి :—దానిని విచారణ చేసిన చక్రయ్యగారు యిప్పుడక్కడ లేరు.

(శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి :—ఆ జాయింట్ డైరెక్టరు విచారణ చేసి రిపోర్టు పంపించినారు. పరిశీలిస్తున్నాము. పెద్ద జాప్యం అనుకోనేదానికి వీలు లేదు. అన్ని చోట్ల మామూలుగా 6 నెలలు జరిగే జాప్యమే. అయితే ఆ సస్పెన్షన్ యీ చర్యలు అప్పుడే తీసుకున్నాము.

(శ్రీ ఎ. నరేంద్ర :—ఇది ఆఫీసులో మధ్యాహ్నం 12 గంటలకు జరిగిన సంఘటన. అక్కడ జాయింట్ డైరెక్టరు విచారణ చేసినారన్నారు. వారిప్పుడు అక్కడ లేరు. డిపార్టుమెంటల్‌గా సస్పెన్షన్ చేసినంత మాత్రాన అది సరియైన చర్య కాదు. సస్పెన్షన్ యీజ్ నాట్ ఏ పనిష్‌మెంట్ ఫర్ ఎనీ బడీ.

(శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి :—లా ఉంది కదా. అటువంటప్పుడు విచారణ పూర్తి అయితే కాని చర్యలు తీసుకోలేము.

(శ్రీ ఎ. నరేందర్ :—ఎంక్వయిరీ రిపోర్టు వచ్చిన తర్వాత యెందుకు డిస్‌మిస్ చేయరు? ఎంక్వయిరీ రిపోర్టు వచ్చింది. కనుక అటువంటి అధికారులను డిస్‌మిస్ చేయించండి.

(శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి :—సభ్యులు యేదైనా తక్షణ చర్యలు తీసుకోవాలని అంటే ఒక సస్పెన్షన్ మాత్రమే చేయగల్గుతాము. తదుపరి చర్యలు కావాలంటే విచారణ పూర్తి కావాలి, యేది తీసుకోలేము కదా? ఆ లిమిటేషన్స్ మనకు ఉన్నాయి కదా?

మిస్టర్ స్పీకర్ :—రిపోర్టు వచ్చింది కాబట్టి ఎస్.ఆర్.నో, యేమి ఉంది? వారు వ్యతిరేకం అంటే what steps do you want to take?

(శ్రీ) ఆర్. రాజగోపాలరెడ్డి:—రిపోర్టులో నిందితునిపైన చేసిన ఆరోపణలు నిరాధారమైనవని రిపోర్టు వచ్చింది. అందువల్లనే Let us wait for the judgment of the court.

(శ్రీ) సి.హెచ్. విద్యాసాగరరావు :—నిందితుని పైన చేసిన ఆరోపణలు నిరాధారమైనవని మంత్రిగారు చెబుతున్నారు. పదే పదే మంత్రిగారే వ్యాఖ్యానిస్తూ ఉంటే విసుగొచ్చి చానిని చెబుతున్నట్లు కనపడతోంది. ఆ మంత్రిగారే చెప్పినారు- అతి త్వరలో చార్జ్‌షీట్ కూడా ఫైల్ చేయబోతున్నారని. అది సెల్ఫ్ కాంటెయ్‌డిక్టరీ స్టేట్‌మెంటు ఎప్పుడయితే చార్జ్‌షీట్ కోర్టులో ఫైలు అవుతుందో డిపార్టుమెంటల్ ఎంక్వయిరీ They can take cognizance of the police enquiry also. పోలీసు కేసు నిరూపణ జరుగుతోంది కాబట్టి చార్జ్‌షీట్ కూడా వారు ఫైల్ చేస్తున్నారు. చార్జ్‌షీట్ ఫైల్ చేస్తూ సంబంధిత అధికారిని సస్పెన్షన్ చేయవలసిందని పోలీసు అధికారులు కూడా వ్రాస్తారు. పోలీసు అధికారులు ఆ విధంగా వ్రాస్తూ ఉంటే మంత్రిగారు ఎంక్వయిరీ యేమీ లేదని అతనిని సేవ్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నట్లు కనపడుతోంది.

(శ్రీ) ఎన్. ఇంద్రసేనారెడ్డి :—ఆ సంబంధిత రికార్డులను సభ ముందు ఉంచమనండి.

(శ్రీ) ఆర్. రాజగోపాలరెడ్డి :—ఇప్పుడు యెవరినీ యే అధికారిని వెనక వేసుకొని రావడం లేదు. విచారణాధికారి రిపోర్టు ప్రకారం అయన పైన చేసిన ఆరోపణలు నిరాధారమైనవని వచ్చింది. ఆయనను వెనక వెనుకొని రాకూడదనే ఉద్దేశ్యంతోనే వారు చార్జ్‌షీట్ దాఖలు చేసిన తర్వాత అది కోర్టులో అయిపోతే దీనిమీద నిర్ణయం తీసుకుంటాము. దాని ప్రకారం యిప్పుడేమి రీయినిస్టేట్ చేయలేదు. We have not reinstated him. We are awaiting for the decision of the Court.

(శ్రీ) ఎ. నరేందర్ :— జాయింట్ డైరెక్టరుగారిని యిన్‌చార్జుగా పెట్టి ఎంక్వయిరీ ఆఫీసరుగా పెట్టినారు. ఆ ఎంక్వయిరీ ఆఫీసర్ వల్ల న్యాయం జరగ లేదు. అయిన నిందితుని డిఫెండ్ చేయడానికి ప్రయత్నం చేసినారు. రిపోర్టులో ఆయన నిందితుడు కాదని తేలిందని చెప్పినారు. కనుక సి.బి.సి.ఐ.డి. యింకా యేదైనా ఎంక్వయిరీ చేయించడానికి సిద్ధంగా ఉన్నారా?

Sri R. Rajagopala Reddy :-The issue is before the Court. Let us wait for the judgement of the court.

(శ్రీ) ఎ. నరేంద్ర :—డిపార్టుమెంటల్ ఎంక్వయిరీ అయిందని చెబుతున్నారు. దానివల్ల న్యాయం జరగదు.

మిస్టర్ స్పీకర్ :—దీనికి ఒక చిన్న సమస్య ఉంది. ఆలోచించండి. ఇది అందరిముందు డిపార్టుమెంటులో పట్టపగలు జరిగిన విషయం. ఇది ఏదో ఆరోపణ జరిగింది. మేము యిక్కడ యేమీ నిర్ణయానికి రావడం లేదు. కాని వారు యేదైతే అడిగినారో సి.బి.సి.ఐ.డి ఎంక్వయిరీ వేయడానికి యేమి యిబ్బంది ఉంటుంది? పోని అది చేయమనండి.

(శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి :—ఇందులో రెండు ఇష్యూలు ఇమిడివున్నాయి. 9-30 a.m. కోర్టులో ఉంది. కోర్టు నుంచి ఏ విధంగా వస్తుందో దానిని బట్టి చేస్తామని మనవి చేస్తున్నాను.

Export of Chillies to Srilanka

89—

*6904-Q.–Sarvasri P. Venkatapathi, P. Ramaiah, J. Venkaiah, (Allur) N. Raghava Reddy:–Will the Minister for Agriculture and Animal Husbandry be pleased to state :

(a) whether it is also fact that Export of Chillies from the State to Srilanka is being handled by the State Trading Corporation Unit, located at Madras;

(b) whether it is a fact that the farmers of our State are not getting fair price due to the control of chillies trade by some merchants of Tamilnadu through S.T.C. Unit located at Madras; and

(c) if so, whether the Government take action to see that the S.T.C. Unit is shifted to Guntur or Hyderabad?

వ్యవసాయా, పశు సంవర్ధక శాఖా మాత్యులు(శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి):- (ఎ) (బి) ఈ విషయం, సమాచారాన్ని అందజేయవలసిందిగా న్యూఢిల్లీలో, స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషను ఆఫ్ ఇండియా, చీఫ్ మార్కెటింగు మేనేజరుకు లేఖ వ్రాయడం జరిగింది. అయితే, అవసరమైన సమాచారాన్ని భారత ప్రభుత్వ మంత్రిత్వ శాఖ ద్వారా పంపినట్లు తెలిగ్రాము ద్వారా అయన తెలియజేశారు. అది అందవలసి వుంది.

(సి) భారత ప్రభుత్వ వాణిజ్య మంత్రిత్వ శాఖ నుండి సమాచారం అందిన వెంటనే అవసరమైన తదుపరి చర్య తీసుకోవడం అవుతుంది.

(శ్రీ యస్. రాఘవరెడ్డి :—ఈ ప్రశ్నకు పూర్తి సమాచారం రాలేదు కాబట్టి శివ తేదీకి పోస్టుపోను చేయండి.

మిన్టర్ స్పీకర్ :—యస్.

(శ్రీ పి. వెంకటపతి :—నేను పోస్టుపోను మెంటుకు అంగీకరించడం లేదు. ప్రశ్న వేసినది నేను. మంత్రిగారు చదివిన సమాధానం ఎవరికి అర్థము కావడం లేదు. వారు తెలుగులో మాట్లాడినారా? ఇంగ్లీషులో మాట్లాడినారా? ఎవరికి అర్థము కాలేదు.

(శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—వారి నాయకులు రాఘవరెడ్డిగారు పోస్టుపోను మెంటుకు ఒప్పుకున్నారు. అసలు పోస్టుపోను మెంటుకు మంత్రిగారిని అడగాలి, వారు ఒప్పుకోవాలి. మంత్రిగారు వద్దు అని చెప్పారా? వారి

నాయకులు పోస్టుపోను మెంటకు ఒప్పుకుంటే వెంకటపతిగారు పోస్టుపోను మెంటుకు నేను ఒప్పుకోను అని అంటారేమిటి ?

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు :—మంత్రిగారు ఇంటరుఫియరు అయి యిద్దరి మధ్యన ఆ విధంగా తగవు పెడతారేమిటి ?

శ్రీ పి. వెంకటపతి :—రాఘవరెడ్డిగారు మా నాయకులే. కాదనడం లేదు, కాని మిరపకాయల సందర్భంలో కాదు. యిక్కడనుంచి సిలోను మిరపకాయలు తీసుకునిపోయి అక్కడ లక్షలాది రూపాయలు మద్రాసు ఎస్.టి.సి. సంపాదిస్తున్నదని నేను ప్రశ్న వేశాను. కాని దీనికి వారు చెప్పిన సమాధానం ఏమిటి అనేది అర్థము కాక మేము ఉంటే దానిని వాయిదా వేయడం ఏమిటి ? దీనికి దానికి సంబంధము ఏమిటి ?

మిస్టర్ స్పీకరు :—సప్లిమెంటరీస్ అడగండి.

శ్రీ పి. వెంకటపతి :—నేను ఈ ప్రశ్న వేసి 7, 8 మాసాలైనది. ఇంత కాలం అయినా వారి దగ్గరనుంచి సమాధానం రాలేదా ?

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి :—యిది భారత ప్రభుత్వ చేతుల్లో ఉన్న విషయం. టెలిఫోనులో మాట్లాడినాము. మేము స్వంతంగా చేయడానికి వీలు లేదు. కమీషనరు ఫరు ఇండస్ట్రీస్, సెంట్రల్ గవర్నమెంటునుంచి సమాధానం రావాలి. టెలిగ్రాం యిచ్చాము అని చెప్పడం జరిగింది. నేను ముందే సమాధానం చెప్పడానికి వీలు లేదని మనవిచేశాను. ఆవేశపడితే ఎట్లాగు.

మిస్టర్ స్పీకరు :—ఈ ప్రశ్నను ముందే పోస్టుపోను చేయవలసి ఉంది.

శ్రీ పి. వెంకటపతి :—ఆవేశపడడం కాదు. నా దగ్గర సబ్జక్టు ఉంది.

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి :—నా సబ్జక్టు కాదు. భారత ప్రభుత్వం నుంచి సమాధానం రావాలి.

శ్రీ పి. వెంకటపతి :—గుంటూరులో మిర్చి కొని సిలోను దాకా తీసుకుని పోయి క్వింటాల్ 2000 రూపాయల నుంచి 2200 రూపాయల వరకు అమ్ముకుంటున్నారు. ప్రయివేటు ఏజన్సీలు తీసుకుని పోతున్నాయి. గుంటూరులో మిర్చి కొనుగోలు ధర క్వింటాల్‌కు 500 రూపాయల నుంచి 600 రూపాయలకు మించి లేదు. వారు కారు చౌకగా కొనే రేటును నిరోధించడానికి ఈ ప్రభుత్వము ఏమి చర్యలు తీసుకుంటున్నది ? దీనికి సమాధానం మంత్రిగారు చెప్పాలి

మిస్టర్ స్పీకర్ :—వాళ్ళే చర్యలైనా తీసుకుని ఉంటే మంత్రిగారు చెప్పేవారే....

(శ్రీ) పి. వెంకటపతి :— గత సీజను పోయింది. ఈ సీజను పోతున్నది. కొత్త మిర్చి మార్కెట్‌కు వచ్చింది. యింకో సీజను కూడా వచ్చి పోతుంది. ఈ లోపల మంత్రిగారి సీజను కూడా పోతుంది.

(శ్రీ) ఆర్. రాజగోపాలరెడ్డి :—యింకో రెండు సంవత్సరాలు ఆగితే సభ్యులు సీజను అయిపోతుంది.

మిస్టర్ స్పీకర్ :—రాఘవరెడ్డిగారు చెప్పారు కాబట్టి,I have postponed the question in the interest of the farmers. Otherwise, I am not supposed to postponed the question. లేకపోతే పోస్టుపోను చేయడానికి వీలు లేదు. I am postponing this to 9th.

(శ్రీ) పి. వెంకటపతి :—9 వ తేదీ నాటికి పోస్టు అవుతున్నదా ? సరే.. థాంక్యూ.

Promotion of A.S.I.'s.

90—

*3440—Q.—Sri V.M. Ranga Rao (Vijayawada—East) :—Will the Ministers for Home be pleased to state :

(a) the number of A.S.I.'s who were promoted as S.I.'s without following the seniority in Vijayawada Urban Police District;

(b) the number of A.S.I.'s that were overlooked for promotion and the length of services rendered by them in A.S I. category;

(c) the merit of the A.S.I.'s who were promoted overlooking the seniors; and

(d) whether the Government look into these promotions and set right the injustice done ?

హోమ్ శాఖామాత్యులు (శ్రీ వసంత నాగేశ్వరరావు):—(అ) 21 మంది ఎ.యస్.ఐలను సీనియారిటి ఉపేక్షించి శాశ్వాలిక ప్రాతిపదికపై యస్.ఐ. లుగా ప్రమోటు చేయడం జరిగింది.

(ఆ) అండ్ (ఇ) 24 మంది సినియారిటి గల ఏ.యస్.ఐలను ఉపేక్షించడం జరిగింది. ప్రమోషను యివ్వకుండా ఉపేక్షించిన వ్యక్తుల పేర్లను, సీనియారిటి అధిగమించి యిచ్చిన ఎ.యస్.ఐ.ల పేర్లను సభాసమక్షమందుంచబడింది.

(ఈ) ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సబ్ ఆర్డినేట్ సర్వీసు రూల్సు క్రింద 37 (ఎ) (1) నియమం క్రింద సబ్ డివిజనల్ పోలీసు ఆఫీసర్సు రికమెండేషన్సు ఆధారంగా విజయవాడ పోలీసు సూపరింటెండెంటు ఎసిస్టెంట్సు సబ్ ఇన్‌స్పెక్టర్లను సబ్ ఇన్‌స్పెక్టర్లుగా ప్రమోటు చేయడం జరిగింది. డి.ఐ.జి.గారు ఆమోదించడం జరిగింది. ప్రమోషన్సు కేవలం శాశ్వాలికంగా సీనియారిటీ ప్రాతిపదికపైన ప్రొబేషను హక్కులు ఏమీ నిర్ధారణ చేయకుండా యివ్వడం అయినది. అందువల్ల అన్యాయం ఏమీ జరుగలేదు.

STATEMENT

Paper to be laid on tha Table of the House Vide L. A. Q. No. 3440 (Starred)

List showing the service particulars of Out of Seniority A. S. Is. overlooked for promotion as Out of Seniority S. Is.

Sl. No.	Rank	Name	Date of Birth	Qualifications	Dat of Appt: as P. C.	Date of B. list as H.C.	Date of promotion as S. I.	Number of Rewards	Number of Defaults.	Remarks
1	2	3	4	5	6	7	8	9	10	11
	S/Sri									
1.	A.S.I. 97	S. Suryanarayan	2-5-40	SSLC (f)	6-7-61	25-11-74	4-5-83	117	—	
2.	170	B. R. Singh	1-7-47	SSLC	18-7-71	15-7-76	30-6-83	6	—	
3.	100	D. V. Chalapathi Rao	15-1-38	Vth Form	6-2-56	29-1-77	30-6-83	8	—	
4.	1196	B. Gopal Rao	13-8-43	SSLC (f)	14-12-61	25-11-74	29-6-83	15	2 Cens :	
5.	351	K. J. Mohan Rao	1-6-43	–do–	12-9-62	25-11-74	29-6-83	31	—	
6.	102	Ch. Venkateshwar Rao	1-8-32	–do–	27-12-56	4-3-76	29-6-83	87	1 Cen.	
7.	383	B. Seetharamaiah	2-2-38	–do–	11-5-59	4-3-76	29-6-83	22	—	

1	2	3	4	5	6	7	8	9	10	11
8.	1009	K. Hanumantha Rao	1-7-42	SSLC	13-11-61	4-3-76	30-6-83	12	1 Cen & 1 Red	
9.	209	D. Bhimaiah	10-6-43	SSLC (f)	26-8-65	10-3-76	26-6-83	25	—	
10.	277	N. Nageshwar Rao	28-4-36	V–Form	15-1-56	10-3-76	29-6-83	40	1 BM	
11.	55	V. V. Raghavaiah	2-3-38	SSLC	27-1-57	10-3-76	29-6-83	72	—	
12.	233	Mohd. Elias	31-1-43	SSLC	15-7-70	29-6-76	30-6-83	2	—	
13.	390	K. L. N. Murthy	8-6-51	Matric	16-7-71	29-6-76	30-6-83	17	2 Cens :	
14.	538	B. Keshava Rao	14-7-38	SSLC (f)	15-12-60	27-6-76	30-6-83	12	—	
15.	391	D. B. Kotaiah	15-7-48	PUC	14-11-72	15-7-76	4-7-83	2	—	
16.	174	P. Subba Rao	10-4-50	SSLC	14-11-72	—	24-7-84	9	—	
17.	1323	A. Dharma Rao	1-7-43	SSLC (f)	8-8-61	25-11-74	1-8-83	64	1 Cen.&I PPM	
18.	311	M. Venkateshwarlu	12-2-50	–do-	5-7-70	16-7-78	9-10-83	9	—	
19.	279	Basheer Ahmed	25-7-34	VIth Fail	14-8-54	17-6-76	9-12-83	25	2 Cen.	
20.	1299	P. V. Nandan Rao	1-7-38	IVth	10-2-59	21-1-77	7-12-83	45	—	
21.	89	Mohd. Mustafa	15-7-49	SSLC	15-7-70	21-1-77	2-7-83	38	—	
22.	197	T. Ganapathi Rao	1-2-51	Matric	15-11-70	14-9-77	19-12-83	7	1 Cen.	
23.	167	T. Raja Rao	1-6-50	SSLC	17-8-71	22-3-77	15-12-83	11	—	
24.	477	S. P. Ranga Rao	12-4-46	Matric	14-6-70	2-8-79	21-3-84	14	1 Cen.	

(C) Merit of the A. S. Is who were promoted as Out of Seniority S. Is. overlooking seniors.

Sl. No.	Rank No. and Name	Date of enlistment as P. C.	Date of Promotion as H. C.	Qualification	Number of Rewards	Number of Defaults	Remarks
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)
1.	1260 N. Nelabaludu	14-1-62	25-11-74	Vth Form	9	2/C	
2.	388 Y. Ramaswamy	10-2-59	25-11-74	Vth Form	59	1 C	
3.	56 T. Sivarao			Form (F)		1 PPI	
4.	448 Ch. Krishnamurthy	9-4-58	7-7-75	SSLC (F)	60	1 C	
5.	218 Md. Abdullah	13-7-66	25-11-74	SSLC	26	1 C	
6.	432 B. Nageswar Rao	15-9-66	16-9-74	PUC (F)	35	—	
7.	216 P. Subba Rao	15-9-65	4-3-76	SSLC (F)	21	—	
8.	345 Ch. V. Subba Rao	14-8-62	4-3-76	SSLC	34	1/C	
9.	569 M. A. Murtuja	13-7-66	12-2-76	XIIth Class	37	—	
10.	99 V. Mastan Rao	12-7-63	4-3-76	SSLC (F)	26	—	
11.	127 A. Venkateswra Rao	14-7-62	25-9-76	SSLC	17	1/R-1966	
12.	128 V. Yesu	15-7-70	29-6-76	XIIth Class	4	1/C	
13.	1128 J. Balaswamy	15-7-70	15-7-76	SSLC	19	—	
14.	354 P. Viswesra Rao	14-11-72	15-1-77	SSLC	18	—	
15.	166 M. Muralikrishna	12-3-60	30-7-70	SSLC (F)	19	1 BM	
16.	385 D. Narayana Rao	14-11-72	29-1-77	B. Com.	28	1/C	
17.	379 K. Arunachalam	31-3-59	25-11-74	Vth Form	6	1 BM 2 Censures I PP I	
18.	774 B. R. Mohana Rao	14-10-69	21-1-77	SSLC	6	1 Cen. 1 R	
19.	313 P. Ahmed Khan	15-7-70	24-7-79	SSLC	6	3 Cen. 1 PP I	
20.	315 D. Babu Rao	14-2-72	24-3-79	SSLC	2	—	
21.	212 Y. Surya Rao	26-8-65	8-12-79	SSLC (F)	38	—	

(శ్రీ) బి. వెంకటేశ్వరరావు (మధిర) :— యస్.ఐ.ల ప్రమోషను గురించి సంబంధిత ఉన్నతాధికారులు పరిశీలన చేస్తున్నారని మంత్రిగారు తమ సమాధానంలో చెప్పారు. విజయవాడకు సంబంధించి మంత్రిగారు సమాచారం యిచ్చారు. యస్.ఐ.ల పోస్టులు ఎంత కాలం నుంచి ఖాళీగా ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు చెబుతున్నది ఈ పోస్టులు ఫిలప్ చేస్తామని. రాష్ట్ర వ్యాప్తంగా యస్.ఐ. పోస్టులు ఎన్ని ఉన్నాయి. అనుభవం లేని యస్ ఐ.లను ఎంతమందిని ప్రమోట్ చేశారో మంత్రిగారు చెబుతారా ?

(శ్రీ) వసంత నాగేశ్వరరావు :— రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి ఖాళీల వివరాలు నా దగ్గర లేవు. 500 యస్.ఐ. పోస్టులు ఖాళీలున్నాయి. అతి త్వరలోనే—విత్ ఇన్ మంత్స్ డేస్ లోనే రిక్రూట్ చేయడం జరుగుతుంది.

గౌరవ సభ్యులు :— దీని విషయంలో రెండు సంవత్సరాల నుంచి యిదే సమాధానం మంత్రిగారు చెబుతున్నారు.

(శ్రీ) వసంత నాగేశ్వరరావు :— సభ్యులు విజయవాడ గురించి ప్రశ్న వేశారు. దానికి సమాధానం చెప్పాను. రాష్ట్ర వ్యాప్తంగా కావలసినటువంటి సమాచారం నా దగ్గర లేదని చెబుతున్నాను. విజయవాడలో తాత్కాలిక ప్రాతిపదిక మీద 20 మందిని ఎ.యస్.ఐ.ల నుంచి, హెడ్ కానిస్టేబుల్స్‌ను ప్రమోట్ చేశారు. విజయవాడ డి.యస్.పి., యస్.పి. గారు తాత్కాలిక ప్రాతిపదికపై గత చరిత్రను దృష్టిలో పెట్టుకుని వారి ప్రొబేషనును డిక్లేరు చేయకుండా యస్. అండ్ ఐ. లుగా ప్రమోట్ చేయడం జరిగింది. ఇప్పుడు స్టేట్‌కు సంబంధించి రిక్రూట్‌మెంట్ బోర్డును వేశాము. యస్.ఐ.ల రిక్రూట్‌మెంటు నెలలో కాదు, రోజులలోనే చేస్తాము. వీటికి లక్షల కొలది ఎప్లికేషన్సు వస్తాయి. వీటికి కొన్ని ఫారమ్సు ఉంటాయి. అవి అన్ని తయారు అవుతున్నాయి. ఇదంతా రిక్రూట్‌మెంటు చూస్తున్నది. జి.ఓ. కూడా ఇస్యూ చేయడం జరిగింది. ఎడ్వర్టయిజ్‌మెంటు కూడా చేయడం జరిగింది. 500 మంది యస్.ఐ.లను బోర్డు రిక్రూట్ చేయడం జరుగుతుంది.

(శ్రీ) ఎం. భాగారెడ్డి (జహీరాబాద్) :— తాత్కాలికంగా ప్రమోషన్ ఇచ్చారని అన్నారు. ఆ తాత్కాలికమైన ప్రమోషన్‌కు కూడా క్రియిటిరియా ఏమి పెట్టారు.? లేక యార్డ్‌స్టిక్ క్రియిటిరియా వుందా? లేక డిస్క్రిమినరీ పవర్స్ యూజ్ చేశారా ? 9-40 a.m.

(శ్రీ) వసంత నాగేశ్వరరావు :— సూటబులిటీ, ఫిజికల్ ఫిట్‌నెస్‌ను బట్టి, గతములో చేసిన వర్కును బట్టి, క్వాలిఫికేషన్ బట్టి వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని ఇస్తాము

(శ్రీ) ఎం. భాగారెడ్డి :— క్వాలిఫికేషన్, సీనియారిటీని చూచారా ?

(సమాధానము లేదు)

L. A. Q. Postponed from 25-3-1987.

Low Voltage in Rural Areas

28—

*2965-Q.—Sarvasri V. Rambhupal Choudry and G. Nagi Reddy (Dharmavaram):-Will the Minister for Power be pleased to state:

(a) whether the Government are aware of the prevalence of accute low voltage in the rural areas of the State resulting in the burning and other damages to transformers;

(b) whether the Government are aware of the accute shortage of transformers, meters, conductors, etc., in the State; and

(c) the steps proposed to be taken by the Government to plug the loop holes in distribution of Power in the State ?

విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి (శ్రీ ఎం. నరసింహులు) :— (ఎ) కొన్ని గ్రామీణ ప్రాంతాలతో సహా, రాష్ట్రములో కొన్ని లో ఓల్టేజి ప్రాంతాలున్నాయి. అయితే లో ఓల్టేజి వల్ల ట్రాన్స్‌ఫార్మర్స్ కాలిపోవడం, ఇతరనష్టాలు జరిగినటు వంటి కేసులు ఏమీ లేవు.

(బి) లేదు.

(సి) 33/11 కె. వి. సబ్ స్టేషన్ ఏర్పాటుచేయడం, లైన్లను ఇంటర్ లింక్ చేయడం, ట్రాన్స్‌ఫార్మర్స్ సామర్థ్యాన్ని పెంచడం వంటి అభివృద్ధి పనులను నిర్వహించడం ద్వారా, సి.ఎస్.సి. ట్రాన్స్‌ఫార్మర్స్, హోల్ మౌంటెడ్ ఆటోమాటిక్ క్లోజర్స్, స్విచ్ సెంట్ కెపాసిటర్స్‌అటోమాటిక్ ఓల్టేజిబూస్టర్స్, ఏరియల్ బంచ్ కేబుల్స్, హెచ్. టి. డిస్ట్రిబ్యూషన్ మొదలయిన ఆధునిక సాధనాలను ప్రవేశపెట్టడం వల్ల విద్యుత్ సరఫరాలో నాణ్యతను మెరుగుపరచడానికి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి మండలి చర్యలు తీసుకొంటున్నది.

శ్రీ వి. రామభూపాల్ చౌదరి:—లో ఓల్టేజి కారణంగా గ్రామప్రాంతాలలో అగ్రికల్చర్ పంప్ సెట్స్ కాలిపోవడం, అపారంగా నష్టం వాటిల్లిన విషయాన్ని ప్రభుత్వం గుర్తించినదా ? What is the installed capacity of the Hydel and Thermal Power Stations ? What exactly is the generation power ? మన గౌరవ ముఖ్యమంత్రిగారు విద్యుచ్ఛక్తి కొరతలేదని అంటున్నారు. పార్టేజి లేదని అంటున్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో తీవ్రమైన పార్టేజి వుంది. మీరు చేసే ప్రకటనలు పరస్పరం విరుద్ధంగా వున్నాయి. డిస్ట్రిబ్యూషన్‌కు సంబంధించి, ట్రాన్స్‌మిషన్ లైన్ను యొక్క లాసెస్‌ను ఏ విధంగా అరికట్టు తారు ? డిస్ట్రిబ్యూషన్ సిస్టాన్ని ఎక్కువ చేయటానికి ఎన్ని 220 సబ్ స్టేషన్స్ ఎన్ని 132 కె. వి. సబ్ స్టేషన్స్, ఎన్ని 33 కె. వి. సబ్ స్టేషన్స్‌ని ఓపెన్ చేశారు?

శ్రీ ఎం. నరసింహులు:— డిస్ట్రిబ్యూషన్ సిస్టంలో ఎక్కువ చేయాలనే ఉద్దేశముతోనే ప్రభుత్వమీద డు ఓ చెలంచలుగా సబ్ స్టేషన్స్ యొక్క కొరతను తీర్చడానికి, ట్రాన్స్‌ఫార్మర మ కూడా ఎక్కువ సంఖ్యలో ఏర్పాటు చేయటానికి లో ఓల్టేజిని తగ్గించడానికి అనేక చర్యలు తీసుకొంటున్న విషయాన్ని మనవిచేస్తు

న్నాను. ఈనాడు సుమారు 220 కె. వి. సబ్ స్టేషన్స్‌ని, రాష్ట్రములో 7 వ పంచవర్ష ప్రణాళికా అంతానికి అన్ని జిల్లాలలో ఏర్పాటు చేయడానికి వీలుగా ప్రభుత్వం చర్యలు తీసుకొంటున్నది. అదే విధంగా 182 కె. వి. సబ్ స్టేషన్స్ కూడా రాష్ట్రంలో సుమారు 78 వున్నాయి. 1987-88 లో మరో 27 సబ్ స్టేషన్స్‌ను ఏర్పాటుచేయడానికి చర్యలు తీసుకొంటున్నాము. ముఖ్యంగా 33/11 కె.వి. సబ్ స్టేషన్స్‌కూడా యాక్చువల్‌గా ఈ ప్రభుత్వం వచ్చేనాటికి 424వుంటే, ఈ నాలుగు సంవత్సరాలలో 818 సబ్ స్టేషన్స్‌ను ఏర్పాటు చేసి, ఈనాడు లో ఓల్టేజి సమస్యను తీర్చడానికి యుద్ధ ప్రాతిపదిక మీద ప్రభుత్వం పనిచేస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. అదే విధంగా పంపుసెట్లు కాలిపోతున్నాయని అన్నారు. మోటార్ స్టార్టర్ సక్రమంగా పని చేయకపోవడం వల్ల కాలిపోతాయి తప్ప, వాస్తవంగా ఈ మోటార్ కాలి పోయే అవకాశం లేదు. మోటారు కాలిపోవడానికి- లో ఓల్టేజి సమస్య తీర్చ డానికి అనేకరకాలు చర్యలు తీసుకొంటూ, ప్రభుత్వం ముందుకు సాగుచున్నది.

(శ్రీ) ఎం. భాగారెడ్డి :— మంత్రిగారు బహుశా— ప్రశ్న ఒకటి వుంటే సమాధానం మరొకటిగా వుంది. వారు అడిగింది ఏమంటే, హైడ్రో ఎలెక్ట్రిసిటీ థర్మల్ పవర్ జనరేషన్ గురించి అడిగారు. మంత్రిగారు సబ్జెక్టును డివియేట్ చేయడంలో చాలా ఎక్స్‌పర్టు అయినట్లుగా కనిపిస్తుంది.

మిస్టర్ స్పీకర్ :— సబ్జెక్ట్ కూడా మెయిన్ క్వశ్చన్‌కు డివియేట్ అయింది.

(శ్రీ) ఎం. భాగారెడ్డి:—రాష్ట్రంలో ట్రాన్స్‌మిషన్ లాసెస్ ఎంతశాతంలో వుంది. రాష్ట్రంలో ఆరవ పంచవర్ష ప్రణాళికలో కలిపిన 182 కె. వి. లైన్సు గాని ఇంకా పెద్ద లైన్సుగాని, ఎన్ని కంప్లీటు అయినాయి? ఎన్ని కంప్లీటు కాలేదు? సి. ఎం. గారు కరెంటు కొరత లేదని అన్నారు. నేను కూడా రైతునే. నాకు 4 మోటార్లున్నాయి. ప్రతి నెలా కాలిపోతున్నాయి. సంవత్సరానికంటే ఫర్వాలేదు. గ్రామాలలో అయితే 1-2 గంటలు కూడా వారంలో కంటిన్యూషన్‌గా రాదు. ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియదు. కరెంటు కొరత వుందని అంటున్నారు. అలాంటి పరిస్థితులలో, ఫలాని టైం నుండి ఫలాని టైం వరకు కరెంటు ఇస్తామనేది పెట్టుకోండి. అర్ధ గంటకొకసారి రావడం మోటారు కాలిపోవడం జరుగుచున్నది. మంత్రిగారి స్టేట్ మెంటు వాస్తవమా? సి. ఎం. గారు చెప్పిన స్టేట్ మెంటు అంటే పార్టీకి లేదన్న విషయం వాస్తవమా?

(శ్రీ) ఎం. నరసింహులు:— పెద్దలు భాగారెడ్డిగారు ట్రాన్స్‌మిషన్ లాసెస్ ఎంత శాతమని అడిగారు. లాసెస్ 19 శాతం వుంది. 182 కె. వి. లైన్సు అడిగారు. 78 సబ్ స్టేషన్స్ కంప్లీటుచేశాము. 1987-88 నాటికి ఇంకా 27 సబ్ స్టేషన్స్ నిర్మాణం చేయటానికి చర్యలు తీసుకొంటున్నాము.

Mr. Speaker:— In regard to low voltage, what is the true picture ?

(శ్రీ ఎన్. అమరనాధరెడ్డి (వాయల్పాడు):— ముఖ్యమంత్రిగారు విద్యుచ్ఛక్తి కొరత రైతాంగానికి, పరిశ్రమలకు లేదని అన్నారు 2-3 దినాల క్రితం పత్రికలలో చదివాము. రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలలోని బావులు విద్యుచ్ఛక్తి మీదనే ఆధారపడి వుండడం వల్ల, కరెంటు లేక పంటలు పూర్తిగా నాశనమయ్యాయి. ఒక గంట కూడా కరెంటు రావడం లేదు సరిగ్గా. మోటార్లు కాలిపోయాయి. రైతాంగం గోలపెడుతున్నది. కరెంటు కొరత లేదని సి. ఎం. గారు అన్నారు. ఆ ప్రాంతాలలో గంట కూడా కరెంటురాని పరిస్థితిని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. కరెంటు కోతవల్ల లక్షలాది రైతాంగం ఇబ్బంది పడుతున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా ?

9-50 a.m.

(శ్రీ ఎం. నర్సింహులు:—అధ్యక్షా, ప్రభుత్వంయొక్క ఉద్దేశం మీకు తెలుసు. ముఖ్యంగా రైతాంగానికి ఎట్టి పరిస్థితులలోను నష్టము జరగకుండా వారికి మేలు చేయాలనే ఉద్దేశంతోనే ఈనాడు ప్రభుత్వం ఉంది. పంపుసెట్లకు ఎట్టి పరిస్థితుల లోను వారికి నష్టము కలగకుండా ఉండడానికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుంది.

మిస్టర్ స్పీకర్:—అది ఫ్యూచర్ ప్లాన్. ఇప్పుడు ప్రస్తుతం చెప్పండి.

(శ్రీ ఎన్. అమరనాధరెడ్డి:—ఎలాంటి కోత లేకుండా రైతులకు విద్యుచ్ఛక్తి ఇచ్చే పరిస్థితి మీకు ఉందా ?

(శ్రీ ఎం. నర్సింహులు:— రైతాంగానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇచ్చే పరిస్థితి ఉంది.

(శ్రీ ఎన్. అమరనాధరెడ్డి:—ఎన్ని గంటలు ఇవ్వగలరు ?

(శ్రీ ఎం. నర్సింహులు:— గంటలు అని కాదు. రైతాంగానికి ఇబ్బంది లేకుండా...

(శ్రీ ఎన్. అమరనాధరెడ్డి:—దినానికి ఎన్ని గంటలు రైతాంగానికి ఇంటరప్షన్ లేకుండా విద్యుచ్ఛక్తి ఇవ్వగలరు ?

మిస్టర్ స్పీకర్ :—ఎన్ని గంటలు రైతాంగానికి ఇవ్వగలరు ?

(శ్రీ ఎం. నర్సింహులు :— వారికి కరెంటు సరిపోయే అంత సప్లయి చేయడానికి ప్రభుత్వము ఈనాడు సిద్ధముగా ఉంది.

(శ్రీ ఎన్. అమరనాధరెడ్డి :—సిగ్గుచేటు. సిగ్గుచేటు. అధ్యక్షా, నేను దేశం నలుమూలలా తిరిగి వస్తున్నాను. రైతాంగం ఏడుస్తున్నారు. కనీసం 6 గంటలకు కూడా ఇవ్వడం లేదు. పది గంటలు కంటిన్యువస్‌గా ఇస్తాము అని చెప్పండి. అది నిలబెట్టుకోండి.

(శ్రీ ఎం. నర్సింహులు :—ఈనాడు రైతుల కోసం....

(శ్రీ ఎన్. అమరనాధరెడ్డి :— ఇంటరప్షన్ లేకుండా రైతులకు ఎన్ని గంటలు ఇవ్వగలరు ?

మిష్టర్ స్పీకర్ :— రైతులకు మీరు సఫిషియంటుగా కరెంటు సప్లయి చేస్తాము అన్నారు. ఎన్ని గంటలు మీరు ఇచ్చే పరిస్థితిలో ఉన్నారు ?

(శ్రీ ఎం. నర్సింహులు :— సరిపోయే అంత ఇస్తాము అని చెబుతున్నాను.

(ఇంటరప్షన్స్)

రైతాంగానికి ఎట్టి పరిస్థితులలోను అన్యాయం జరగడానికి వీలు లేదు.

(ఇంటరప్షన్స్)

(శ్రీ ఎం. భాగారెడ్డి:— ఇప్పుడు మంత్రిగారు ఇచ్చిన సమాధానం సత్య దూరముగ ఉన్నది. వాస్తవానికి విరుద్ధముగా ఉన్నది అని మనవి చేస్తున్నాను. ఎందుకంటే నేను కూడా గ్రామం నుంచి వచ్చిన వాడిని. వారిని సూటిగా అడిగాను. ఇప్పుడు ఎంత జనరేట్ అవుతుంది ? మన డిమాండు ఎంత ఉంది? వేగ్ గా మేము సరిపోయే అంత ఇస్తాము అంటే అది సరిపోదు. నిజమైన పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని చూస్తే కె.వి. లైనులు 6, 8 ప్లానులలో ఇన్ క్లూడు చేసినవి ఇంకా రాలేదు. ఎన్ని గంటలు ఇచ్చే పరిస్థితిలో ఉన్నారు. జనరేషన్ కెపాసిటీ ఏమిటి ? డిమాండు ఏమి ఉంది ?

(శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :— 8 గంటలకు తక్కువ కాకుండా ఇంటరప్షన్ లేకుండా వ్యవసాయానికి ఇవ్వడం జరుగుతుంది. వీలైనంతవరకు స్టాండింగు కార్స్ దెబ్బ తినకుండా సేవ్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధముగా ఉంది. 8 గంటలకు తక్కువ కాకుండా ఇస్తారు.

(శ్రీ ఎం. భాగారెడ్డి :— ఎంత జనరేట్ అవుతుంది ? మన డిమాండు ఏమి ఉంది ?

మిష్టర్ స్పీకర్ :—నేను చాల స్పెసిఫిక్ గా అడుగుతున్నాను. జనరేషన్ ఎంత ఉంది ? హైడ్రో ఎంత ? థర్మల్ ఎంత ? డిమాండు ఎంత ?

(శ్రీ ఎం. నర్సింహులు:—అధ్యక్షా, ఈనాడు ఇందుకుముందే చెప్పడం జరిగింది. హైడ్రోల్ ఈనాడు వర్షపాతం లేని కారణంగా తగ్గింది. ముఖ్యంగా అగ్రికల్చరిస్టులకు అత్యవసర సర్వీస్‌లకు సరిపోయే రీతిలో కరెంటు సప్లయి చేయడానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటున్నారు

(Interruptions)

Mr. Speaker:—The House is entitled to know how much power generation is going to be there and how much generation is taking place. How much is transmission losses and what is the present demand ?

(శ్రీ ఎం. నర్సింహులు:—ఈనాడు సుమారు రోజుకి 47 మిలియన్ల యూనిట్‌లు కరెంటు అవసరం ఉంది. అయితే ఈనాడు 40 మిలియన్ల యూనిట్లు మాత్రమే మనకు ఉన్నది. పరిస్థితి ఏది ఏమైనా అగ్రికల్చరిస్టులకు గాని అత్యవసరం సర్వీసులకు గాని దృష్టిలో పెట్టుకుని చేస్తాము.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:—మీరు ఇచ్చే పుస్తకాలలోను అక్కడ కరెంటు మెగావాట్లలో ఇస్తారు. మంత్రిగారు హౌసులో చెప్పేప్పుడు మిలియన్ యూనిట్లలో చెబుతారు. వారు హౌసుని మిస్‌లీడ్ చేయాలనుకుంటున్నారు. అధ్యక్షా, తాము అయినా మాకు దానిని కన్వర్షన్ చేసి చెప్పండి.

మిష్టర్ స్పీకర్:—మీ దగ్గర సమాచారం పూర్తిగా ఉంటే ఇవ్వండి. లేకపోతే 8 కి పోస్టుపోన్ చేస్తాను.

శ్రీ ఎం. నర్సింహులు:—నేను క్లియర్‌గా చెప్పాను. 47 మిలియన్ యూనిట్స్—

మిష్టర్ స్పీకర్:—నేను స్పీకర్ స్థానం నుండి అడుగుతున్నాను.

శ్రీ ఎం. నర్సింహులు:—47 మిలియన్ యూనిట్లు అని చెప్పాను కదా....

10-00 a.m.

మిష్టర్ స్పీకర్:—మంత్రి దగ్గర సరైన విద్యుచ్ఛక్తి ప్రొడక్షన్ ఫిగర్స్ లేకపోతే యీ క్వచ్చన్ పోస్టుపోను చేయవలసి ఉంటుంది.

శ్రీ ఎం. నర్సింహులు:—నా దగ్గర ఫిగర్స్ ఉన్నాయి. కాబట్టి పోస్టుపోను చేయవలసిన అవసరంలేదు ఈనాడు మన రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి ప్రొడక్షన్ 40 మిలియన్ యూనిట్లు ఇపుడు మన అవసరాలు 40 మిలియన్ యూనిట్స్ ఉంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:—మంత్రిగారు ఒకసారి యూనిట్స్‌లో ఒకసారి మెగవాట్లులో చెబుతున్నారు. ఈ కన్‌వర్షన్ మాకు అర్థం కావడంలేదు.

శ్రీ ఎం. నర్సింహులు:—కరెంటు ఉత్పత్తి మెగవాట్లలో 2,400 హైడ్రో ఎలక్ట్రిసిటీకి సంబంధించి మరియు 1200 మెగావాట్లు థర్మల్‌కు సంబంధించి ఉంది. ఈనాడు వాటర్ లేక హైడ్రో కెపాసిటీ 600 మెగవాట్లు నష్టం వస్తున్నది. నైవేలి, కల్పాకం నుంచి 2000 మెగవాట్లు జనరేట్ అవుతున్నది. ఇపుడు 600 మెగవాట్లు విద్యుచ్ఛక్తి తగ్గిందని అధ్యక్షుల ద్వారా యీ సభకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. అమరనాధరెడ్డి:—పెద్ద పారిశ్రామిక వేత్తలకు యీ విద్యుచ్ఛక్తి కోత విధించకుండా యీ రైతాంగం పైన చాలా ప్రదేశాలలో పెట్టరన్ ఇంటరెస్టు చూపించి కోత పెడుతున్నారు. అందువల్ల రైతులు నష్టపడుతున్నారు. పైరులు నాశనం అయినాయి. రైతులకు నష్టపరిహారం చెల్లించడానికి ప్రయత్నం చేస్తారా ? దీని మీద న్యాయ విచారణ జరుపుతారా ?

శ్రీ ఎం. నర్సింహులు:—రైతాంగానికి 8 గంటలు రోజుకు కరెంటు అందజేస్తామని శ్రీనివాసుల్ రెడ్డిగారు చెప్పిన దానిని నేను కూడా చెబుతున్నాను.

శ్రీ ఎన్. అమరనాధరెడ్డి:—నేను యిపుడే మా ప్రాంతం నుంచి వచ్చాను. శ్రీనివాసుల్ రెడ్డిగారు యిపుడు 8 గంటలు కరెంటు యిస్తామంటున్నారు. కాని యింతవరకూ రైతులకు పంపుసెట్లు నడపడానికి కరెంటు గంట కూడా

యివ్వలేదు. అందువల్ల కోట్లాది రూపాయలు ఎంతలు నష్టపడినాయి. వెట్టరెప్ ఇంటరెప్టుతో రైతాంగాన్ని నాశనం చేసాడు. దానిగురించి మంత్రిగారు ఏమి చెబుతారు ?

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:—రైతులకు న్యాయం జరగాలంటే పోస్టర్ ఆన్సర్ రావాలి. నేను మంత్రిగారివద్దనుంచి జవాబు రాబడతాను. సభ్యులందరూ కూర్చోవాలి.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:—నేను యిపుడే ఎలక్ట్రిసిటీ బోర్డువారు ముఖ్యమంత్రిగారికి అస్యూరెన్సు యిస్తూ వ్రాసిన ఉత్తరాన్ని చదివాను. దానిని బట్టి ఏ పరిస్థితులలోనూ 8 గంటలకు తక్కువ కాకుండా వ్యవసాయ రంగానికి విరామాటంగా విద్యుచ్ఛక్తి సప్లయి అందుతుంది. ఈ విధంగా విద్యుచ్ఛక్తి బోర్డుకు ఆదేశాలు యిచ్చాము, దానికి స్టిక్ అన్ అయి ఉంటామని విద్యుచ్ఛక్తి బోర్డువారు హామీ యిచ్చారు. తరువాత సభ్యులు చెబుతున్నట్లు వెట్టరన్ ఇంటరెప్టుతో ఇండస్ట్రీస్‌కు కరంటు కోత పెట్టలేదనేది వాస్తవం కాదు. ఇందులో వెట్టరన్ ఇంటరెప్టు ఏమీలేదు. ఇండస్ట్రీస్ కోత పెట్టి కరెంటు వ్యవసాయానికి యిస్తున్నాము. ఇపుడు 2,600 మె. వాట్లు కరెంటు ఉత్పత్తి కావలసి ఉంటే హైడ్రో పవర్ రిజర్వాయర్స్‌లో నీరులేనందువల్ల 2000 మె. వాట్లు విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అయింది. ఈ పరిస్థితులలో రైతులకు స్టాండింగ్ కార్డ్ కు యిబ్బందిలేకుండా చేసే భారం విద్యుచ్ఛక్తి బోర్డు స్వీకరించడం జరుగుతుంది. ముఖ్యమంత్రిగారికి వ్రాసిన లేఖతో 8 గంటలకు తక్కువ కాకుండా వ్యవసాయానికి కరెంటు యిస్తామని ఎస్యూరెన్సు విద్యుచ్ఛక్తిబోర్డు వారు యిచ్చారని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:— బోర్డువారు కరెంటును 8 గంటలు ఏ పాయింటాలలో ఏ టైములో వస్తుందో టైము టేబుల్ ఫిక్స్‌చేస్తారా ? తరువాత యీ కార్డ్ ఇస్యూరెన్సు ప్రకారం వారికి యీ నష్టపడిన రైతులకు కాంపెన్సేషన్ యిస్తారా ?

(జవాబు లేదు.)

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల):—అధ్యక్షా, చాలా రాష్ట్రాములకు ప్రకృతి వైపరీత్యము వల్ల నష్టం వచ్చింది. అందులో మన రాష్ట్రము కూడా ఉంది. కాని యీ రాష్ట్రపరిస్థితుల్ని దూరదృష్టితో వ్యవసాయం చేసే వారికి కరెంటు వాడుకునేవారికి ముందుగా యీ కరెంటు కోత విషయం హెచ్చరిక చేస్తే యింత నష్టము వచ్చిఉండేదికాదు. నేను ఉదయం కాంటాక్టు చేయడం జరిగింది. కరీంనగర్ జిల్లాలో 8,4 లక్షల ఎకరాల భూమిలో వంట నష్టము వచ్చి 75 శాతం పంట నష్టం అయింది. కాని యింకా 25 శాతం పంటను కాపాడుకోవడానికి మంత్రిగారు చెప్పినట్లు 8 గంటలు కరెంటు నిరాఘాటంగా చేస్తే చాలా రైతులు లాభం పొందవు. కరీ నగర్‌లో 60 మె. వాట్లు యివ్వవలసి ఉండగా 40 మె. వాట్లు యివ్వగలమని ప్రభుత్వం అంటున్నది.

కాని డిఫాక్టో విద్యుచ్ఛక్తిని 25 మె. వాట్లు మాత్రమే యిస్తున్నారు. 40 మె. వా. అని చెబుతున్నారు. ఇపుడు 8 గంటలు లోపం రాకుండా కరెంటు యిస్తేనే రైతులు బ్రతుకుతారు. ఇది ప్రాతపూర్వకంగా బోర్డువారు షెడ్యూలు ఫిక్స్‌చేసి యివ్వాలి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:—రెవిన్యూమంత్రి శ్రీనివాసుల్ రెడ్డిగారు సీనియర్ మంత్రి. ఇండస్ట్రీస్‌కు కరెంటు లేకపోతే ఒకరోజు నష్టం మాత్రమే అవుతుంది. కాని వ్యవసాయానికి కరెంటు లేకపోతే అంతవరకూ వేసిన పంటలు నీరులేక నష్టపడతాయి. కాబట్టి ఎపుడు కరెంటు కోత ఉంటుందో ముందుగా హెచ్చరిక చేయాలి. ఇపుడు కరెంటు కాలిస్టెంటుగా పోతున్నది. ఎపుడు పోతుందో ఎపుడు వస్తుందో తెలియదు. దానిని తక్కువగా అంచనా వేయడానికి లేదు. పోతే 8 గంటలపాటు అన్ ఇంటరప్టెడ్‌గా ఇస్తామంటున్నారు. అది ఇంపాసిబుల్. ఎందుకంటే మిషనరీ మీ చేతులలో లేదు. అన్నీ ఓవర్ లోడ్ అయి ఉన్నాయి. సబ్-స్టేషన్స్ ఓవర్‌లోడ్ అయినాక, ట్రాన్స్‌ఫార్మర్స్ ఓవర్‌లోడ్ అయినాక లైన్ ఇవ్వగానే ట్రిప్ అయిపోతాయి. 20, 30 సార్లు ఇలా ట్రిప్ అయిపోతే వారి అవస్థ చెప్పడానికి వీలులేదు. అందువల్ల ఇదివరకు మేము ఎలక్ట్రిసిటీ బోర్డుతో కొన్ని ఒప్పందాలు చేసుకొన్నాం. మీరు పొద్దస్తమానం కరెంటు ఉంచితే మేము ఒక్కొక్కలైనే తీసుకొంటాం. అట్లా అయితే నమ్మకం ఉంటుంది. లేకపోతే మీరు కరెంట్ ఇవ్వగానే అందరూ ఒక్కసారే బటన్స్ వత్తుతారు, ఫలితంగా స్లిప్ అయిపోతుంది. ఈ అవస్థ లేకుండా ఉండాలంటే మీరు కొంత కాలం 18 గంటలకు ఇచ్చే విద్యుచ్ఛక్తిలో కోత విధించి వ్యవసాయానికి యివ్వండి. ఇకపోతే ఫలానా టైంలో కరెంటు పోతుంది కాబట్టి మీరు జాగ్రత్త పడండి అని ఇదివరకు రైతులకు హెచ్చరిక చేయలేదు, నోటీసు ఇవ్వలేదు, అన్యాయంగా వాళ్ళను చెడగొడుతున్నారు. ఎలక్ట్రిసిటీ బోర్డు ఈ విధంగా ఎందుకు వ్యవహరిస్తోందో ప్రభుత్వం తెలుసుకోవాలి. ఇప్పటికైనా అన్ ఇంటరప్టెడ్‌గా కరెంట్ ఇస్తే తప్ప లాభం లేదు, స్లిప్పింగ్ వస్తుంది. ఇప్పటికైనా అలా చేస్తారా?

10-10 a.m.

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు :— కరీంనగర్ జిల్లా గురించి ఇదివరకు రాజేశ్వరరావుగారు చెప్పినదానికి ఒక ఎడిషన్. ఎన్నికలు అయిపోయిన తక్షణం ముందుగా తెలుపకుండా సడెన్‌గా విద్యుచ్ఛక్తి సప్లయిలో కోత విధించారు. కేవలం 4 గంటల పాటు కరెంటు వస్తోంది. ఇప్పుడు మొత్తం రాష్ట్రీ సమస్య గురించి జవాబు చెపుతున్నారు. నేను స్పెసిఫిక్‌గా కరీంనగర్ జిల్లా గురించి అడుగుతున్నాను. కరీంనగర్ జిల్లాలో కోత విధించారు. అక్కడి రైతులు, లక్షలాది ఎకరాలలో పైర్లు వేసారు. అక్కడి రైతులు కరెంటు సప్లయి విషయం గురించి మాట్లాడడానికి జిల్లా కలెక్టరుతో మీటింగు పెడితే అవసరమైతే ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, కేసోరాం సిమెంట్ ఫ్యాక్టరీ—ఈ రెండు ఫ్యాక్టరీలకు సప్లయిచేసే కరెంటులో కోత విధించి కరీంనగర్ రైతులను రక్షించడానికి తప్పకుండా పూనుకొంటామని కలెక్టరుగారు అన్నారు. దీనిగురించి ఎలక్ట్రిసిటీ బోర్డువారు ఆలోచిస్తున్నారా అని అడుగుతున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి:— ఆంధ్ర ప్రదేశ్‌లో గత మూడు సంవత్సరాలుగా వివరీతమైన కరువు ఉంది. ఈ పరిస్థితులలో జనరేషన్ లేకుండా పోయింది. అయితే ఇందులో ప్రభుత్వానిదే తప్పు ఉందని నేను అనుకోను. ప్రాజెక్టులలో, చెరువులలో నీరు లేకపోతే హైడల్ పవర్ జనరేషన్ తగ్గితే తగ్గిపోవచ్చు. అయితే దీనిగురించి చెప్పడానికి మంత్రిగారు ఎందుకు సిగ్గుపడుతున్నారో తెలియడం లేదు. నీరు లేకపోతే మీరు ఏమి చేస్తారు ? ఇంకా ఏమైనా పద్ధతి ఉందా ? ఉన్న పరిస్థితి గురించి చెప్పడానికి వారు సిగ్గువడతారు, జంకుతారు. మనం నీరు అడగవలసిన పరిస్థితి వీర్పడింది, అలాంటప్పుడు ఎందుకు భయపడుతున్నారో అర్థం కావడం లేదు. ప్రభుత్వంలో ఎవరు ఉన్నా ఈ ఇబ్బందులు రావచ్చు, ఎవరూ దీనినించి తప్పించుకోలేరు. హైడల్ పవర్ స్టేషన్లలో పనులు ఆగిపోతే ఆ సిబ్బందిని థర్మల్ పవర్ స్టేషన్స్‌కు పంపించి అక్కడ జనరేషన్‌లో ఎఫిషియన్సీని పెంచవచ్చు కదా. అక్కడయినా సెంట్ పర్సెంట్ జనరేషన్ చేయవచ్చు కదా. అలా చేసి రైతులను ఆదుకోవచ్చు. ఆ పని ఎందుకు చేయడం లేదు ?

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి (గద్వాల) :— మంత్రులు కరెక్టుగా జవాబు చెపుతారనే ఉద్దేశంతో అసెంబ్లీలో మేము ప్రశ్నలు అడుగుతాం. ఈ ప్రశ్నకు ఇద్దరు మంత్రులు జవాబు చెప్పారు. వారికి ఆ హక్కు ఉంది, వారు జవాబు చెప్పడానికి వీలులేదని నేను అనడం లేదు. అయితే ఇద్దరు మంత్రులు చెప్పిన దానిలో వైరుధ్యం ఉన్నప్పుడు ఏది వాస్తవమో, ఏది అవాస్తవమో ఎలా అర్థం చేసుకోవాలి ? ఉదాహరణకు ఇప్పుడు ఇద్దరు మంత్రులు చెప్పినదానిలో వ్యత్యాసం ఉంది.

మిస్టర్ స్పీకర్ :— నేను అర్థం చేసుకొన్నాను. రెండు వేల మెగావాట్లని ఇద్దరూ సక్రమంగానే చెప్పారు.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— ఆయన 1700 మెగావాట్లని చెప్పారు. హైడల్ పవర్ జనరేషన్ కేవలం 600 మెగావాట్లు ఉందని, థర్మల్ పవర్ జనరేషన్ కేవలం 1200 మెగావాట్లు ఉందని అన్నారు. కావాలంటే చేవ్ తెప్పించుకొని వినండి.

Mr. Speaker :— To-day, the total generation is 2,000 MWs.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— ఒక మంత్రిగారు 1700 మెగావాట్లు అని చెప్పారు. మరొక మంత్రిగారు 2,000 మెగావాట్లని చెప్పారు. ఇందులో ఏది వాస్తవమో తెలియనివ్వండి. నేను అడిగే ప్రశ్నకు స్పెసిఫిక్‌గా సమాధానం ఇవ్వండి. ఇప్పుడు ఉత్పత్తి అవుతున్న కరెంటులో ఇండస్ట్రియల్ రిక్వయిర్‌మెంట్ ఎంత ? డొమెస్టిక్ రిక్వయిర్‌మెంట్ ఎంత ? ఎగ్రికల్చరల్ రిక్వయిర్‌మెంట్ ఎంత ? ఏ దామాషా మీద మీరు డివైడ్ చేస్తున్నారు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:— 8 గంటలపాటు కరెంటు సప్లయి చేస్తామన్నారు. అయితే ఏ ప్రాంతంలో ఏ సమయంలో కరెంటు సప్లయి చేస్తారో దానికి సంబంధించిన స్కెం లేబుల్ తయారు చేసి రైతులకు పంపుతారా? ఇక కరెంటు

సప్లయి సక్రమంగా లేనందువల్ల పంటలను నష్టపోయిన రైతులకు కాంపెన్సేషన్ ఇచ్చేట్టు చూస్తారా? ఈ పని చేసినట్లయితే ఫలానా టైంలో కరెంటు ఉండదని ఎలక్ట్రిసిటీ బోర్డువారు రైతులకు ముందే సమాచారం తెలిపే అవకాశం ఉంటుంది. పంటలను కాపాడే అవకాశం ఉంటుంది. అందువల్ల కరెంటు సప్లయి సరిగా లేకపోవడం వల్ల పంటలు ఎండిపోతే ఆ రైతులకు ఎలక్ట్రిసిటీ బోర్డుద్వారా నష్టపరిహారం ఇప్పించే విషయం ఆలోచిస్తారా?

శ్రీ యం. భాగారెడ్డి:— అధ్యక్షా, తమరు జోక్యం కల్పించుకొని కరెక్టు రిప్లయి ఇప్పించినందుకు తమకు ధన్యవాదాలు చెప్పవలసివుంటుంది.

మిస్టర్ స్పీకర్ —నాకు అర్థం కావడానికి అడిగాను తప్ప ఇందులో నేను సహాయం చేసింది ఏమీలేదు.

శ్రీ యం. భాగారెడ్డి:—సంబంధిత మంత్రిగారు చెప్పలేదు కాని రెవెన్యూ మంత్రిగారు 8 గంటలపాటు సరఫరా చేస్తామన్నారు. అయితే 8 గంటలపాటు అన్‌ఇంటరప్టెడ్‌గా ఇస్తారా? లేకపోతే ఉదయం ఒక గంట, మధ్యాహ్నం ఒక గంట, రాత్రి ఒక గంట- ఇలా సరఫరా చేస్తే సరిపోదు. అందువల్ల అన్‌ఇంటరప్టెడ్‌గా ఇవ్వాలి ఇవ్వకపోతే మన రాష్ట్రంలో రెండు రకాలైన ప్రాంతాలు ఉన్నాయి, అవి కాలువలు ఉన్న ప్రాంతాలు, బావులపై ఆధారపడి సేద్యం జరుగుతున్న ప్రాంతాలు. బావులపై ఆధారపడి చెరకు, వరి పంటలు వండించే రైతులకు కోట్లాది రూపాయల నష్టం జరిగింది. కరెంటు సప్లయిలో కోత ఉంటుందని ముందే ఎలక్ట్రిసిటీ బోర్డు వారు చెప్పివుంటే రైతులు తక్కువ వరియాలో పంట వేసుకొనేవారు. ఎక్కువ వరియాలో పంట వేసి నష్టపోయారు. దీనికి ప్రభుత్వం ఏ విధంగా నష్టపరిహారం ఇస్తుంది? ఇక డ్రింకింగ్ వాటర్ విషయం తీసుకొంటే కొన్ని గ్రామాలలోని ఓవర్ హెడ్ ట్యాంక్స్ 8 గంటలయినా నిండవు అందువల్ల ఈ విషయంలో 8 గంటలపాటే కరెంటు ఇస్తామని లిమిట్ పెట్టకండి. ఇక సమరసింహారెడ్డిగారు అడిగినట్టు పరిశ్రమలకు ఎంత ఇస్తున్నారు, ఎగ్రికల్చర్‌కు ఎంత ఇస్తున్నారు ముందలైన వివరాలు చెపితే బాగుంటుంది.

10-20 a.m.

శ్రీ యం. ఓంకార్:— అధ్యక్షా, నేను అర్థం నసుకొన్న మేరకు 2,600 మెగావాట్ల డిమాండు అంటే 2,000 మెగావాట్ల ఉత్పత్తి ఉంది. కేవలం 600 మెగావాట్లు మాత్రమే తక్కువ ఉంది కాబట్టి వ్యవసాయానికి నష్టం కాకుండా కరెంటు సప్లయి చేస్తామని మంత్రిగారు హామీ ఇచ్చారు, గౌరవ సభ్యులు చెప్పినట్టు వరంగల్ జిల్లాతో సహా అన్ని జిల్లాలలోనూ, మెట్ట ప్రాంతాలలోనూ కరెంటు అందక పైర్లు బాగా దెబ్బతిన్నాయి. ఇప్పటికైనా ఒకటే సూచన చేస్తున్నాను. వాటికి ఒకేసారి ఇస్తామని కాకుండా, డిస్ట్రిబ్యూటరీ లైన్స్ డిఫికల్ట్ దృష్ట్యా కొన్ని పద్ధతులు పెట్టాలి. ఈ లైనుకు ఇన్ని గంటలు, ఈ లైనుకు ఇన్ని

గంటలు అని ఖచ్చితంగా అమలు జరిపేటట్లుగా ఏదైనా సిస్టాన్ని ఏర్పాటుచేస్తారా? లేనిచో ఉన్న పైర్లు కూడా దక్కవు. ఆ విషయంలో జాగ్రత్త తీసుకుంటారా?

(ఇంటరప్షన్)

(శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి:— అధ్యక్షా, మంత్రిగారు 8 గంటలు వ్యవసాయానికి విద్యుచ్ఛక్తి ఇస్తామన్నారు సంతోషం. కాని పరిశ్రమలకు 8 గంటలు ఆపేసి....

Mr. Speaker:— For a postponed question I have given one Hour time....You are not entitled to say like that. I will not be able to give you an opportunity, If you insist me. I do not want to hear any comments hereafter.... ప్రతిరోజు అదే తమాషా జరుగుతున్నది. యు కాంట్ ఇన్‌సిస్టు I used my discretion.... You cannot insist me.

(శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి:— పరిశ్రమలకు 8 గంటలు కట్ చేసి వ్యవసాయానికి 8 గంటలు ఇవ్వడానికి ఈ ప్రభుత్వం ఖచ్చితమైన ఆదేశాలు ఇస్తుందా? వాగ్దానం ఇస్తారా?

డా. ఎం. వి. మైసూరారెడ్డి:— అధ్యక్షా, మంత్రిగారు ఏ ప్రశ్నకు సమాధానం చెప్పుతూ కొన్ని గ్రామీణ ప్రాంతాలలో లో ఓల్టేజ్ వల్ల మోటార్లు కాలిపోయిన మాట వాస్తవము. దీనికి ప్రభుత్వం ఏమైనా కాంపెన్‌సేషన్ ఇస్తుందా? రెండవది ఏమిటంటే, కరెంటు షార్టేజ్ ఉంది. 600,700 గాని ఇద్దరు మంత్రులు చెరొక రకంగా చెప్పినా, ఏ విధంగా చేసినా, కరెంటు కొరత ఉంది. పవర్ కట్ విధిస్తున్నారా? లేదా అని అడుగుతున్నాను. దాని మీద వివరణ ఇవ్వండి?

(శ్రీ ఎం. నర్సిములు:— అధ్యక్షా, ఇంతకు ముందు సమరసింహారెడ్డిగారు మాట్లాడుతూ కాంట్రాడిక్టరీ అని చెప్పారు. అలాంటిది ఏమీ లేదు. మొత్తం మధ్యప్రదేశ్ నుంచి, ఎన్‌టిపిసి నుంచి మిగతా అన్ని కలిపి 2,000 మెగావాట్లు అని నేను చెప్పడం జరిగింది. అదే రకంగా, ఈనాడు పెద్దలందరికీ తెలుసు హైడల్ పవర్ వల్ల ఈనాడు నష్టం ఏర్పడుతున్నది.

మిస్టర్ స్పీకర్:— నష్టం కాదండి? అన్‌ఇంటరప్టెడ్‌గా ఎంత సప్లయి చేస్తారు? ఆ పైమింగ్స్ ఏమిటి?

(శ్రీ ఎం. నర్సింహులు:—అధ్యక్షా, 8 గంటలు ఈనాడు మనం రైతులకు కరెంటు ఇస్తున్న విషయం పెద్దలకు చెప్పడం జరిగింది. అంతేకాదు, వారి అవసరాలకు సరిపోయే విధంగా ఇవ్వడం జరుగుతుందని చెప్పడం జరిగింది.

(ఇంటరప్షన్)

ఏది ఏమైనా, ఎగ్రికల్చరుకు ఎట్టి పరిస్థితుల్లో నష్టం జరగకుండా చూసే విధానంలో ప్రభుత్వం ముందుకు సాగుతున్న విషయంగా మనవి చేస్తున్నాను. ముఖ్యంగా ఈనాడు 8 గంటలు మాత్రం తప్పకుండా ఏర్పాటు చేయడం జరుగుతుందని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

డా. ఎం. వి. మైసూరారెడ్డి :— అది అఫిషియల్‌గానా, లేక అన్ అఫిషియల్‌గానా, దానికి సమాధానం రాలేదు.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి :— అధ్యక్షా, ఇప్పుడు దురదృష్టం ఏమిటంటే, 'గోరు చుట్టు మీద రోకటి పోటు' అన్నట్లుగా నేషనల్ థర్మల్ పవర్ స్టేషన్స్ రెండూ యూనిట్లు ట్రిప్ అయ్యాయి. ఈరోజు సాయంత్రానికి రిపేరు చేయడానికి ఏర్పాట్లు చేయడం జరిగింది. సౌందరగా, అవి రెక్టోర్ అవుతాయని నమ్మకం ఉంది. ఈ పరిస్థితుల్లో పవర్ మినిస్టరుగారు చెప్పినట్లుగా, నేను చెప్పిందీ, పవర్ మినిస్టరుగారు చెప్పింది రెండువేల మెగావాట్లని చెప్పడం జరిగింది. అది ఇప్పుడున్నటువంటి జనరేషన్. ఇందులో భేధాభిప్రాయంగాని, భిన్నాభిప్రాయం గాని లేదు. సమరసింహారెడ్డిగారు నేను ప్రొవోక్ చేస్తారు అని అంటారు గాని, ఎప్పుడూ ప్రొవోక్ చేసేది ఆయనే.

(ఇంటరప్షన్)

ఇందాక నేను మనవిచేశాను. 8 గంటలు పీలైనంతవరకు ఇంటరప్షన్ లేకుండా ఇవ్వడానికి ప్రయత్నం చేయడం జరుగుతుంది. ఏ పరిస్థితుల్లో కూడా అంటే మన పరిస్థితులు కూడా మన చేతిలో లేవు. శ్రీ రాఘవరెడ్డిగారు అన్నట్లుగా మన చేతిలో లేనటువంటిది, యంత్రాల పని అది. అది మానవుడు చేసేది కాదు. ఒక వేళ ఏదైనా పొరపాటు జరిగినా, ఏదైనా ఇబ్బంది వచ్చినప్పుడు 'టు స్పిల్స్'లో అయినా 8 గంటలు ఇవ్వడం జరుగుతుంది. 8 గంటలు తక్కువ ఇవ్వకుండా జరుగుతుంది. వ్యవసాయానికి ఇవ్వడం జరుగుతుంది. ఫీడర్స్ విల్ బి కెప్టు ఆన్. కట్ చేయకుండా వాటిని వదలిపెట్టి ఉండేట్లుగా ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఇక రైతులకు ఎప్పటికప్పుడు అక్కడ ఉన్నటువంటి విద్యుచ్ఛక్తి బోర్డు అధికారులు ఇన్‌ఫర్‌మేషన్ ఇవ్వడానికి ప్రయత్నం చేయడం జరుగుతుంది. అంటే, ఏవైపు కరెంటు ఇచ్చేది, ఏవైపు ఆపేది ఇవన్నీ కూడా స్థానికంగా ఆ గ్రామాల్లో చెప్పడానికి ఏర్పాటు చేయడం జరుగుతుంది. దూరదృష్టి లేనందువల్ల రాష్ట్రవిభజనకు, విద్యుచ్ఛక్తి బోర్డుకు ఈ ఇబ్బంది ఏర్పడిందని అన్నారు. వర్షాలు కురవడం మన చేతుల్లో లేదు. వర్షాలు పడతాయా లేదా అని చెప్పలేము. హైడల్ పవర్ గురించి నేను చెప్పుతున్నాను. కంటిన్యూగా స్టేట్‌లో నాలుగు సంవత్సరాల నుంచి వర్షాలు లేనందువల్ల హైడల్ రిజర్వాయర్స్‌లో నీరు తగ్గింది. దీన్ని భవిష్యత్తులో దృష్టిలో పెట్టుకుని ఎలక్ట్రిసిటీ బోర్డు గాని, రాష్ట్రప్రభుత్వం గాని, థర్మల్ పవర్ జనరేషన్‌కు ప్రయారిటీ ఇవ్వడం అవసరమని అంగీకరించే టటువంటి యథార్థము. దీన్ని దృష్టిలో పెట్టుకుని భవిష్యత్తును బాగుచేసుకోవ డానికి ప్రయత్నాలు జరుగుతాయని మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్)

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— 28 వందలు లేదా 20 వందలు ఉత్పత్తి అన్నారు. ఏదైనా వ్యవసాయానికి పరిశ్రమలకు వర్తించేటట్లు చేయండి? ఒకరి ఏమో సెరిసగం.....

మిస్టర్ స్పీకరు :— సెపరేట్ స్టేట్స్ విల్ బి చెకెన్ ఫర్ దట్.

SHORT NOTICE QUESTION AND ANSWER

90—A.—

Untrained Krishi Teachers

S. N.Q. No. 7270-(Z)-Q.—Sarvasri K. Chittinaidu (Paderu) and K. YarranNaidu (Harichandrapuram):—Will the Minister for Women and Child Welfare and Tourism be pleased to state :

(a) the number of untrained Krishi Teachers working in the State at present;

(b) whether any training has been provided to them till now;

(c) if so, the number of teachers given training; and

(d) the action taken by the Government for regularisation of services ?

శ్రీమతి పి. మణెమ్మ (శిశు సంజేమ శాఖ మంత్రి) :—(ఎ) ప్రకేపీ లలో 8 మంది శిక్షణ పొందని ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు.

(బి), (సి) ప్రకేపీ ఉపాధ్యాయులను శిక్షణ ఇచ్చేందుకు ఏదేని శిక్షణ కార్యక్రమం ఈ శాఖలో లేదు. సెకండరీ గ్రేడు బేసిక్ ట్రెయినింగ్, బాల సేవిక శిక్షణ పొందినవారిని మాత్రమే ప్రకేపీ ఉపాధ్యాయ పదవులలో నియమిస్తున్నారు. భారతీయ సంజేమ మండలి బాలసేవిక శిక్షణ నిర్వహిస్తున్నది.

(డి) శిక్షణ పొందిన వారి సర్వీసులను క్రమబద్ధీకరించడం జరిగింది.

శ్రీ కె. చిట్టినాయుడు :—అధ్యక్షా, శిక్షణ ఇవ్వడానికి అవకాశం లేదన్నారు. ప్రభుత్వం వారు, గిరిజన మహిళలకు ఉద్యోగం ఇచ్చిన తరువాత వారి సర్వీసును ఇంతవరకు క్రమబద్ధం చేయలేదు. ఇంక్రిమెంటు కూడా ఇవ్వడం లేదు. ఇది వాస్తవమా ? మంత్రిగారు చెప్పాలి ?

శ్రీమతి పి. మణెమ్మ :—అధ్యక్షా, ఇప్పుడు మా దృష్టికి వచ్చింది. అది పరిశీలన చేసి న్యాయం చేకూరుస్తాము.

శ్రీ కె. చిట్టి నాయుడు :—అధ్యక్షా, పరిశీలన చేయడం కాదు. గతంలో ప్రభుత్వం గిరిజనులకు అనేకమందిని ఉపాధ్యాయులను వేసి వారికి శిక్షణ ఇవ్వడం జరిగింది. అలాగే, వీరికి కూడా ట్రెయినింగు ఇచ్చి వారి సర్వీసును క్రమబద్ధం చేయాలని కోరుతున్నాను.

శ్రీమతి పి. మణెమ్మ :—వెంటనే న్యాయం జరవడానికి ఆలోచిస్తాము.

మిస్టర్ స్పీకర్ :—న్యాయం చేయడానికి ఆలోచించడం ఏమిటండి ? న్యాయం చేస్తామని చెప్పండి ?

(శ్రీ కె. ఎర్రం నాయుడు :—అధ్యక్షా, మన రాష్ట్రంలో 8 మంది క్రెష్ టీచర్స్ వారు సుమారు 20 సంవత్సరాల నుంచి పనిచేస్తున్నారు. గిరిజనులు ఉన్నారు. వారికి ఇంతవరకు సర్వీసు క్రమబద్ధం చేయడం వల్ల ఇంక్రిమెంటు వస్తాయి, వారు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ దృష్టికి ఇప్పుడు వచ్చింది అని చెప్పారు కాబట్టి, ప్రతి డిపార్టుమెంటులో కూడా స్పెషల్ ఎగ్జామినేషన్ పెట్టి చాలా మందికి రాష్ట్రప్రభుత్వం సర్వీసు రెగ్యులరైజు చేయడం జరిగింది. మీరు ఎప్పటిలోగా వారికి రెగ్యులరైజ్ చేస్తారని మీద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీమతి పి. మణెమ్మ :—వెంటనే పరిశీలన చేసి న్యాయం చేస్తాము.

Business of the House

(శ్రీ ఎం. ఓంకార్ :—నా నియోజకవర్గంలో ఒటాయి అనే గ్రామం మీద 4వ తేదీన రాత్రి సాయుధ నక్సలైట్లు డా. పాలగడుగుల వెంకటరత్నం, మా పార్టీ కార్యకర్త, వారి ఇంటిమీద దాడి చేసి భీభత్సం చేశారు. చంపడానికి వచ్చారు. ప్రజలు అంతా గుడిగూడితే తుపాకులు పేల్చుకుంటూ వెళ్ళారు. అడవి భాగం, ప్రాణమానాలకు రక్షణ లేకుండా ఉంది. దయచేసి మంత్రిగారు ఇక్కడ ఉన్నారు కాబట్టి కాస్త ఈ విషయంలో తగిన చర్య తీసుకోవాలని కోరుతున్నాను. మంత్రిగారితో మాట్లాడాను. ఒక హామీ ఇవ్వాలని కోరుతున్నాను.

(శ్రీ వసంత నాగేశ్వరరావు (హోంశాఖ మంత్రి) :—నేను ఎంక్వయిరీ చేస్తాను.

10-30 a.m.

(శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :—అధ్యక్షా, నేను ఒక ప్రివిలేజ్ మోషన్‌ను మూవ్ చేశాను. నేను మూవ్ చేసిన ప్రివిలేజ్ మోషన్‌ను చర్చకు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :—నేను ఆల్‌రెడీ కన్‌సెర్డ్ మినిస్టర్ దగ్గర నుండి కామెంట్స్ కోరడం జరిగింది. దాని మీద చర్య తీసుకోవడం జరిగింది.

(శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు :—అధ్యక్షా, నేను ప్రివిలేజ్ మోషన్ యిచ్చాను. It upholds the dignity of the House. కొన్ని సందర్భాలలో మీరు సూమోటోగా ప్రివిలేజ్ యిస్యూను ప్రివిలేజెస్ కమిటీకి రిఫర్ చేసిన విధంగా ఉదయం పేపర్ విషయంలో కూడా డెసిషన్ తీసుకోవలసి వుంటుంది. తోటి సోదర సభ్యుడు మైసూరారెడ్డి, సోదరి సభ్యురాలు శ్రీమతి సీతాదేవి గార్ల విషయంలో, పోడియం దగ్గర సీతాదేవిగారు అశ్లీలమైన భాషను ఉపయోగించినట్లు వివిధ పేపర్లలోను రేడియోలోను వచ్చింది. ఆ వ్యాఖ్యలు సభా గౌరవమునకు భంగం కలిగే విధంగా వున్నాయి. మీరు సుమోటోగా ప్రివిలేజెస్ కమిటీకి రిఫర్ చేస్తే ఈ సభకు గౌరవం, హుందాతనం వస్తుంది. దాన్ని తీసుకుంటే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

Mr. Speaker :—I will go through the records and do the needful. 804 జరుగకుండా మధ్యలో యింటరప్షన్ జరగడం మంచిది కాదు.

(శ్రీ) సి. నర్సిరెడ్డి :—అధ్యక్షా, చాలా ముఖ్యమైన విషయం. జూలై 28, 1986 నాడు శాసన సభలో (శ్రీ) నాయని నర్సింహారెడ్డిగారి స్వల్ప వ్యవధి ప్రశ్నకు ముఖ్యమంత్రి గారు సమాధానం చెబుతూ. నేను అడిగిన ఉప ప్రశ్నలకు జవాబుగా విజిలెన్స్ శాఖ వారు రాజ్‌కుమార్ అనే వ్యక్తి మోటర్ సైకిల్ నం. ఏపియు 4488 ని స్వాధీనం చేసుకొని, దానిని కోర్టు వారికి అప్పగించడం జరిగిందని తెలిపారు. కానీ ఆ యొక్క మోటర్ సైకిల్‌ను స్వాధీనం చేసుకొన్నతరువాత యింతవరకు కూడా కోర్టు వారికి అప్పగించబడక డి.ఐ.జి, విజిలెన్స్ ఆఫీస్‌లోనే వుంచారు. ముఖ్యమంత్రిగారు తప్పుడు సమాధానంతో సభను పెడదారి పట్టించారు. దానివల్ల సభా హక్కులకు భంగం కలిగింది.

Mr. Speaker :—I will go through it but now itself I cannot say 'Yes or No' and I must go through it.

(శ్రీ) నాయని నరసింహారెడ్డి (ముషీరాబాద్) :—అధ్యక్షా, నేను ప్రశ్నను రెయిజ్ చేశాను.

Mr. Speaker :—I have to go through it; and once I give consent on the point, then only you can discuss.

(శ్రీ) సి. నర్సిరెడ్డి :—అధ్యక్షా, మీ కన్సెంట్ లేకపోయినప్పటికి, హౌస్‌లో 25 మంది అడిగితే రూల్స్ ప్రకారం ఒప్పుకోవలసి వుంటుంది.

మిష్టర్ స్పీకర్ :—కన్సెంట్ కోసం అని కాదు, నేను దాన్ని పరిశీలిస్తాను.

(శ్రీ) సి. నర్సిరెడ్డి :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు సభలో చెప్పిన విషయం ఇది. విజిలెన్స్ డి.ఐ.జి, గారి ఆఫీస్‌లోనే మోటర్ సైకిల్ వుంది. కోర్టుకు అప్పగించబడలేదు.

(శ్రీ) నాయని నరసింహారెడ్డి :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఈ విధంగా తప్పుడు సమాచారం యివ్వడం, ఆఫీసర్స్ వారికి తప్పుడు సమాచారం యివ్వడం జరుగుతూ వుంటే, ఈ హౌస్‌ను ఎలా కండక్టు చేసుకోవాలి ? మేము యిచ్చిన నోటీస్‌ను అంగీకరించి సభాహక్కుల సంఘానికి పంపించాలని కోరుతున్నాను.

మిష్టర్ స్పీకర్ :—నేను పరిశీలిస్తున్నానని చెప్పాను.

(ఇంటరప్షన్స్)

మిష్టర్ స్పీకర్ :—ఇంతమంది ఒకేసారి లేచి సమాధానం కోరడం మంచిది కాదు. ఇప్పటికే నేను ఎంతో వుదారంగా వ్యవహరిస్తున్నాను. ఆ విషయం మీరు గుర్తించాలి.

(శ్రీ) ఎ. నరేంద్ర:—అధ్యక్షా, రూల్ నం. 804 క్రింద హైదరాబాద్ సిటీలో మంచినీటి కొరత గురించి మేము నోటీస్ యిచ్చాము. ఈ విషయంలో తమరిని

3,8 సార్లు చేంబర్‌లో కూడా కలిశాము. మీరు పరిశీలిస్తామని అన్నారు. మొన్నటి సమావేశంలో కూడా ముఖ్యమంత్రిగారు ఈ విషయంలో హామీ యిచ్చారు. జూన్, జూలై వరకు నీటిని కొరత లేకుండా అందజేస్తామని వారు తెలుపడం జరిగింది. నీటి కొరత యిప్పుడే ఎంతగా వుంది అందరికి తెలుసు. ఈ విషయంలో చర్చకు అనుమతి యిస్తామని అన్నారు. మంచి నీటి విషయంలో ఈ సమావేశంలో ఎప్పుడూ ముఖ్యమంత్రిగారు హామీ యివ్వలేదు. చర్చకు అవకాశం కలిగించవలసిందిగా కోరుతున్నాను.

(శ్రీ నాయని నరసింహారెడ్డి :— అధ్యక్షా, ఈ విషయంలో నేనూ, పి. జనార్ధన్‌రెడ్డి కూడా నోటీస్ యిచ్చాము. రూల్ 804 క్రింద యిచ్చిన నోటీస్‌ను ఈ నెల 9వ తారీకునాడైనా అనుమతించవలసిందిగా కోరుతున్నాను.

మిష్టర్ స్పీకర్ :— అలాగే.

(శ్రీ పి. జనార్దన్‌రెడ్డి (ఖైరతాబాద్) :—అధ్యక్షా, రెండు రోజుల క్రితం లింగంపల్లి మండలంలోని నానక్‌రాం గ్రామంలో, గ్రామస్థులు దారిదోపిడి దొంగను పట్టుకున్న విషయంలో నేను రూల్ 804 క్రింద నోటీస్ యిచ్చాను. ఆ గ్రామంలో బందిపోటు దొంగతనం జరిగిన సందర్భంగా ప్రజలు ఒక దొంగను పోలీస్ వారికి పట్టించడం జరిగింది. కానీ పోలీస్ వారు ఆ బందిపోటు దొంగను పదలివేయడం జరిగింది. ఈ విధంగా బందిపోటు దొంగలు హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిసరాల్లో తిరుగుతూ వుంటే ప్రజలకు రక్షణ లేకుండా పోయింది. ఈ విషయంలో నేను యిచ్చిన రూల్ 804 నోటీస్‌ను ఎలా చేయవలసిందిగా కోరుతున్నాను.

మిష్టర్ స్పీకర్ :— దాన్ని ఎలా చేయలేదు.

(ఇంటరప్షన్స్)

సభను నడపడంలో మాతో సహకరించండి.

(శ్రీ బి. వెంకటేశ్వరరావు :—అధ్యక్షా, ఖమ్మం జిల్లాలోని భద్రాచలం డివిజన్‌లో ....

(ఇంటరప్షన్స్)

అధ్యక్షా మీకు నోటీస్ యిచ్చాను.

మిష్టర్ స్పీకర్ :—బి. వెంకటేశ్వరావు గారి నోటీస్‌ను అడ్మిట్ చేశాను. అది వస్తుంది. అమానుల్లాఖాన్ గారు మీరు మాట్లాడండి.

(శ్రీ మహమ్మద్ అమానుల్లా ఖాన్ :—అధ్యక్షా,

(ఇంటరప్షన్స్)

(శ్రీ యన్. రాఘవరెడ్డి :— అధ్యక్షా, నేను యిచ్చిన నోటీస్‌ను ఈ రోజు తీసుకుంటామన్నారు, తీసుకోలేదు.

మిష్టర్ స్పీకర్ :—శివ తారీకు పెడతాము.

శ్రీ పి. జనార్దనరెడ్డి :— అధ్యక్షా, ప్రజలు పట్టించగా, దొంగలను పోలీసులు వదలి వేశారు. మంత్రిగారు రక్షణ కల్పిస్తారా ? లేదా? నేను 304 క్రింద నోటీస్ యిచ్చాను.

మిష్టర్ స్పీకర్ :—రూల్ 304 క్రింద ప్రజలకు సంబంధించిన అత్యవసర విషయాలు కాకుండా, పోలీస్ సేఫ్టన్‌కు సంబంధించిన విషయాలు అసెంబ్లీలో ఎందుకు? అసెంబ్లీని ఎంక్వయిరీ ఆఫీస్ చేస్తే ఎలా ? భాగారెడ్డి గారూ, మీరు మా రెసూ్క్యకు రావాలి. నేను యింలాంటి క్వశ్చన్స్‌ను ఎలా చేయను. మీరు ఒక రెగ్యులర్ మోషన్ ద్వారా సభ ముందుకు తీసుకురండి. పోలీస్ స్టేషన్ విషయాలను, నేను ఎలా చేయను. పిటిషన్, లేదా మోషన్ ద్వారా రావాలి.

శ్రీ పి. జనార్దనరెడ్డి :— అధ్యక్షా, ప్రజలకు రక్షణ కల్పించవలసిన విషయం యిది.

మిష్టర్ స్పీకర్ :—నో, నో, మీరు కూర్చోండి. I am going to adjourn the House, if you are not going to co-operate with me. Please just do not test my patientce. Please sit down.

శ్రీ డి. కె. నమరసింహారెడ్డి :—అధ్యక్షా, ఒక్క నిముషం నాకు అనుమతి ఇవ్వండి. నేను ఒక ప్రివిలేజ్ మోషన్ మూవ్ చేశాను. శివ తేదీతో సమావేశాలు ఆఖరవుతాయి. తక్షణమే గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరపబోతున్నట్లు పంచాయతీ రాజ్ శాఖా మంత్రిగారు సభలో చెప్పారు. చెప్పిన మరుసటిరోజే హైకోర్టులో ఎడ్వకేట్ జనరల్ పిటిషన్ పెట్టి ఆరు మాసాలకు గడువు తీసుకొన్నారు. అంటే.....

10-40 a.m.

Mr. Speaker :— That I will consider. Already I have asked the explanation of the Minister. There is a procedure to be followed. I will not allow anything to go to lapsed. I judiciously approach them.

శ్రీ జె. సి. దివాకరరెడ్డి :—అధ్యక్షా, నేను అచ్చిన....

(అంతరప్షన్స్)

మిస్టర్ స్పీకర్ :—మీరు ఛేంబర్‌లో వచ్చి మాట్లాడండి.

శ్రీ ఎ. ధర్మారావు :—మొన్న ఎజెండాలో సాయంత్రం 6 ఆపరేటివ్ బిల్లు పెట్టారు. పొద్దున్నే పాస్ చేసుకొన్నారు. అన్యాయం అన్‌డ్యూ ఎడ్వాన్‌టేజ్ తీసుకొన్నారు.

(అంతరప్షన్స్)

MATTER UNDER RULE 304

re : Hindi Film " ITHEHAS "

شری محمد امان اللہ خان :- اسپیکرصاحب آج کل شہر حیدرآباد اور سارے آندھرا پردیش میں ایک ہندی فلم " اتہاس " چل رہا ہے - اس فلم میں ایک اسمگلر جس کا نام الکزنڈر ہے جس کو ایک مشہور اسمگلر بتایا گیا اور اس میں ایک ایماندار پولیس کمشنر کو بھی بتلایا گیا ہے- پولیس کمشنر اس اسمگلر کو گرفتار کرتا ہے اور اس کو عدالت میں پیش کرتا ہے- یہ اسمگلر کا ایک بہت بڑا گیانگ ہوتا ہے اور وہ بہت ہی پیسے والا ہوتا ہے - اس بدنام اسمگلر کا ایک اسسٹنٹ ہوتا ہے جس کا نام محمد ہوتا ہے - اسمگلر الکزنڈر عدالت سے چھوٹ چھوٹ جاتا ہے - اس کا بدلا لینے کے لئے پولیس کمشنر کی لڑکی کا اغوا کرتا ہے اور اس لڑکی کی عزت لوٹ لیتا ہے اس کے فوری بعد اس کا اسسٹنٹ محمد نامی اس لڑکی کی عزت لوٹ نے کی کوشش کرتا ہے - پولیسس کمشنر کو یہ اطلاع ملتی ہے کہ اس کی لڑکی کا اغو کیا گیا ہے وہ جذبات میں آکر بغیر کسی فورس کے وہ خود اکیلا اس بدنام اسمگلر کے گھر پہنچ جاتا ہے وہ خود اپنی آنکھوں سے اپنی بیٹی کی عزت لٹتے ہوئے دیکھتا ہے تو دل برداشتہ ہوکر محمد پر گولی چلا دیتا ہے محمد مرنے سے پہلے پولیس کمشنر کو بتاتا ہے کہ میں نے آپ کی لڑکی کی عزت نہیں لوٹی بلکہ الکزنڈر نے لوٹی ہے پولیس کمشنر اپنی بیٹی کی عزت کی خاطر وہاں سے بھاگ جانے کی کوشش کرتا ہے لیکن وہ بدنام اسمگلر جو خود عزت لوٹ لینے کے بعد پولیس کو فون کرتا ہے کہ پولیس کمشنر نے محمد کو گولی مار کر ہلاک کردیا ہے - اس فلم میں محمد کی ایک بہن جس کا نام خورشید رکھا گیا اور اس لڑکی کو ایک بد چلن اور ایک آوارہ لڑکی بتلایا گیا ہے - اسمگلر الکزنڈر نے پولیس کو فوکر پر یہ بھی بتایا کہ کمشنر پولیس نے محمد کی بہن خورشید کی عزت لوٹ رہا تھا تو محمد نے اپنی بہن کی عزت لوٹنے سے روک رہا تھا تو کمشنر پولیس نے محمد پر گولی چلا کر مار ڈالا ہے - پولیس فوری آجاتی ہے اور کمشنر پولیس کو گرفتار کر لیتی ہے اور اس کو عدالت میں پیش کرتی ہے - ٹرائیل کے وقت یہ بتایا گیا ہے کہ محمد ایک بدنام اسمگلر رہتا ہے اور محمد کی بہن ایک آوارہ اور بد چلن لڑکی رہتی ہے اور محمد کو ایک عیاش پرست اسمگلر بتایا گیا ہے - محمد محمد اور اسکی بہن ..... کہا گیا ہے - محمد ہمارے پیغمبر کا نام ہے اس میں مسلمانوں کے جذبات مجروح ہوتے ہیں - اس فلم محمد کا جو نام رکھا گیا ہے- فوری اس لفظ کو نکال دینا چاہئے یا اس فلم کو بیند کر دینا چاہئے -

مسٹر اسپیکر :- جناب محمد امان اللہ خان صاحب بعض لوگ محمد کا نام رکھکر بھی برے کام کرتے ہیں -

شری محمد امان اللہ خان :۔ اس کا پتہ مل جاتا ہے ۔ یہ معاملہ اکثریت کا معاملہ ہے نہ کہ انفرادیت کا ۔

శ్రీ వసంత నాగేశ్వరరావు :—అధ్యక్షా, "ఇతిహాస్" అనే సినిమా భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ తోపాటు అనేక రాష్ట్రాలలో ప్రదర్శించబడుతోంది. దుబాయ్‌వంటి ఇతర దేశాలలో కూడా ఆడుతోంది. ఒక్క హైదరాబాదులో మాత్రమే ఈ సినిమాలో "మహమ్మద్" అనే పాత్ర ఉండడమూ, ఆ పేరును పదిసార్లు ఆచరించడంతో వారి మతానికి సంబంధించినదానికి అత్యంత పరువు నష్టము కల్గించేట్లుగానూ, రెచ్చగొట్టేట్లుగాను ఉందని పలువురు ముస్లిం నాయకులు, రాజకీయ నాయకులు కమీషనర్, సిటీ పోలీస్‌కు విజ్ఞాపన చేశారు. మహమ్మద్ పాత్ర ఎన్ని అడుగులుందో ఈ సినిమాలో అంతే 600 అడుగుల సినిమాను మొత్తాన్ని కోత వేసి ఆ పేరు వినబడడానికి వీలు లేదని అన్న తరువాత పంపిణీదారులు ఒప్పుకొన్నారు. ఇంతకు ముందు 8 సినిమా థియేటర్లలో ఆడేది, ప్రస్తుతం 2 థియేటర్లలో మాత్రం ఆడుతోంది. కేంద్ర సెన్సార్ బోర్డు వారు చెప్పినట్లు, పెద్దలు చెప్పిన తరువాత, వారియొక్క సెంటిమెంట్స్‌ని గమనించి కమీషనర్, సిటీ పోలీస్ ఆ పాత్ర ఉన్నంత మేరా కట్ చేయించి ఆడించడం జరిగింది.

శ్రీ అమానుల్లాఖాన్ :—అధ్యక్షా, మేము చెప్పిన తరువాత కమీషనర్ చర్య తీసుకొన్నారు. సంతోషమే. మహమ్మద్ పాత్ర కట్ చేశారు. కాని వీడియో లైబ్రరీలవారు చూపుతున్నారు. చర్య తీసుకొని, బ్యాన్ చేస్తే మంచిది.

శ్రీ వసంత నాగేశ్వరరావు :—నిర్దిష్టమైన కంప్లయింట్స్ వస్తే తీసుకొంటాము.

శ్రీ అమానుల్లాఖాన్ :—కంప్లయింట్స్ ఇచ్చాము.

శ్రీ మహమ్మద్ జానీ :—అధ్యక్షా, ఒక భాగానికి మంత్రిగారు జవాబు చెప్పారు. రెండవదానికి చెప్పాలి. ఈ సందర్భంలో కొంత గొడవ జరిగింది. కొంత మంది యువకులు సెంటిమెంట్స్ ప్రభావంతో మిలన్ థియేటర్‌లోకి వెళ్ళి ఇష్టం వచ్చినట్లు మాట్లాడి ఈ సినిమా నడవకుండా ఫిల్మ్ కూడా స్వాధీనం చేసుకొన్నారు. తర్వాత ఇచ్చారు. కమీషనర్ ఆఫ్ పోలీసుతో నిన్న నేను మాట్లాడాను. ఏమీ లేని దానిని పెద్ద ఇస్యూగా పెంచుకోవడం.....

శ్రీ వసంత నాగేశ్వరరావు :—మేము కన్సిడర్ చేస్తాము.

మిస్టర్ స్పీకర్ :—జానీగారు హైలైట్ చేయకండి. ఏదో జరిగింది. ఉద్రేకం ఎందుకండీ?

శ్రీ మహమ్మద్ జానీ :—నేను సమస్యలోకి పోదలుచుకోలేదు. "ఇటీజ్ డైరెక్టలీ వార్బింగ్ అజ్".

మిస్టర్ స్పీకర్ :— ఒక నేరం జరిగింది. జరగరానిదే జరిగింది. దుర దృష్టం. థియేటర్లోకి వెళ్ళి ఫిల్మ్ లాక్కుపోవడం ఇదంతా ఎందుకండీ? మంత్రి గారు సమాధానం చెప్పారు. ఇంకేమిటి?

(ఇంటరప్షన్స్)

(శ్రీ మహమ్మద్ జానీ :— ఏమి జరిగిందో చెప్పనివ్వండి. ఇస్యూని పెంచుకొంటూ, ఏమీ లేని దానిని పెద్దగా.....

మిస్టర్ స్పీకర్ :— అవసరం లేదు.

10-50 a. m. (శ్రీ మహమ్మద్ జానీ :— చాలా అవసరం. నేను చెప్పింది వినండి. నా మనవి వినండి. విన్న తరువాత కావాలంటే తీసేయండి. అటువంటి పరిస్థితులలో నేను పోయి, వాళ్ళ దగ్గర ఉన్న ఫిలిమ్‌ను తీసుకొని పోలీసులకు స్వాధీనం చేయించాము. ఆ కథ అంతటితో ముగించండి అని చెప్పడం కూడా జరిగింది. ఆ విషయం చెప్పనివ్వడం లేదు మీరు. నిన్నవల్లా జరిగిన విషయాన్ని, మీ దృష్టికి, మంత్రిగారి దృష్టికి తీసుకు రావడం కోసం చెబుతున్నాను. అయితే పోలీసులు ఇంకా కొంతమందిని వెతుకుతున్నారని అంటే ఆ సమస్య అంతటితో సమసి పోయింది కాబట్టి పోలీసువారిని ఇక ఆ కార్యక్రమాన్ని ముగించమని కోరుకొంటున్నాను. ఆ మాట చెప్పనివ్వడం లేదు మీరు.

మిస్టర్ స్పీకర్ :— మీరు మొత్తానికి ఇది ఇన్‌సిస్ట్ చేయడం కూడా బాగా లేదు. మంత్రిగారు చెప్పిన తరువాత, హామీ ఇచ్చిన తరువాత ఇంకా ఇదంతా ఎందుకు?

(శ్రీ వసంత నాగేశ్వరరావు :— ఇది పెద్ద ఇస్యూ కాకూడదనే నేను కన్సిడర్ చేస్తాను అన్నది. మీరు అర్థం చేసుకోవడం లేదు.

(శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి :— అధ్యక్షా, రిలీజియస్ సెంటిమెంట్సు ఉన్న దేవుళ్ల పేర్లు కానీ.....

Mr. Speaker :— You are not a party to the question.

(శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి :— ఇది అన్నిటికి వర్తింప చేస్తారా?

Mr. Speaker :— They are bound to do it. If somebody attacks, it is the duty to protect.

(శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి :—గవర్నమెంటు నుంచి సమాధానం చెప్పు మనండి. ఇది అన్నిటికి వర్తింప చేస్తారా?

మిస్టర్ స్పీకర్ :—మీరు నిస్సహాయులా ?

(శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి :—నిస్సహాయులం కాబట్టే చెప్పమంటున్నాను.

(శ్రీ వసంత నాగేశ్వర రావు :—దయచేసి దీని పైన ఇంకా ఎక్కువ లాగడం మంచిది కాదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి :—లాగడం ఏముంది? గవర్నమెంటు డెసిషన్ చెప్పండి.

మిస్టర్ స్పీకర్ :—సభ్యులు అడిగేది ఇతర రిలిజీయస్ వాటికి సంబంధించిన వాటికి కూడా ఇటువంటి చర్యలు తీసుకొంటారా అని. ఉంటే తీసుకుంటారు, అంతకన్నా మార్గం ఏముంది?

CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

re : atrocities committed by some persons in Dochavaram, Rompicherla Villages, Guntur District.

శ్రీ వసంత నాగేశ్వరరావు :—అధ్యక్షా, గుంటూరు జిల్లా నర్సరావుపేట ప్రాంతంలో 24-3-87 న నర్సరావు పేటలో మునిసిపలు, మండల ఎన్నికలలో గెలిచిన సందర్భంలో, ఊరేగింపు సందర్భంలో వారికి ఆ ప్రక్కన ఉన్న దోచవరం గ్రామానికి చెందిన చోట ఒక ముఠా వారి గడ్డి వాముకు నిప్పు అంటించారు అని తెలియగానే, ఊరేగింపులో ఉన్న ముఠావారు దోచవరం, చల్లగుండ్ల గ్రామస్థులు రెండు, మూడు ట్రాక్టర్లు, ఒక లారీతో దోచవరం వెళ్ళి అక్కడ ఉన్న ఒక ముఠా వారి పైన దాడి చేసి ఇళ్లలో ఉన్న వస్తువులను, ధ్వంసం చేసి, ధాన్యాన్ని తగుల పెట్టడం జరిగింది. ఆ విషయం తెలిసిన తరువాత వెంటనే గుంటూరు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, నర్సరావుపేట డి.ఎస్.పి. ఇతర అధికారులు హుటాహుటిని వెళ్ళడం జరిగింది. అయితే అక్కడ ఉన్న దానిపైన 7, 8 కేసులు పెట్టుకొన్నారు. ముఖ్యంగా ఒక వర్గంవారి ఇళ్ల పైన దాడి జరిపి వారి వస్తువులను, ఆస్థులను ధాన్యాన్ని ధ్వంసం చేసారని రిపోర్టు చేయగా మరొక వర్గంవారు వారి గడ్డివాములను తగుల పెట్టారని పెట్టుకోవడం జరిగింది. దీనికి సంబంధించి సుమారు 7, 8 కేసులు, కౌంటరు కేసులు రెండూ కూడా రిజిస్టరు చేయడం జరిగింది. ఇరు వైపు ముద్దాయిలను అరెస్టు చేసి జుడీషియల్ కస్టడీకి పంపించడం జరిగింది. పోలీసు పికెటింగ్ పెట్టడం జరిగింది. ఇంతేగాక అక్కడ శాంతి భద్రతలు అదుపులోకి తీసుకురావడం కోసం జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎప్పటికప్పుడు సమాచారం సేకరించి తగిన చర్యలు తీసుకొంటున్నారు. అలాగే దోచవరం ప్రక్కన ఉన్న రొంపిచర్ల గ్రామంలో కూడా తగాదాలు జరిగాయి. ఎన్నికల రోజున, తరువాత కూడా జరిగాయి. దాని పైన కూడా యాక్షన్ తీసుకోవడం జరుగుతోంది. అదే గ్రామంలో ఒకామెను బయటకు వైద్యం నిమిత్తం పోవడానికి వీలు లేదని అంటే ఆమె అక్కడే చనిపోయిందనే విషయం చెప్పారు. అయితే అది వాస్తవం కాదు. ఆమె జ్వరంతో బాధ పడుతున్న మాట వాస్తవమే. అక్కడ ఆర్.ఎం.పి. డాక్టర్ చూసి జ్వరం ఎక్కువగా ఉంటే తన దగ్గరకు రమ్మని చెప్పినా, ఆమె వెళ్లక

నిర్ల క్ష్యం చేయడం జరిగింది. ఆ తరువాత నర్సరావుపేట వెళ్లడం జరిగింది. ఎవరూ నిరోధించడం వల్ల, వెళ్ల నివ్వకపోవడం వల్ల జరగలేదు. అయితే ఎన్నికల సందర్భంగా గొడవలు జరిగిన మాట వాస్తవమే. దానిని అదుపులోకి తీసుకోవడానికి ప్రభుత్వం చర్యలు తీసుకొంది. ప్రస్తుతం పరిస్థితి ప్రశాంతంగా ఉంది.

డాక్టర్ కె. శివప్రసాదరావు (నరసరావుపేట) :—అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు పరిస్థితి ప్రశాంతంగా ఉంది అన్నారు. ఇంత వరకూ కూడా నర్సరావు పేట ప్రాంతంలో జరిగిన దౌర్జన్యకాండ అంతా కూడా అధికారులు, పోలీసుల మద్దతుతోటి జరిగింది. అన్న విషయాన్ని ఆధారం లేకుండా కేవలం అనుమానంతో ఉందని అనుకొంటున్నాను. వారి సమాధానం విన్న తరువాత ఆధారాలతో కూడిన సమాచారం వాళ్ల మద్దతుతో పూర్తిగా ఒక ప్రక్క ఉండి దౌర్జన్యకాండ జరిగింది అన్న వాస్తవాన్ని చెప్పడానికి చాలా విచారిస్తున్నాను. మీకు తెలుసు ఇటీవల జరిగిన మండల ఎన్నికలలో గుంటూరు జిల్లాలో, ఈ రాష్ట్రంలో ఏ జిల్లాలో కూడా జరగనటువంటి అరాచక శక్తులు, దౌర్జన్యకాండ, దహనకాండ, బాంబు దాడులు, రిగ్గింగ్ విశేషంగా జరిగింది. కడప జిల్లాలోకన్నా ఎక్కువగా మా దగ్గర జరగడం వల్ల అక్కడ అనేక ప్రాంతాలలో ఈ రోజుకి కూడా ప్రశాంత పరిస్థితి లేనటువంటి విషయాన్ని మీకు ఒకసారి మనవి చేస్తున్నాను. పిటిషన్నిటిని కూడా ఆలోచిస్తే కొన్ని విషయాలు బయటపడుతున్నాయి. గత కొన్ని దశాబ్దాలుగా అధికారంలో ఉన్న కాంగ్రెసు వారు ఏ రకంగానయినా సరే అధికారాన్ని మరలా చేజిక్కించుకోవాలని, మండల వ్యవస్థ ద్వారానయినా అని అక్కడ ఉన్న అధికారులను, పోలీసులను లోభ పెట్టి, బెదిరించి, వారికి ఉన్న పూర్వ పరిచయాలతోటి చేసినటువంటి కార్యక్రమాల....

మిస్టర్ స్పీకర్ :—మంత్రిగారి అభిప్రాయాన్ని తెలుసుకొన్న తరువాత దానికి క్లారిఫికేషన్ అడగాలి. ఒక సప్లిమెంటరీ వేయాలి అంతే కానీ డిస్కషన్ లాగా, డిబేట్ లాగే చేస్తే ఎలా? నేను ఎలా చేయను.

డాక్టర్ కె. శివప్రసాదరావు:— ఈ నాలుగు సంవత్సరాల కాలములో నేను ఎప్పుడూ ఏ విషయం గురించి మాట్లాడలేదు. అన్ని వివరాలు ఈ విషయములో తెలియజేయాలి అనుకొన్నాను. మన రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాల కన్నా భిన్నంగా గుంటూరుజిల్లాలో జరిగాయని మనవిచేస్తున్నాను. ఈ యొక్క దౌర్జన్యకాండకు ఉదా: నర్సరావుపేట నియోజకవర్గంలో ఉన్న మూడు మండలాల్లో ఒక్కొక్క గ్రామాన్ని వివరిస్తే ముఖ్యమయిన విషయాలు మీకు తెలుస్తాయి.

రొంపిచర్ల మండలానికి రొంపిచర్ల గ్రామం కేంద్ర స్థానం. ఎన్నికల ముందు కొద్ది రోజులబట్టి అక్కడ ఉన్నటువంటి తెలుగుదేశం పార్టివారిని బలమైన వర్గంవారు సాంఘిక బహిష్కరణ చేసి వారిని మిల్లులోనికి, సినిమాహాలులోకి

ఎవరూ పోవడానికి వీలులేదని ఆంక్షలు విధించిన పరిస్థితులున్నాయి. ఎన్నికల రోజులలో టి.డి.పి. వారిని మీరు అందరూ కూడా ఓటు వేయవచ్చు, ప్రశాంతంగా ఓటు చేసుకునే అవకాశము కలిగిస్తాము. పోలింగుకిరమ్మని పోలీసువారు చెబితే వీరు పోలింగు బూత్ దగ్గరకు వెళ్ళారు. అక్కడ తెలుగుదేశం పార్టీవైపునుంచి సీతారామిరెడ్డి, వారి కుమారులు ఏజంట్సుగా వెడితే వారిని కొట్టడం, పోలింగు బూత్స్‌నుంచీ నెట్టివేయడం జరిగింది. కాంగ్రెసువారు రాళ్లతో కొట్టి దాడిచేస్తే పోలీసువారు కూడా మద్దతు నిచ్చి టి. డి. పి. వారిపైన దాడి చేయగా వారు పారిపోవడంతో రిగ్గింగు జరిగింది. ఆ రోజు నుంచి టి. డి. పి. వారు మరలా ఆ గ్రామంలోకి వచ్చే పరిస్థితి ఈ రోజు కి కూడా లేదు. టి. డి. పి. వారిని ఆ ఊరిలోకి వస్తే కొడతామని కొట్టడం జరిగింది. టి. డి. పి. కి సంబంధించిన మహాలక్ష్మమ్మ అనే ఆవిడ 13 నుంచి తీవ్రమైన జ్వరంతో, కలవరింతలతో, ఉన్మాద స్థితిలో వైద్యము చేయించుకోవడానికి వెళ్ళడానికి వీలు లేకుండా చేశారు. ఆ ఊరిలో ఉన్న ఆర్.ఎం.పి. డాక్టర్ ఆమె ఇంటికి వెళ్ళి వైద్యం చేస్తాను అంటే– అతను వేరే ఊరినుంచీ వచ్చి సెటిల్ అయిన అతను కాబట్టి– నీవు వెళ్లితే ఈ ఊరు వదలిపెట్టి పోవలసి ఉంటుంది అని అన్నారు. 15 రోజులపాటు వైద్యసహాయం లేకుండా, పట్నం తీసుకు వెళ్ళడానికి మగవాళ్ళు లేక 107 డిగ్రీల జ్వరంతో ఆమె చనిపోయిందనే విషయం చాలా విచారకరంగా మనవి చేస్తున్నాను. అంతే కాకుండా దానికి పరాకాష్టగా ..

మిస్టర్ స్పీకర్:—ఒక లిమిట్ పెట్టండి. స్టోరీ చెబుతూవుంటే ఎలా? మీరు ఏది చెప్పదలచుకొంటారో దానిని హైలైట్ చేసుకుండా స్టోరీ చెబుతూపోతే ఎలా?

డాక్టర్ కె. శివప్రసాదరావు:— చనిపోయిన ఆవిడ వైద్య సహాయం లేక కాదని నిర్లక్ష్యంతో చనిపోయిందని చెబితే, దానికి నేను చెబుతున్నాను. వారంతా ఆవిడకు వైద్య సహాయం అందనియకుండా కట్టుబాటు చేయడం వలన చనిపోవడం జరిగింది తప్పితే వేరే విధంగా కాదని మనవిచేస్తున్నాను. కాసన 11-00 a.m.
సభ్యులమైన నేను, వెంకటపతిగారు, వెంకరత్నయ్యగారు ఆ వూరువారికి ధైర్యం చెప్పడం కోసం, పరామర్శ చేయడం కోసం 80 తారీఖున ఆ గ్రామానికి వెళితే దానికి పరాకాష్టఅయిన విషయం చెబుతున్నాను. వెళ్ళినదారిననే తిరిగి నరసరావు పేటకు వచ్చేదానికి కూడా మార్గము లేని పరిస్థితిలో దొంగబాటని, వేరేరూటున నరసరావు పేటకు రావలసివచ్చిందని చెప్పడానికి చాలా విచారిస్తున్నాను. ఇలాంటి పరిస్థితులలో రొంపిచెర్లలో పరిస్థితి చాలా ప్రశాంతంగా వున్నదని ఒకవేపున చెబుతున్న అధికారులకు పక్షపాత వైఖరి వున్నదా, లేదా అనేది ఆలోచించాలి. అలాగే దోచవరం గ్రామం గురించి కూడా మన అమాత్యులవారు చెప్పారు. దోచవరం గ్రామంలో 11 వ తారీఖున పోలింగు జరిగిన రోజున పోలింగు అయిపోయే సమయంలో కాంగ్రెసువారు అక్కడున్న..

మిస్టర్ స్పీకర్:— మీకేమో వాతావరణం ప్రశాంతంగా వుందంటున్నారు. వారు లేదంటున్నారు. మీరేదో చెప్పివారు. ఆ విధంగా ఆవిడ

చావడం జరుగలేదు. నివారించడం వలన ఆవిడ చావడం జరిగిందని చెబుతున్నారు. దానికి జవాబు రావాలి.

డాక్టర్ కె. శివప్రసాదరావు:— శాసన సభ్యులముగా మేము ఆ వూరికి వెళ్ళినప్పుడు మరల వెనక్కు తిరిగి రాలేని పరిస్థితి ఏర్పడింది. గండ్రగొడ్డలితోటి, బాంబులతోటి దాడులు చేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్:— వసంత నాగేశ్వరరావుగారు జవాబు చెప్పండి.

డాక్టర్ కె. శివప్రసాదరావు:— మిగతా విషయాలు కూడా చెప్పిన తరువాత ఒకేసారి జవాబు చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్:— నో. అది సాంప్రదాయమై పోతుంది. మాకు ఇబ్బంది కలిగించకండి.

డాక్టర్ కె. శివప్రసాదరావు:— దోచవరం గ్రామంలో కూడా 11వ తారీఖున ఎన్నికలు జరిగిన రోజున.....

మిస్టర్ స్పీకర్:— ఇది వద్దని కాదండీ. గంటసేపు మీరు టైమ్ ఇచ్చిన తరువాత వేరే వాళ్లకు కూడా యివ్వాలి. ఇక్కడ డీటైల్స్ అవసరం లేదు. కాల్ అటెన్షన్ 74 వుద్దేశం ఏమంటే మంత్రిగారు డిటైల్స్ చెప్పాలి. మీరు సప్లమెంటరీలు అడగాలి.

శ్రీ పి. వెంకటపతి:— అధ్యక్షా, గుంటూరు జిల్లాలో ఎన్నికల సందర్భంలోను, ఎన్నికల అనంతరం ముఖ్యంగా నరసరావుపేట చుట్టుప్రక్కల ప్రాంతాలలో చాలా వుద్రేక పరిస్థితులు ఏర్పడినాయి. ముఖ్యంగా కడప జిల్లాలోని విషయం ఇంతకు ముందు గౌరవ సభ్యులు వుదహరించారు. ప్రత్యేకంగా కడప జిల్లా నుంచి ఈ రిగ్గింగులలోను, దంచడంలోనూ, వూర్లకు వూర్లు తగలబెట్టడంలోను బాగా నైపుణ్యం సంపాదించిన ఒక మొబైల్ పార్టీని ఒక నెల రోజుల ముందుగానే దిగుమతి చేసి ఏ ఏ ప్రాంతాలలో, ఎక్కడ ఏ పని చేయవలసిన అవసరం వుంటుందో రాజకీయంగాను, టెక్నికల్‌గాను అన్ని విధాల ట్రెయినింగ్ యిచ్చి వాళ్ల వెనుక లోకల్ మద్దతుదారులను దానికి సమకూర్చి జరిపిన సంఘటనలు ఇక్కడ మనం దృష్టిలో వుంచుకోవాలి. ఇది ఏదో వూహాజనితమైనది కాదు. కడప జిల్లా పోరుమామిళ్ళ గ్రామస్థులు కల్లూరి సీతారామిరెడ్డి, కల్లూరి దశరథ రామిరెడ్డి, కల్లూరి నాగిరెడ్డి, కల్లూరి తిరుపతిరెడ్డి, మేడికొండ కోటిరెడ్డి పోలీసు లకు రెడ్ హ్యాండెడ్‌గా దొరికారు. వీరు ఎవరు? వీళ్ళది ఏ వూరు ఎన్నికల రోజులలో వీళ్లు తమ ప్రాంతపు ఎన్నికలను వదలిపెట్టి ఈ ప్రాంతంలో వెలల తరబడి తిరిగారు. వీళ్ళకు దొరికిన వస్తువులు ఏమిటి? వీళ్ళ వుద్దేశ్యాలు ఏమిటని పోలీసులు ఆలోచించారా? ఎందుకు నరసరావుపేట ప్రాంతంలోనే ప్రత్యేకంగా

తిరిగారు? వాళ్ళకు రొంపిచెర్లలో ఏమి పని? డోచవరంలో ఏమి పని? వాళ్ళకు ఈ సందర్భంలో ఇక్కడ వున్న కార్యక్రమం ఏమిటో పోలీసులు చూచారా?

మిష్టర్ స్పీకర్:— వెంకటపతిగారు దానికి ఒక్కటే సమాధానం. ప్రీడం ఆఫ్ మూమెంట్.

శ్రీ పి. వెంకటపతి:— ప్రీడం ఆఫ్ మూమెంట్ - ఎన్నికల రోజులలో లారీల మీద బాంబులతో, గండ్రగొడ్డళ్ళతో, కర్రలతో ఒక జిల్లా నుంచి ప్రత్యేకంగా వైర విహారం చేయడం కోసం వచ్చినట్లయితే ఇంకప్రజాస్వామ్యం ఎక్కడ వుంటుంది? అందుకని నేను మనవిచేసేది రొంపిచెర్ల గ్రామంలో అక్కడున్న వాస్తవ పరిస్థితి పరిశీలించాలని నేను వెళ్ళాను. ఈ పత్రికలలో వచ్చిన విషయాలు సమ్మక లోకల్ ఎం.ఎల్.ఏ.ను తీసుకొని వెళ్ళాను. అక్కడ స్థానికంగా నాకు ఏమి నిమిత్తం లేదు. శివప్రసాద్ రోజూ ఆ వూరిలో వుండే వాడు కాదు, అయినా అంతటి వుద్రిక్త పరిస్థితులు ఏర్పడినాయని చెప్పితే, దానికి చాలా మామూలుగా వున్నదని మన హోమ్ మంత్రిగారు చెబుతున్నారంటే వారి కాగితాలలో ఏమన్నా మామూలుగా వుండడం ఎప్పుడయినా చూచామా? అన్ని చోట్ల మామూలుగా వుంటుంది, ప్రశాంతంగా వుంటుందని వారు ఈ సభలో చదవడం మామూలే. కానీ అన్నిచోట్ల హత్యలు జరుగుతున్నాయి. ఎవరు ఓటు వేయడానికి వీలు లేదు. విజయోత్సవ సభలో మైకులలో ఏక పార్టీ ప్రత్యేకంగా మమ్ములను రెచ్చగొట్టడానికి మా మీద అభిమానమున్న వాళ్ళందరు పలానా గ్రామం వెళ్ళి పలానా పనులు చేయండని చెబుతూవుంటే మరి ఇది ఏమయినా శాంతిభద్రతలు కాపాడవలసిన హోమ్ శాఖయేనా అని అడుగుతున్నాను. సూటిగా సమాధానం చెప్పాలి. ఇవి తీవ్రమైన విషయాలు. ఇప్పటికే ఇలాంటి సంఘటనలు కొనిపాగుతూనే వున్నాయి. ఇవి ఇలా కొనసాగినట్లయితే ముందుముందుచాలా ప్రమాదకరమైన పరిస్థితులు ఏర్పడుతాయి. ఇది ఒక్కపార్టీకి సంబంధించిన విషయముగాకుండా ఆలోచించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి):— అధ్యక్షా, మండల్ ఎన్నికల సందర్భంగా నరసరావుపేట డివిజన్‌లో జరిగిన సంఘటనలు పత్రికల ద్వారా మీకు, మరి హోమ్‌శాఖ మంత్రిగారు చూచారు అని అనుకొంటాను. అసలుశాంతి భద్రతలు కాపాడబడ్డాయా? సరైన పద్ధతిలో ఎన్నికలు నిర్వహించ బడ్డాయా? కడప జిల్లాలో జరుగుతున్న దౌర్జన్యపూరిత సంఘటనలు మరల గుంటూరు జిల్లాలోని నరసరావుపేట డివిజన్‌కు ప్రత్యేకంగా దిగుమతి చేయడం ఏ పరిస్థితులలో జరిగిందో కూడా హోంమంత్రిగారు అక్కడకు వెళ్ళి పరిశీలించారా? గ్రామాలకు గ్రామాలు పారిపోయే పరిస్థితి ఎందుకు వచ్చింది అక్కడ. శాంతి భద్రతలు కాపాడవలసిన ఆ పోలీసు వ్యవస్థ ఎందుకు విఫలము అయింది? దీనికి హోం మంత్రిగారు బాధ్యత వహించవలసిన అవసరం వుందని మనవిచేస్తున్నాను.

బాంబులు వేస్తు వుంటే ఆ దుర్దూరు మహాలక్ష్మి రొంపిచెర్లనుండి పారిపోయి ఎక్కడో తలదాచుకొంటూవుంటే, మనో వ్యాధితో మంచముపట్టి, గుండె జబ్బుతో పడిపోయిన పరిస్థితిలో డాక్టర్ దగ్గరకు తీసుకవెళ్ళడానికి ప్రయత్నం చేస్తే పక్కవీధిలోవున్న పరీక్షార్థులు ఆ డాక్టరును రానియ్యకుండా, ఆవిడను పరీక్షన వున్న గ్రామానికి తరలించకుండా గట్టిగా వారు నిషేధించినప్పుడు ఆమే ఆకస్మిక మరణానికి లోనయిందని అక్కడ పెద్దలంతా చెబుతున్న విషయం గమనించారా? బాంబులతో దాడులు జరపడమే కాదు, బ్యాలెట్ బాక్స్‌లు ఎత్తుకుని పోతూవుంటే పోలీసు వ్యవస్థ ఏమి చేస్తోంది? నరసరావుపేటలో ఎవరయినా విజయం సాధిస్తే విజయోత్సాహం చేసుకొనుట మంచిదే కాదనను. విజయోత్సాహం చేసుకొంటూ నరసరావుపేట నుంచి వారిని దోచవరం గ్రామానికి తరలివెళ్లండని కార్యకర్తలను రెచ్చగొట్టిన దీని పర్యవసానాల వెనుకవున్న పెద్దమనుషులు బయటకు రావాలి. బాధ్యత కలిగిన కొరటాల సత్యనారాయణను తీసుకవెళ్ళి కిడ్నాప్ చేస్తే దిక్కు దివాణం లేని పరిస్థితి వున్నది. వూరేగింపుచేస్తూ రెచ్చగొట్టి దోచవరం గ్రామానికి తరలించి మొత్తం ఆ గ్రామాన్ని సర్వనాశనం చేసిన వారి మీద ఇప్పటివరకు ప్రభుత్వం తీసుకొన్న చర్యలు ఏమిటి? మంత్రిగారు ఒకసారి ఆ గ్రామాలన్నిటిని పర్యటించి దాని వాస్తవ విషయాలు గ్రహించి దాని మీద చర్యలు తీసుకొంటారా? ఆందోళనకరమైన సమస్య అననుకూలమైన సమయంలో ఈ సభలో చర్చకు రావడం మా దురదృష్టము.

(శ్రీ) వసంత నాగేశ్వరరావు:—ఆదేమిటి, నాకు అర్థం కావడం లేదు.

(శ్రీ) పి. వెంకటపతి:—సభ్యులందరికి ఓపిక లేని సమయంలో చర్చకు రావడం మా దురదృష్టము.

(శ్రీ) వసంత నాగేశ్వరరావు:—అధ్యక్షా, వెంకటపతిగారికి, మాకు, తమరికి ఓపిక వుంది. పోతే ముఖ్యమైన విషయాలు గౌరవ సభ్యులు తమ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకవచ్చారు. దోచవరం, రొంపిచెర్ల గ్రామాలలో 11 వ తారీఖున కాని, ఆ తరువాత గాని జరిగిన సంఘటనల గురించి ప్రభుత్వం కాని, పోలీసు వ్యవస్థ కాని సరిగ్గా పనిచేయలేదని అన్నారు. నా దగ్గరవున్న సమాచారం చెప్పాను. గొడవలు జరిగాయి. జరగలేదని అనలేదు. పోలింగ్ బూతులు, బ్యాలెట్ పెట్టెలు ఎత్తుకుపోయారు. ఆ తరువాత గడ్డివాము తగులబడి పోయిందనే నెపంతో వూరిలోకి వచ్చి గొడవలు చేశారు. ఆస్థులు ధ్వంసం చేశారు. బాంబులు వేశారు. ఇవన్నీ నేను కాదనడం లేదు.

(శ్రీ) పి. వెంకటపతి:—డబ్బు తీసుకొని ఒక పార్టీగా పోలీసు వ్యవస్థ రొంపిచెర్లలో పనిచేసింది.

(శ్రీ) వసంత నాగేశ్వరరావు:— వెంకటపతిగారు, ఇతర సభ్యులు నాలుగు విషయాలు చెప్పారు. ఒకటి కడప జిల్లా, పోరుమామిళ్ల నుంచి ఎందుకు వచ్చారు అని అడగడం జరిగింది. అక్కడ వాళ్లను అరెస్టు చేయడం జరిగింది. ఇంతేగాకుండా రొంపిచెర్ల గ్రామంలో మిల్లు, సినిమాహాలు, సంఘ బహిష్కరణ విషయం, అలాగే కడప జిల్లా నుంచి వచ్చిన వారి విషయం. ఆ వూరిలో దాడి చేయమని మైకులలో ప్రచారం చేయడం, మహాలక్ష్మి మరణాన్ని గురించి, వీటన్నిటికి మించి 80 వ తారీఖున వెంకటపతిగారు, శివప్రసాద్‌గారు, వీరిరువురు ఆ గ్రామానికి వెళ్ళితే తిరిగిరాలేని పరిస్థితి కలగడం, ఇవన్నీ ఈ రాష్ట్రంలో పోలీసు శాఖ వైఫల్యం వల్లనే జరిగాయని అంటున్నారు. మొన్న ఈ మధ్య వెంకటపతిగారు అడిగితే నేను ఇక్కడనుంచి ఐ.జి. గారిని పంపించాను. అయన రిపోర్టు మీదనే యాక్షన్ తీసుకోవడం జరిగింది. స్థానిక సి.ఐ ని సస్పెండ్ చేయడం జరిగింది. హెడ్ ఆఫీస్ నుంచి ఒక ఐ.జి. స్థాయి కలిగిన అధికారిని ఈ రెండు గ్రామాలకు పంపించి పోలీసు వైఫల్యాల పట్ల కానీ, ఆ జరిగిన చర్యల కారణాల వల్ల శాంతి భద్రతలు లోపించేదానికి కారణమైవుండే వాటన్నిటిపైన నివేదిక తెప్పించుకొని, దాని మీద తగిన చర్యలు తీసుకొంటానని మనవిచేస్తున్నాను.

(శ్రీ) ఎన్. రాఘవరెడ్డి :— అధ్యక్షా, మంత్రిగారేమంటున్నారంటే.. 11-10 a.m.
యీ రెండు గ్రామాలలోనే....

(శ్రీ) వసంత నాగేశ్వరరావు :— కొరటాల గారి విషయంలో మూడు రోజులలోనే నివేదిక తెప్పించుకుని యాక్షన్ తీసుకోవడం జరిగింది. రాఘవరెడ్డి గారు, వెంకటపతి గారు దానికి హర్షించాలి.

(శ్రీ) ఎన్. రాఘవరెడ్డి :— అధ్యక్షా, మంత్రిగారు ఆ రెండు గ్రామాలే అంటున్నారు. ఆ రెండు గ్రామాలలోనే కాదు, మొత్తం ఆ ప్రాంతమంతా పరిస్థితి భయానకంగా వుంది....

(శ్రీ) వసంత నాగేశ్వరరావు :— ఆ ప్రాంతంలో జరిగిన సంఘటనలు అన్నీ దృష్టిలో పెట్టుకుని, ముఖ్యంగా యీ నాలుగు విషయాలపై ఐ. జి. పి. రాంక్ అధికారిని పంపించి—ఇప్పుడు శాంతిభద్రతలు అదుపులో వున్నాయి—యింకా గట్టిగా చర్యలు తీసుకుంటామని, దానికి బాధ్యులైన అధికారులపైన చర్యతీసుకుంటామని నేను మనవి జేస్తున్నాను.

(ఇంటరప్షన్)

రాఘవరెడ్డిగారికి నేను హామీ యిస్తున్నాను. గుంటూరు జిల్లాకు సంబంధించి ఎటువంటి లాప్సెస్ జరిగినా, ఎంక్వయిరీ చేయించి తక్షణమే చర్యలు తీసుకుంటాను. మామూలు పరిస్థితులు రెస్టోర్ చేయిస్తాను, నేను ఎష్యూర్ చేస్తున్నాను.

(శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— అసలు మీకూ దిక్కులేదు, మాకూ దిక్కు లేదు.....

(శ్రీ వసంత నాగేశ్వర రావు :— అట్లా అనడం న్యాయ్యం కాదు.

(శ్రీ జి. బుచ్చయ్య చౌదరి :— కడప జిల్లానుంచి, పోరుమామిళ్ల నుంచి వచ్చిన వారిని అరెస్టు చేశామన్నారు, వారు బయటవున్నారా, లోపల వున్నారా? అక్కడ నిత్యం బాంబులు వేస్తున్న సంఘటనలు జరుగుతున్నాయి..

మిస్టర్ స్పీకర్ :— ఐ. జి. స్థాయిలో వున్న ఆఫీసర్‌ను అక్కడికి పంపిస్తా మని వారు అన్నారు. దానికి కూడా మీరు శాటిస్‌ఫై కాకపోతే యింక హోంమినిస్టర్ ఏమి చెయ్యగలరు.

(శ్రీ ఎన్. రాఘవరెడ్డి:—వారికి అక్కడ వున్న ఓటువాళ్ళకు హారించారు.. కొంపలు తగులబెట్టారు, అక్కడ ఆ విధంగా స్వయిరవిహారం చేస్తుంటే, ఐ. జి.ని పంపిస్తామంటున్నారు, రేపటి నుంచి అక్కడ వారికి దిక్కెవరు? మధ్య యుగాలలో మాదిరి దుర్మార్గాలు చేస్తున్నారక్కడ. ప్రభుత్వం చూస్తూ వూరు కుంటుంటే ఎట్లా....

(శ్రీ వసంత నాగేశ్వర రావు :—అక్కడ మేము తీసుకోవలసిన చర్యలన్నీ తీసుకుంటున్నాం. గౌరవ సభ్యులు చెప్పిన వెంటనే ఐ. జి. స్థాయిలో అధికారిని పంపించడానికి అంగీకరించాను. తక్షణమే చర్యలు తీసుకుంటాము.

re : Police Lathi Charge in Tanikella Village, Sujathanagar Assembly Constituency, Khammam District.

(శ్రీ వసంత నాగేశ్వరరావు :— అధ్యక్షా, వడ్డర కాలనీపై రాళ్ళు విసురు తున్న అల్లోతు పుల్లయ్య అనే వ్యక్తిని వడ్డర వ్యక్తులు పట్టుకొని పోలీసులకు అప్పగించటం కోసం ఉంచారు. వడ్డర కాలనీపై రాళ్ళు విసరడం వల్ల వెలవల వెంకాలు, చల్లా సీతారాములకు రాళ్ళ దెబ్బల వల్ల గాయాలు అయ్యాయి. ఈ వడ్డరలు సి.పి.ఎం. పార్టీకి చెందిన వారు. తత్ఫలితంగా 31-8-1987 రాత్రి సుమారు 9 గంటలకు సి.పి.ఐ. పార్టీకి చెందిన అన్నారపు సత్యం, మరో 20 మంది తనికెళ్ళ వద్ద వడ్డర కాలనీపై దాడి చేశారు. తమ పార్టీకి చెందిన (శ్రీ అల్లోతు పుల్లయ్యను వడ్డరలు దాచివేశారు అని ఆరోపిస్తూ రాళ్ళు, నాటు బాంబులు విసిరారు. వేలని నాటుబాంబు ఒకటి ఆ సంఘటన జరిగిన ప్రదేశంలో కనుగొన్నారు. బాతుల రాములకు చెందిన ఇంటి గోడపై ప్రేలుడు గుర్తులను కనుగొన్నారు. తనికెళ్ళ పోలీసు స్టేషన్‌లో భారత శిక్షాస్మృతిలోని 149 వ విభాగంతోపాటు 148, 307 విభాగాల క్రింద ఇ.ఎస్. చట్టంలోని 3,5 విభాగాల క్రింద నేరం నెంబరు 18/87 గా కేసును రిజిష్టరు చేశారు. పై కేసులోని 14 మంది నిందితులను 1-4-1987 తేదీ రాత్రి 8 గంటలకు అరెస్టు చేసి మరుసటి

రోజున జ్యూడిషియల్ కస్టడీకి పంపించారు. వడ్డర కాలనీకి చెందిన సి.పి.ఎం. కార్యకర్తలు చెల్లా నారాయణ, వేముల లక్ష్మణ్ తనను కొట్టి దాచివేసి, 1-4-1987 తేదీన ఒంటి గంటకు విడుదల చేశారని, సి.పి.ఐ.కి చెందిన అల్లోతు పుల్లయ్య 1-4-1987 తేదీ ఉదయం 10 గంటలకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై తనికెళ్ల పోలీసు స్టేషన్‌లో భారత శిక్షాస్మృతిలోని 323, 342 విభాగాల క్రింద నేరం నెం. 4/87 గా కేసు రిజిస్టరు చేశారు. ఈ కేసులో నిందితులను 8-4-1987 తేదీన అరెస్టు చేసి జ్యూడిషియల్ కస్టడీకి పంపారు.

1987 లోని సి.ఆర్. నెం. 18 లో నిందితులయిన వారు తనికెళ్ల గ్రామంలోని సి.పి.ఐ. పార్టీ కార్యాలయంలో దాకున్నట్లు సమాచారం అందినమీదట, పోలీసులు ఆ కార్యాలయానికి వెళ్లి వెదకిన విషయం వాస్తవం. కాని వెదకినపుడు ఎవరూ దొరకలేదు. చట్ట ప్రకారం వెదకడం జరిగింది. ఆ విషయాన్ని కోర్టుకు తెలియజేయడమయింది.

ప్రస్తుతం ఆ గ్రామంలో పరిస్థితి ప్రశాంతంగా ఉంది. పై సంఘటన తరువాత ఏ సంఘటన జరగలేదు.

1-4-1987 తేదీన ఉదయం సుమారు 9 గంటలకు పోలీసులు గ్రామస్థులపై విచక్షణారహితంగా లాఠీచార్జి చేసినట్లు వచ్చిన ఆరోపణ నిజం కాదు.

(శ్రీ మహమ్మద్ రజాబ్ అలి :—అధ్యక్షా, గుంటూరు జిల్లాలో జరిగినది ఒకరకంగా వుంది; యిక్కడ జరిగినది ఇంకొకరకంగా వుంది. దానికి కారణం—ఖమ్మం జిల్లాలో కాంబినేషన్ ఒకటి, గుంటూరు జిల్లాలో కాంబినేషన్ మరొకటి—యీ కాంబినేషన్ విషయం తమకు తెలిసినదే, నేను దానిని ప్రస్తుతం ప్రస్తావించవలసిన అవసరం లేదు. ఖమ్మం జిల్లాలో కాంబినేషన్ ఎవరెవరికి వుందో మీకు తెలుసు, నా నోటితో చెప్పవలసిన అవసరం లేదు. ఖమ్మం డివిజను డి.యస్.పి. గారు వచ్చిన తరువాత కొంచెం ప్రశాంతంగా వుంటుందనుకున్నాం కాని, ఎన్నికలు ముందునుంచి, ఎన్నికలు అయిన తరువాత, ఎన్నికల సమయంలో కూడ ఆయన చూపించిన పక్షపాత వైఖరి చెప్పనక్కరలేదు. తనికెళ్ల లాఠీచార్జి సంఘటనే వుంది. అక్కడ డి.యస్.పి. గారు, సి.ఐ. గారు—ఆయన అక్కడ సంది అంటే నంది, పంది అంటే పంది. ఈ రెండు మండలాలు మా పార్టీ గెలుచుకోవడం జరిగింది. అక్కడ పోలీసు యంత్రాంగాన్ని పూర్తిగా పూర్తిగా పూర్తిగా వుపయోగించుకున్నారు. దానికి డి.యస్.పి. బాగా వుపయోగపడుతున్నాడు. ఆయన అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నాడు. ఆయన చేస్తున్న హేస్టీ కార్యక్రమాలు చెప్పాలంటే చాలా చెప్పవచ్చు. ఇది, నేను యింతకుముందు చెప్పినట్లుగా, యీ కాంబినేషన్ బాక్‌గ్రౌండ్‌తో జరుగుతున్నటువంటిది. నేనిప్పుడు, యిక్కడ యీ కాంబినేషన్‌పై యివ్వటికివ్వడే పంచాయతి పెట్టుకుంటే, దానికి మూలమైన ఏ సంఘటన బయటకు రాదు. ఖమ్మం జిల్లాలో కాంబినేషన్ వేరు; గుంటూరు జిల్లాలో

11-20 a.m. కాబినేషన్ వేరు. అందుకు కూడా ఒప్పుకోనడానికి గల కారణమేమిటి? సంవత్సరమైనా దానిమీద యాక్షన్ తీసుకోకపోవడం ఏమిటి? ఆ గ్రామములో వ్యయప్రయాసలకు లోను చేస్తున్నారు. మా కార్యకర్తలకు వన్ వే ట్రాఫిక్ నడుస్తోంది. ఆ గ్రామములో 75 మంది మీద కేసులున్నాయి. డి.ఎస్.పి; సర్కిల్ ఇనస్పెక్టర్ పెట్టినవి. కాంట్రుకలలో హత్య జరిగితే మెడికల్ సర్టిఫికెట్ రాకముందే పత్రికగా గోష్టి జరిపి ఒక పార్టీకి సహాయ పడే విధంగా ఇది హత్య కాదు. ఆత్మహత్య అనే నిర్ణయానికి రావడం ఏ పద్ధతిలో ఏ న్యాయ శాస్త్రం ఒప్పుకొంటుందో తెలియదు. అదే రకంగా కారేటిలో సీతారామిరెడ్డిని కాళ్ళు నరికి వేశారు. ఆయన హెడ్ క్వార్టర్స్ అనుపత్రిలో ఉన్నారు. వారిమీద చర్య తీసుకొనేబదులు 70 మంది మీద కేసు పెట్టారు. రామన్నపేటలో ఎన్నికల ప్రచారములో ఆ కాంబినేషన్‌లో జరిగింది. 9, 10 లారీలలో తీసుకుపోయి మా పార్టీ కార్యకర్తల యిళ్లమీద రాళ్లవర్షం కురిపించారు. రామన్నపేటలో అనేక నష్టాలు జరిగాయి. రిపోర్టు యిచ్చాం. ప్రోపర్ ఎంక్వయిరీ జరగలేదు. 307 సెక్షన్ క్రింద మా కార్యకర్తలు 22 మంది మీద కేసు పెట్టారు. ఆరెంపల్లిలో 18 ఎకరాల మామిడి తోటను నరికివేశారు. 400 మంది పార్టిసిపేట్ చేశారు.

శ్రీ ఎం. రామకృష్ణారావు (ఖమ్మం):—అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలి:—వారిని ఏమైనా అన్నానా అధ్యక్షా, కోడలకు బుద్ధి చెప్పి అత్త వేదో చేసినట్లు వుంది. ఒకరిని ప్రొవోక్ చేయకుండా పొలైట్‌గా చెబుతున్నాను. ఆదున ఎందుకు ఇంటర్ ఫియర్ అవుతారు? మేమిద్దరం ప్రక్క ప్రక్క వుంటాము. వారి పేరు చెప్పలేను. మొన్న తనికెల్ల గ్రామంలో జరిగిన వ్యవహారం చాలా అన్యాయమైనది. 31వ తేదీ నాడు మావారు ఒకరిని తీసుకు పోయి బంధించారు. పోలీసుకు సరియైన రిపోర్టు యిచ్చారు. సబ్ ఇనస్పెక్టరు వదిలిపెట్టారు. మరల శూన్య హస్తాలతో కాంబినేషన్‌లో వున్నారు. చీకటి, పగలు కన్పించుట లేదు.

మిస్టర్ స్పీకర్ :— వెర్మిలేషన్ అండ్ కాంబినేషన్ అనండి.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలి :— అట్లాగే సర్. డి.ఎస్.పి. వచ్చి దారుణంగా వారు చెప్పిన 18 మందిని తన్నారు. వారిమీద ఆ కార్యక్రమం జరిగింది. రామకృష్ణాపురంలో 2 మర్డర్స్ జరిగాయి. 18 మందిని నరికివేశారు. రక్షణ కల్పించండి. అంటే డి.ఎస్.పి., సి.ఐ. మాట్లాడ లేదు. వారి పంటలు సర్వనాశనం కావలసినదే. మరల సమావేశానికి మేము వస్తామా. డి.ఎస్.పి. ఒక ప్లాన్‌లో వున్నాడు. వారి శత్రువులను మట్టుపెట్టడానికి సిద్ధముగా వున్నారు. ఇవాళ నాగేశ్వరరావును, రజాబ్‌అలీని చంపి రండి అంటున్నారు. నేను 5 సార్లు పోటీచేసి 4 సార్లు యిక్కడ వున్నాను కాని అశాంతి శక్తులతో చేతులు కలపడం, అధికార దుర్వినియోగం చేయడం ఎప్పుడూ జరిగి వుండలేదు.

ఎప్పుడైనా కమ్యూనిష్టులము కమ్యూనిష్టు పార్టీగానే వుంటాము. ఏనాడైనా కమ్యూనిష్టే అయి వుంటాము. ఆరకముగా సాగించవలసినదే కాని ఒకరిని ఒకరం చంపుకొనడం కాదు. 5 సంవత్సరాలు జైలులో వుండి సేవ్ చేసుకొన్నాం. డి.ఎస్.పి. మా ప్రాణాల మీద గురిపెట్టి వున్నారు. ఈ విషయం తెలియకపోతే తెలుసుకోవాలి. ఇంతమందిని చంపివేసిన తరువాత ఏమీ కాదు. అన్ని హంగులతో వున్నానని సాహాటంగా చెబుతున్నారు. 307 సెక్షన్ క్రింద 76 మంది కేసులు పెట్టి ఒక ప్రాంతము మీద ఎట్రాసిటీస్ పాయింట్ పెట్ చేయడానికి ప్రయత్నం చేస్తూ అదే మాట వారికి చెబితే ఈ కేసు ఎటా వెలుగులోకి వస్తుంది? వారికి ఏదో కితాబులు యిస్తే మా ప్రాణాలు పోతాయి. ప్రాణాలు తీసుకోవాలంటే ఇంత సాహాటంగా చేసుకోవలసిన అవసరం లేదు. ఎవరి ప్రోటెక్షన్ వారికి వుంది. ఏదైనా చస్తే మంచి చావు చావడానికి వ్యయప్రయాసలు చేస్తూ వుంటారు. అధికార దుర్వినియోగం చేసే అధికారులకు అధికారాలు యిస్తే వారు శాంతిభద్రతలు ఎట్లా కాపాడుతారు? ఎట్లా విచారణ చేస్తారు? ఆ ప్రాంతములో మేము రెండు మండలాలు గెలిచినతరువాత యింత ఈర్ష్యాభావం ఎందుకు వుండాలి? ఆ కార్యక్రమంలో ఎందుకు నిమగ్నులు కావాలి? శాంతిభద్రతలకు భంగము కల్గిస్తున్నారు, మా కార్యకర్తలకు రక్షణ కల్పించాలి. ఒక గ్రామంలో ట్రాక్టర్లను పగులకొట్టారు. ఎన్నికలతరువాత వచ్చిన ఎఫెక్టు అనుకొంటున్నాను. అందులో భాగంగానే జరిగింది. కాసారంలో జరిగింది. 400 ఇళ్ళ మీదపడి మా కార్యకర్తలను కొట్టారు. ట్రాక్టర్ల సర్వనాశనం అయిపోయినవి. ఫస్ట్ ఇన్ఫర్మేషన్ వచ్చింది. మంత్రిగారు సూటిగా సమాధానం యివ్వాలి. అప్పుడే వారు నిష్పక్షపాతంగా వున్నట్లు వుంటుంది. మాకు తమద్వారా రక్షణ కల్పించాలని మనవిచేస్తున్నాను. ఈ రోజు ప్రొటెక్షన్ కి తుపాకులు అడగలేదు. పోలీసును అడగలేదు. మేము అనేక కష్టాలు మూశాం 40 సంవత్సరాలనుంచి పెట్టుబడిదారీ వర్గాలతో డీకొన్నాం. మాకు భయం లేదు. పోలీసులను లెక్క చేయము. అధికార దుర్వినియోగంతో జరుగుతోందని వెలుగులోకి తీసుకు వస్తున్నాను. దీనిని నివారించవలసిన అవసరం వుంది.

శ్రీ జి. మల్లేష్ (అంబర్‌పేట):—రాష్ట్రములో ప్రశాంత వాతావరణంలో మండల ప్రజా పరిషత్తు, జిల్లా ప్రజా పరిషత్తు ఎన్నికలు జరిగాయి, దేశములో ఎక్కడా జరగని పద్ధతిలో యిక్కడ జరిగాయి అని గొరింతలు కొండంతలు చేసి చెప్పుకొంటున్నారు. ప్రజలను రక్షించేవారే భక్షకులుగా మారి గ్రామాలమీద దాడులు సాగిస్తూ వుంటే ఎట్లా? తనికెల్ల గ్రామముమీద జరిగిన ఘటన చూడండి. ఈ దాడులకు బాధ్యులయిన డి.ఎస్.పి. కాని, సి.ఐ. కాని ఆ పోలీసు అధికారుల మీద ఈ ప్రభుత్వం ఎలాంటి చర్య తీసుకొంటుందో చెప్పలేదు. మంత్రి నాగేశ్వరరావుగారు చాలా చాకచక్యముగా చెప్పగలశక్తిగల

వారు. ఒక బాధ్యత వున్న మంత్రిగా పౌరులకు రక్షణ కల్పించే పద్ధతిలో అన్సర్ చేయాలి. ఆ దాడికి బాధ్యులయిన వారి మీద చర్య తీసుకోవాలి.

(శ్రీ) సిహెచ్. విఠల్ రెడ్డి:—సభ్యులు రజబలిగారు వివరంగా చెప్పారు. అక్కడ శాంతిభద్రతలను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. వెంటనే అక్కడి డి.ఎస్.పి. ని, సి.ఐ. ను మార్చవలసివుంది. డి.ఐ.జి. ని పంపి విచారణ జరిపించాలి.

11-30 a. m.

(శ్రీ) వసంత నాగేశ్వరరావు:— ఇక్కడ్నుంచి ఉన్న తాధికారిని పంపి విచారణ చేయిస్తానని చెప్పాను. ఈ కేసు విషయంలో కూడా విచారణ జరిపిస్తానని హామీ ఇస్తున్నాను.

(శ్రీ) మహమ్మద్ రజబలి:—అక్కడ లా అండ్ ఆర్డర్ సమస్యవుంది.

మిస్టర్ స్పీకర్:—సభ్యునికి ఏమి ప్రొటెక్షన్ ఇస్తారు?

(శ్రీ) వసంత నాగేశ్వరరావు:—పరిశీలిస్తాను.

మిస్టర్ స్పీకర్:—ఒక సభ్యునికి ప్రొటెక్షన్ ఇవ్వటానికి పరిశీలించడం ఏమిటి?

(శ్రీ) వసంత నాగేశ్వరరావు:—రజబలి గారు నాకు మిత్రులు. వారితో మాట్లాడతాను.

(శ్రీ) మహమ్మద్ రజబలి:—మిగిలిన విషయాలకు సంబంధించి నేను సంతృప్తి పడుతున్నాను కాని శాంతి భద్రతల విషయంలో పరిస్థితులు క్లయిమాక్స్‌కు పోయే ప్రమాదం వుంది.....

(శ్రీ) వసంత నాగేశ్వరరావు:—నేను ఐ.జి.పి. ని పంపి విచారణ చేయిస్తాను. వెంటనే ఎస్.పి. తో మాట్లాడతాను.

Mr. Speaker:—All the Papers that are included in the Agenda are deemed to have been laid on the table of the House.

PAPERS LAID ON THE TABLE:

re.: Copy of the G.O. annulling the orders of the A.P. Administrative Tribunal.

Copies of the orders issued in G.O.Ms. No. 387, G.A.D. dated 29-6-84 and G.O.Ms. No. 323, G.A.D., dated 11-7-1985 annulling the orders of the A.P. Administrative Tribunal as required under clause (6) of Article 371-D of the Constitution of India.

re: Copy of the G.O. annulling the orders of the A.P. Administrative Tribunal.

Copy of the order issued in G.O. Ms. No. 124, P.R. & R.D. dated 20-3-1986, annulling the orders of the Andhra Pradesh Administrative Tribunal, as required under clause (6) of article 371-D of the Constitution of India.

re : Notification containing amendments to rules under the A.P. Gram Panchayats Act, 1964.

Copies of certain notifications containing amendments to rules issued in G.O.Ms.No. 541, P.R. & R.D., dated 30-10-1986 and G.O. Ms.No. 121, P.R. & R.D., dated 19-2-1987, as required under sub-section (5) of Section 217, of the Andhra Pradesh Gram Panchayats Act, 1964.

re : Notifications issued under the A. P. Panchayat Samithis and Zilla Parishads Act, 1959.

Copies of the Notifications with which certain rules have been made issued in G.O.Ms. No. 623, P.R. & R.D., dated 29-12-1986 and G.O.Ms. No. 624, P.R. & R.D., dated 29-12-1986, as required under sub-section (2) of section 69 of the Andhra Pradesh Panchayats Samithis and Zilla Parishads Act, 1956.

re : Notifications issued under A.P. Mandala Praja Parishads, Zilla Praja Parishads and Zilla Abhivrudhi Sameeksha Mandals Act, 1986.

Notifications with which certain rules have been made, as required under sub-section (2) of section 92 of the Andhra Pradesh Mandala Praja Parishads, Zilla Praja Parishads and Zilla Abhivrudhi Sameeksha Mandals Act, 1986.

1. G.O.Ms. No. 4, P.R. & R.D., dated 3-1-1987.
2. G.O.Ms. No. 45, P.R. & R.D., dated 24-1-1987.
3. G.O.Ms. No. 64, P.R. & R.D., dated 3-2-1987.
4. G.O Ms. No. 70, P.R. & R.D., dated 5-2-1987
5. G.O.Ms. No. 80, P.R. & R.D., dated 10-2-1987.
6. G.O.Ms. No. 130, P.R. & R.D., dated 24-2-1987.
7. G.O.Ms. No. 160, P.R. & R.D., dated 4-3-1987.

re : Annual Accounts and Audit Reports for 1981-82 and 1982-83 of the A.P. Agricultural University.

Copies of the Annual Accounts and Audit Reports for 1981-82 and 1982-83 of the Andhra Pradesh Agricultural University, as required under section 37 of the Andhra Pradesh Agricultural University Act, 1963.

re : Amendments to the A.P. Distillery Rules, 1970

Copy of the amendments issued to the Andhra Pradesh Distillery Rules, 1970 issued in G.O.Ms.No. 1326, Revenue, dated 14-10-1986, as required under sub-section (4) of section 72 of the Andhra Pradesh Excise Act, 1968.

re : Amendment to the A.P. Foreign Liquor and Indian Liquor Rules, 1970.

Amendment to the Andhra Pradesh Foreign Liquor and Indian Liquor Rules, 1970 issued in G.O.Ms. No. 137, Rev. dated 11-2-1987, as required under sub-section (4) of section 72 of the Andhra Pradesh Excise Act, 1968.

Sri D.K. Samarasimha Reddy :—The first two papers laid on the Table of the House pertains to annulment of orders of the A.P. Administrative Tribunal, under Art. 371 (d) of the Constitution. My submission is that the Supreme Court has already struck down and the judgment has come. Why should they annul the orders ? There should be an appeal ; a review petition or mercy petition.

Mr. Speaker :—This has been annulled before the judgement has come. Let them file the mercy petition or the Review petition. They will consider.

Sri D.K. Samarasimha Reddy :— Do they consider, Sir ?

Mr. Speaker :—Why not ? Let them file review or mercy petitions. They will be considered. These are the annulling orders came before the Supreme Court Judgment.

Presentation of the Report of the Committee on Petitions:

Mr. Deputy Speaker:—I beg to present the first "Report of the Committee on Petitions on the Demands of Toddy Tappers Association."

Mr. Speaker :—Report of the Committee on Petitions presented.

Presentation of the Report of the Committee on Privileges:

Mr. Deputy Speaker :—I beg to present the Second "Report of the Committee of Privileges on the case relating to breach of privilege against Circle Inspector and Sub-Inspector of Police, Banaganapalli."

Mr. Speaker:—The Report of the Committee on Privileges presented.

Presentation of the Reports of the Committee on Public Accounts:

Chairman, Committee on Public Accounts Sri Kudupudi Prabhakara Rao.

"I beg to present the *Cyclostyled copies of each of the following Reports of the Committee on Public Accounts, 1986-87".

* 3 Cyclostyled copies of each Report placed on the Table of the Secretary.

The Andhra Pradesh Advocates' Welfare Fund Bill, 1987. (Introduced).

1. First Report (Part. II) on Finance Accounts, Appropriation Accounts and Reports of the Comptroller & Auditor-General of India (Civil and Revenue Receipts) for the year 1979–80 relating to Finance and Planning, General Administration, Industries and Commerce, Medical and Health, Panchayati Raj and Rural Development and Social Welfare Departments;

2. Second Report (Part-II) on Finance Accounts, Appropriation Accounts and Reports of the Comptroller and Auditor-General of India (Civil and Revenue Receipts) for the year 1980-81 relating to Finance and Planning, General Administration, Industries and Commerce, Medical and Health, Panchayati Raj and Rural Development and Social Welfare Departments;

3. Third Report on New Service/New Instrument of Service; and

4. Fourth Report on Action taken by the Government in Finance and Planning, General Administration, Industries and Commerce, Medical and Health and Panchayati Raj and Rural Development Departments on the recommendations of the Public Accounts Committee contained in their earlier Reports (From 4th Report of V.L.A. (1974-75) to 4th Report of VII. L.A. (1983–84).

Mr. Speaker:– The Reports of the Committee on public Accounts were presented.

Government Bills:

The Andhra Pradesh Advocate's Welfare Fund Bill, 1987.

Sri H. B. Narase Goud:—Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Adocate's Welfare Fund Bill, 1987."

Mr. Speaker:– Motion moved.

(Pause)

The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Advocate's Welfare Fund Bill, 1987."

The Motion was adopted and the Bill was introduced.

(Pause)

Mr. Speaker :–The House now stands adjourned for fifteen minutes for Tea.

(The House, then adjourned at 11-38 a.m. for Tea, for fifteen minutes.)

The House Re-assembled At 11-59 a. m.
(Mr. Deputy Speaker in the Chair)

The Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments Bill, 1987 (L. A. Bill No. 36 of 1987).

Minister for Endowments (Sri **N.** Yethiraja Rao) :—Sir, I beg to move that "The Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments Bill, 1987 be taken into consideration."

Mr. Deputy Speaker :—Motion moved.

(శ్రీ) యం. కాగారెడ్డి :—అధ్యక్షా, మొన్న యిదే అసెంబ్లీలో యూనివర్శిటీ బిల్లు వచ్చినప్పుడు దానిని అన్ని పక్షాల వారు కూడ సెలక్టు కమిటీకి రెఫర్ చేయమని ఏకాభిప్రాయముతో ప్రభుత్వాన్ని కోరడం జరిగింది, సలహా యివ్వడం జరిగింది. కాని ప్రభుత్వం తాను పట్టిన కుందేలుకు మూడే కాళ్లు అనే పద్ధతిలో సెలక్టు కమిటీకి రెఫర్ చేయకుండా ప్రతిపక్షాలు లేకున్నా బిల్లును పాసు చేసుకోవడం జరిగింది. అది మంచి సాంప్రదాయం అనను. ఈ రోజు మూవ్ చేసిన బిల్లు కూడ ఫార్ రీచింగ్ రిజల్ట్సు తెచ్చే బిల్లుగావుంది. దీనిలో వున్న ఎన్నో క్లాజులను డీటేల్డుగా చర్చించి అమెండుమెంట్సు తీసుకురావలసిన అవసరం ఎంతైనా వుంది. ఉదాహరణకు చెప్పాలంటే క్లాజు 76 లో వున్నది చూస్తే — ఇనాం ఎబాలిషన్ యాక్టు ఆంధ్రలో గాని యిక్కడగాని 76 లో వచ్చిన తరువాత కొంతమంది ప్రొటెక్టెడ్ టెనంట్సుగా వచ్చారు. కొంతమంది అమ్ముకున్నారు. పట్టాలు అయిపోయినవి. అవి అన్ని Deemed to have been not taken place. అంటే వేలాది మంది అటువంటి రైతుల గతి ఏమి కావాలి ? పూర్ కల్టివేటరుకు ఎక్కడ ఎఫెక్టు అవుతుందంటే పూర్ అనే డిఫినేషన్ ఏముందో చెప్పలేదు. గత 80 సంవత్సరాలుగా పొసెషనులో వుంటే తగాదాలు, లిటిగేషనుకు అవకాశం యిచ్చే బిల్లును తెస్తున్నప్పుడు ప్రభుత్వానికి మా సలహా ఏమంటే దీనిని సెలక్టు కమిటీకి రెఫరు చేయండి. కొద్ది రోజులు యిది ఆలస్యం అయితే ప్రభుత్వంమై నటువంటి నష్టం గాని, పరిమాదం గాని వచ్చేది ఏమీలేదు. కాబట్టి దీనిని డిటేల్డుగా చర్చించి సభ్యులందరి ఒపీనియన్ తీసుకోవడమేగాకుండా ఎక్స్‌పెర్టుగా వుండేవారి ఒపీనియన్ కూడ తీసుకోవాలంటే దీనిని సెలక్టు కమిటీకి రెఫర్ చేస్తేనే అవకాశము వుంటుంది. కాబట్టి సెలక్టు కమిటీకి రెఫర్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

12-00 noon (శ్రీ) ఎన్. రాఘవరెడ్డి :—అధ్యక్షా, నేను కూడ మా పార్టీ తరపున దీనిని సెలక్టు కమిటీకి పంపించాలని కోరుతున్నాను. ఇంత పెద్ద బిల్లు, కనీసం డెమొ

కరెక్టుగా వుండడానికి బిల్లుకు కూడ స్క్రైంథ్ రావడానికి, లీగల్‌గా ఏ పొరపాటు రాకుండా చూచుకోడానికి, అందరి అనుభవాలను క్రోడీకరించుకోడానికి దీనిని సెలక్టు కమిటీకి పంపించాం. సెలక్టు కమిటీకి పంపించి చర్చించడం వల్ల, ప్రభుత్వానికి లాభం కాని నష్టమేమి కాదు అందువల్ల సెలక్టు కమిటీకి పంపించాలని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :—అధ్యక్షా, చల్లా కొండయ్యగారు యిచ్చిన సలహాలు తీసుకొని యీ బిల్లును రూపొందించడం జరిగింది. ఇందులో 160 క్లాజులను సమకూర్చారు. చల్లా కొండయ్యగారు సూచించిన ప్రకారము ఆ సూచనలను సవరించి యీ బిల్లును రూపొందించామని మంత్రిగారు అన్నారు. కాని దానికి సంబంధించిన కంపేరిటివ్ స్టేటుమెంటును పెట్ట లేదు. ఒరిజినల్ యాక్టులోని చాలా సెక్షన్లను రీప్లేస్ చేశారు. కనీసం చల్లా కొండయ్యగారి సూచనలను ఏ మేరకు మాడిఫై చేశారనేది సభ్యులకు అందించాలి. అవి అందించనంతవరకు సభ్యులు చర్చలో పాల్గొనడం కష్టం అవుతుంది. ఈ బిల్లులో 160 క్లాజులు పెట్టి డిస్కషన్‌కు 160 గంటలు అయినా ప్రొవైడ్ చేయడం లేదు. ఆరు నెలలు తీసుకొని యీ బిల్లును ప్రిపేరు చేశారు. ఆరు రోజులు అయినా చర్చించడానికి సైము యిస్తే బాగుంటుంది. సమూలంగా హిందూ దర్మాదాయ చట్టాన్ని మారుస్తున్నారు. కూలంకషంగా చర్చించి చేస్తేనే బాగుంటుంది. కాబట్టి దీనిని సెలక్టు కమిటీకి పంపించడం ఎంతైనా అవసరము. సెలక్టు కమిటీకి పంపించిన తరువాత ఎంతో మంది మఠాధిపతులను పిలిచి వారి అభిప్రాయాలను తీసుకోవలసిన అవసరం వుంది నాలుగు వేల క్వశ్చనీర్స్ పంపించారు, కేవలం 452 జవాబులు వచ్చినవి, సంపూర్ణ అవగాహన రాలేదు. పీఠాధిపతులు, మఠాధిపతులు అలాగే ఇతర హిందూ మతానికి సంబంధించిన వ్యక్తులు తమ అమూల్యమైన సందేశాలు యివ్వలేకపోయారు. ఏ విధంగా అయినా శాసన సభలో సమయం తక్కువ గాబట్టి సెలక్టు కమిటీకి పంపించాలి. చల్లా కొండయ్యగారికి ఎన్నో ఉత్తరాలు వచ్చినవి, మాకు కొన్ని రోజుల సమయం యివ్వండి అని చల్లా కొండయ్యగారు రిపోర్టు యిచ్చారు మా అభిప్రాయాలు చెబుతాము అన్నప్పటికీ సమయం యివ్వకుండా అని చెప్పి కూడ ఉత్తరాలు వచ్చినవి. 4000 క్వశ్చనీర్స్ పంపితే కేవలం 452 జవాబులు వచ్చాయి. ఇందులో అతి ప్రధానమైనటువంటి విషయం ఒకటి ఉంది. ఈనాడు ఆంధ్ర ప్రదేశ్‌లో ఉన్నటువంటి చాలా మంది మఠాధిపతులు, పీఠాధిపతులు రిచెన్ రిపోర్టులు ఇచ్చారని, అవి చల్లా కొండయ్యగారి రిపోర్టులో సూచించడం జరిగింది. కాని ఆ మఠాధిపతులు, పీఠాధిపతులు—మేము ఏమీ రిచెన్ రిపోర్టులు ఇవ్వలేదని స్పష్టంగా చెబుతున్నప్పటికీ మీరు ఎటువంటి సమాధానం చెప్పకుండా దీనిని అసెంబ్లీలో ప్రవేశ పెట్టి చర్చించమనడం బాగుండలేదు. ఆ కొండయ్యగారి రిపోర్టు చల్ల లేని కుండగా మారిపోయింది. ఆగమ శాస్త్రం గురించి, పూజావిధానాల గురించి అబ్జక్షన్స్‌లో చెప్పాడు. అందుకు దీనిని సెలక్టు కమిటీకి పంపిస్తే ఆగమ శాస్త్ర పండితులను, 12-05 p. m.

పూజారులను పిలిపించి మాట్లాడే అవకాశం ఉంటుంది. కనుక దీనిని సెలక్టు కమిటికి పంపించాలని కోరుతున్నాను.

(శ్రీ మహమ్మద్ రజబలి :— ఈ ఎండోమెంట్సు బిల్లును త్వరగా పాస్ చేసుకోవాలనే ఆతృత ప్రభుత్వానికి ఉండడం ఏ మాత్రం న్యాయం కాదు. పరిధానంగా మౌలికమైన మార్పులు, వారసత్వ హక్కుల రద్దు వచ్చేప్పుడు అందరూ కలసి చర్చించడం మంచిది. ఇందులో చాలా భూములు కూడా ఉన్నాయి. ఆ భూములు వేదలకు ఇస్తామని నిర్వచనం చేసారు. వేదలు అంటే ఎవరు? ఆ వేదలను ఎట్లాగ ఐడెంటిఫై చేయాలి అనే అంశాలన్నీ మనం ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. మొన్న అన్ని పార్టీలవారు వాకవుట్ చేసినప్పుడు ఏకపక్షంగా మీరు యూనివర్సిటిల బిల్లును పాస్ చేసుకున్నారు. అది మీరు ఏకపక్షంగా చేసుకున్నా అది అందరూ మోయవలసి ఉంటుంది. ఆవిధంగా చేయకుండా మేము చెప్పే విషయాలను మీరు గమనంలోకి తీసుకొని సెలక్టు కమిటికి పంపించండి. ఇప్పుడే ఇది అయిపోవాలి లేకపోతే ప్రళయం పడుతుందనే ఆలోచన మనకు లేదు కనుక దీనిని సెలక్టు కమిటికి రిఫర్ చేయడానికి అంగీకరించాలని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

(శ్రీ వి. రాంభూపాల్ చౌదరి :— అధ్యక్షా, మా నాయకుడు శ్రీ జాగా రెడ్డిగారు చెప్పినట్లు దీనిని సెలక్టు కమిటీకి పంపించవలసిన అవసరం ఎంతైనా ఉంది. 1966లో ఒక కాంప్రిహెన్సివ్ బిల్లు తీసుకొని వచ్చినపుడు దానిని సెలక్టు కమిటీకి రిఫర్ చేయడం, అప్పుడు దాదాపుగా 80 సిటింగ్సు కూర్చొని వారు చేసిన సూచనల మేరకు అప్పుడు బిల్లు చేయడం జరిగింది. ముఖ్యంగా హిందూ మతానికి సంబంధించిన బిల్లు కనుక, సెంటిమెంట్సుకు సంబంధించిన బిల్లు కనుక దీనిని ఇప్పుడు సెలక్టు కమిటీకి పంపించవలసిన అవసరం ఎంతైనా ఉందని మనవి చేస్తున్నాను.

(శ్రీ ఎ. ధర్మారావు :— అధ్యక్షా, ముఖ్యంగా హిందూ మతానికి సంబంధించిన బిల్లు. అర్చకులకు, దేవాలయ భూములపై ఆధారపడిన వ్యవసాయదారులకు సంబంధించిన బిల్లు ఇది. మనకు మేజర్ చట్టాలు ఉన్నాయి. ఇది గతంలో ఉన్నటువంటి హిందూ రెలిజియస్ అండ్ చారిటబుల్ ఎండోమెంట్సు యాక్టును రిపీల్ చేస్తున్నది, తిరుపతి దేవస్థానం చట్టాన్ని రిపీల్ చేస్తున్నది. ఈ రెండింటిని రిపీల్ చేసే కొత్త చట్టాన్ని ఒకటి, రెండు రోజులలో పాస్ చేయడం అంటే చాలా కష్టమైన విషయం. చల్లా కొండయ్యగారు తమ రిపోర్టుకు రెండు సంవత్సరాల వ్యవధి తీసుకున్నారు. తరువాత ప్రభుత్వం పరిశీలనకు ఒక సంవత్సరం తీసుకున్నది. అటువంటి దానిని ఒకటి, రెండు రోజులలో పాస్ చేయడం మంచిది కాదు. ఈ విధంగా పాస్ చేయమంటే ఈ చట్టానికి న్యాయం చేయలేము. కనుక తప్పకుండా దీనిని సెలక్టు కమిటీకి పంపించి దాని ఓపినియన్ తీసుకున్న తరువాత చర్చించి పాస్ చేస్తే బాగుంటుందని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎమ్. ఓంకార్ :— అధ్యక్షా, అర్చకుల, పూజారుల వారసత్వాన్ని రద్దు చేస్తూ భూమి లేని పేదలకు కొంత పరిమితంగా భూమి యిచ్చే అవకాశం కల్పిస్తూ మొత్తం అడ్మినిస్ట్రేషనును రెగ్యులరైజు చేసే పద్ధతులలో బిల్లు తీసుకొని వచ్చారు. పాత చానికన్నా ఇది కొత్త కాన్సెప్టు. దీనిని అభ్యుదయ శ్రేణులు బలపరచవలసినదే. కాని అదే సమయంలో దీనిలో సరైన న్యాయం పేదలకు జరగాలని అంటే సరైన సవరణలు చేయవలసిన అవసరం ఉంది. అటువంటి తీవ్రమైన పరిణామాలను దృష్టిలో ఉంచుకోవాలి. హిందూమత భావాలకు లోనుకాకుండా చూసుకోవలసిన అవసరం ఉంది. ఒకటి, రెండు మాసాల సైము లిమిట్ పెట్టి దీనిని సెలక్టు కమిటీకి పంపించి అచ్చటనుంచి వచ్చిన తరువాత వచ్చే సెషనులో పెట్టి చర్చించి పాస్ చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. మొన్న యూనివర్సిటీల బిల్లు మీద ప్రతిపక్షాల వారందరూ వాకవుట్ చేసిన తరువాత అధికార పార్టీవారు దానిని పాస్ చేసుకున్నట్లు దీనిని కూడా పాస్ చేసుకుంటే వచ్చే ప్రయోజనం ఏమీ లేదు. కనుక దీనిని సెలక్టు కమిటీకి పంపించాలని మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :— అధ్యక్షా, ఈబిల్లు చాలా మౌలికమైన సమస్యల పరిష్కారం కోసం ఉద్దేశించబడిందనడంలో సందేహంలేదు. ఆ సమస్యల లోతుపాతులు, దానివల్ల ప్రభావితమయ్యే కోట్లాది ప్రజలయొక్క సెంటిమెంట్స్ అన్నీ దృష్టిలో ఉంచుకొని చేయడం జరిగిందనడం లేదు. చల్లా కొండయ్య కమిషన్ ఏర్పాటు చేశారు. వారు సుదీర్ఘంగా చర్చించారు, చాలా ఎవిడెన్సు సేకరించారు. వారు కొన్ని నిర్ణయాలకు వచ్చారు. వాటిని చాలావరకు ప్రభుత్వం అంగీకరించింది. అవన్నీ శాసనసభలో శాసనసభ్యులు పెద్దగా చర్చించారని ప్రజలకు తెలియవలసిన అవసరం ఉంటుంది. దీనిపైన మా అభిప్రాయాలు చెప్పవలసిన అవసరం ఉంది. శాసనసభలో సెలక్టు కమిటీ అనేది చాలా ప్రాధాన్యమైనటువంటిది. దురదృష్టవశాత్తు, సెలక్టు కమిటీ అనగానే తాత్సారం చేయడానికి, కాలయాపన చేయడానికని ఈ ప్రభుత్వంవారు అనుకొంటున్నారు. అది వాస్తవం కాదు. అది సెలక్టు కమిటీలో చర్చించిన తరువాత చాలా విషయాలలో సభ్యులు ఏకాభిప్రాయానికి రావడానికి అవకాశం ఉంది. ఇటీవల చరిత్రలో నూస్తే ఈ బిల్లు సెలక్టు కమిటీకి పోవలసిన అవసరం, ఆవశ్యకత ఎంతైనా ఉందని మనవి చేస్తున్నాను. మొన్న యూనివర్సిటీ బిలు సందర్భంలో ప్రతిపక్షాల వారందరూ వాకవుట్ చేస్తే తరువాత మీరు పాస్ చేసుకున్నారు. ఇప్పుడు మేము వాకవుట్ చేస్తే మీరు పాస్ చేసుకుంటారు, మిమ్ములను అడ్డుపెట్టేవారు లేరు. మనమందరం కలసి ప్రజాతంత్ర పద్ధతులలో చేసుకోవాలి, కనుక ఈ బిల్లును సెలక్టు కమిటీకి రిఫర్ చేస్తే బాగుంటుంది. సెలక్టు కమిటీలో చాలా విషయాలపై ఏకాభిప్రాయానికి రావడానికి అవకాశం ఉండవచ్చు. అప్పుడు మీరు మెజారిటీతో పాస్ చేబుకోవచ్చును. దానిని మీరు తు. చ. తప్పకుండా పాటిస్తే మీ పార్టీకి, మీ ప్రభుత్వానికి, మాకందరికీ

న్యాయం చేసినవారు అవుతారు, మంత్రిగారు దీనిని సెలక్టు కమిటీకి పంపించే విధంగా నిర్ణయానికి రావాలని కోరుతున్నాను.

12-15 p.m. శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :—అధ్యక్షా, మనం మాటిమాటికి సెక్యులర్ అనే పేరు వాడుకుంటూ ఒక మతానికి సంబంధించిన బేసిక్ ప్రిన్సిపల్స్‌ను మొత్తం నేలమట్టం చేయాలనే ఆలోచన ఈ ప్రభుత్వానికి ఉన్నట్లు అనిపిస్తున్నది. కాబట్టి ఆ రకమైన చెడ్డ పేరు రాకుండా-ఈ సభలో మేము ఉండి పాస్ చేసిన దానికి మేము పార్టీ కాకుండా-మీరు అంతా కూడా, అందులో మంచి ఉంటా, తప్పుల తడకలు ఉన్నాయా అనేది పరిశీలించడానికి, సెలక్ట్ కమిటీలో కూర్చుని చర్చించుకుంటే-ఎకార్డింగ్ టు డిజేబిల్ చర్చించుకుంటే-మంత్రి చెపుతూ ఉంటారు, ప్రముఖ ఆఫీసర్లు చెపుతూ ఉంటారు, కనుక ఎక్స్‌పర్ట్ ది బెటర్ బిల్ బాగా చర్చించడానికి పరిశీలించడానికి అవకాశం ఉంటుంది. మతానికి వ్యతిరేకంగా ఉన్నటువంటి వారు, ముఖ్యంగా ఈ మతానికి వ్యతిరేకంగా ఉన్నటువంటి వారు ఈ సభలో ఉన్నారు, మత విశ్వాసాలు నేలమట్టం చేస్తే సంతోషంగా చప్పట్లు కొట్టి పాస్ చేసే వారు ఉన్నారు. కొన్ని వేల సంవత్సరాల నుంచి వస్తున్న మత విశ్వాసాలకు హాని కలిగించి అవకాశం ఇతరులకు కల్పించకుండా, ఇక్కడ ఉన్న ఒక మతానికి సంబంధించిన వారి యొక్క ఆచరణ, సిద్ధాంతాలకు అగౌరవం రాకెత్తించకుండా, మీరు సెలక్టు కమిటీకి పంపించి, అక్కడ కూలంకషంగా చర్చించిన తరువాత బిల్లును మళ్లీ అసెంబ్లీకి తీసుకు వస్తే బాగుంటుంది. కానీ ఆదరాబాదరాగా బిల్లును పాస్ చేసినట్లయితే దీని రిపర్కషన్స్ చాలా ఉంటాయి. బయట ఒక పబ్లిక్‌వ్యూవర్ సెక్షన్ ఆఫ్ పీపుల్‌ను ప్రభావితం చేసిన వారవుతారు. దీనిలో ఏమన్నా చెడు ఉంటే, దానిని సాల్వ్ చేయాలంటే, ముందు సెలక్టు కమిటీకి పంపించి, తరువాత పాస్ చేసుకోవచ్చు.

శ్రీ సి. నర్సిరెడ్డి :—అధ్యక్షా, ఈ ఎండోమెంట్స్ బిల్లు చాలా పెద్ద కట్ట ఇచ్చారు-రెండు మూడు రోజులే అయింది ఇచ్చి. తెలుగు దేశం ప్రభుత్వం వచ్చాక ఈ హౌసులో ఉండే సువిధానాలను ఉపయోగించుకోలేక పోతున్నారు. తెలుగు దేశం ప్రభుత్వం వచ్చి నాలుగు సంవత్సరాలైనా ఒక్క బిల్లు కూడా సెలక్టు కమిటీకి రిఫర్ చేయలేదు. సెలక్టు కమిటీకి పంపకపోతే ఇక్కడ సమయం సరిపోదు, తుణ్ణంగా చర్చించడానికి వీలు ఉండదు. మన రాష్ట్రంలో పరిస్థితులు, ఇతర రాష్ట్రాలలో ఉన్న పరిస్థితులు కంపేర్ చేసి, సెలక్టు కమిటీ ఒక నిర్దుష్టమైన నిర్ణయం తీసుకోడానికి వీలుంటుంది. అక్కడ పార్టీలు మరచిపోయి న్యాయమైన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంటుంది. తెలుగు దేశం ప్రభుత్వానికి అక్కడ ఏమన్నా జరుగుతుందేమోనని భయం ఉందా? అక్కడ కూడా వారికే మెజారిటీ ఉంటుంది ఎందుకు సెలక్టు కమిటీకి పంపడానికి భయపడుతున్నారు? ఈ బిల్లు అంతా అధికారులు రచించిన బిల్లు—వారు తు.చ. తప్పకుండా ఇక్కడికి తీసుకువచ్చి పాస్ చేసుకుంటారు-అది ప్రజాస్వామ్యంలో సరైంది కాదు. ప్రజాస్వామ్యంలో ఒక్కొక్క శాసనసభ్యుడు తుణ్ణంగా పరిశీలించి, నిర్ణయం తీసుకునే అధికారం

ఉండాలి. కానీ అధికారులు పెట్టే బిల్లు పాస్ చేసుకోడం చెడ్డ పేరు తెచ్చిపెడుతుంది. మొన్న కూడా ప్రతిపక్షాల్లో ఉన్న అందరూ వాకౌట్ చేసినప్పుడు, మెజారిటీ ఉందని పాస్ చేసుకుంటే న్యాయం కాదు-అది ప్రజాస్వామ్యంలో అనుసరించవలసిన పద్ధతి కాదు-అది అప్రజాస్వామ్య విధానం-అది నిరంకుశత్వానికి దారితీస్తుంది. ప్రజాస్వామ్యంలో ప్రజా ప్రతినిధుల అభిప్రాయాలు పూర్తిగా తెలుసుకున్న తరువాతనే పాస్ చేస్తే బాగుంటుంది. అందువల్ల సెలక్టు కమిటీ వేసి, సెలక్టు కమిటీకి ఈ బిల్లును రిఫర్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. యతిరాజారావు :-అధ్యక్షా, ఈ బిల్లు సెలక్టు కమిటీకి పంపాలని ప్రతిపక్షాల వారు ఇతరులు కోరడం జరిగింది. ఈ సందర్భంలో నేను మనవి చేస్తున్నది ఏమంటే-చల్లా కాండయ్య కమిటీని 30-4-1984న ఏర్పాటు చేయడం జరిగింది. 20-4-1985న రికాని స్టిట్యూట్ చేయడం జరిగింది. కమిటీ వారు 28-2-1986 నాటికి రిపోర్టు తయారు చేసి, 7-8-1986న ముఖ్యమంత్రిగారికి సమర్పించడం జరిగింది. ఆ తరువాత 16-4-1986న క్యాబినెట్ చర్చించి, దానిలో ఉండే సమస్యలన్నీ పరిశీలించడానికి ఒక క్యాబినెట్ సబ్ కమిటి కూడా వేయడం జరిగింది. ఆ సబ్ కమిటీలో నాతో బాటు అయిదుగు సభ్యులు ఉన్నారు. ఈ సబ్ కమిటీ వేస్తే-వారు ఈ రిపోర్టును ప్రజాభిప్రాయానికి పెట్టడం జరిగింది. 30-9-86 వరకు ప్రజాభిప్రాయం కోసం పెట్టడం జరిగింది. ఈనాడ పత్రికలో ఘంటారావం అనే శీర్షిక పెట్టి-దీని పై ప్రజాభిప్రాయాలను కోరడం జరిగింది. దాని మీద ప్రజలు స్పందించి, తమ అభిప్రాయాలు తెల్పడం జరిగింది. పబ్లిక్ ఒపీనియన్ కోసం-కావాలని వచ్చిన వారికి ఏండోమెంట్సు ఆఫీసు నుంచి రిపోర్టు వివరాలు అందజేయడం జరిగింది. ఈ రిపోర్టు విషయంలో ఎంతమంది సాత్యం ఇచ్చారో, వారందరికి పంపించడం జరిగింది. మున్సిపాలిటీలో ఇన్ఫర్మేషన్ సెంటర్సులో, ఎండోమెంటు ఆఫీసుల్లో పెట్ట, అడిగిన వారి ఎక్నాలెడ్జిమెంట్ తీసుకుని సర్క్యులేట్ చేయమని చెప్పడం జరిగింది. విద్యాసాగర్ రావుగారు చెప్పినట్లు 458 జవాబులు వచ్చిన మాట వాస్తవం.2409 మంది నుంచి స్టేట్ మెంట్స్ రికార్డు చేయడం జరిగింది రెండు సంవత్సరాలు తిరిగి అందరి అభిప్రాయాలు తీసుకుని పొందుపర్చడం జరిగింది. ముఖ్యంగా ప్రతిపక్ష నాయకులు బాగారెడ్డిగారి అభిప్రాయం కూడా ఉంది. కంచి కామకోటి పీఠాధిపతి, శృంగేరి స్వామి, రాఘవేంద్రస్వామి మంత్రాలయ మఠం, శ్రీ ఆర్. ఎన్. మిశ్రా, సుప్రీంకోర్టు జడ్జి, వైద్యలింగం, సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి, జస్టిస్ కైలాసం, జస్టిస్ కొమరయ్య, జస్టిస్ గోపాలరావ్ ఎగ్బోటే, జస్టిస్ సాంబశివరావు, జస్టిస్ శ్రీరాములు, మాజీ ముఖ్యమంత్రులు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, జలగం వెంగళరావుగారు, టి. అంజయ్యగారు, వెంకట్రామ్ గారు, మాజీ దేవాదాయ శాఖామాత్యులు మూర్తిరాజుగారు, రాజేశ్వరరావు గారు, మాజీ మంత్రులు చల్లా సుబ్బారాయుడుగారు, యడ్లపాటి వెంకట్రావు

గారు, రాజకీయ ప్రముఖులు ఎమ్. పి. ప్రొఫెసర్ ఎన్. జి. రంగాగారు, మన సభలో సభ్యులుగా ఉండి ఇప్పుడు ఎమ్. పి. గా ఉన్న శ్రీ జైపాల్ రెడ్డిగారు
12-25 p.m. వీ ందరి నుంచి అభిప్రాయాలు తీసుకోవడం జరిగింది. తర్వాత బాగా ండ్డిగారి విషయం యిప్పుడె మనవిచేసినాను. తర్వాత కమీషనర్స్‌గా ఉన్న పైడి లక్ష్మయ్యగారిని, జి. నారాయణశెట్టిగారు, వాసుదేవరావుగారు, పి. ఎల్. శివ రాం గారు, రాజగోపాలరాజు గారు, వీరందరి అభిప్రాయం తీసుకోవడం జరిగింది. అదే విధంగా రిటైర్ చీఫ్ సెక్రటరీ ఓ పుల్లరెడ్డిగారి, సి. ఎస్. రామ చంద్రన్ ఐ. పి. ఎస్. గారు వీరి అభిప్రాయం కూడా తీసుకోవడం జరిగిందని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. ఆంధ్రసేనారెడ్డి:—వారి అభిప్రాయాలన్నీ సభకు యిస్తారా?

శ్రీ ఎన్. యతిరాజారావు:— అందులోనే ఉన్నాయి. నేను చెప్పిన పేర్లు, వారి అభిప్రాయాలు వాల్యూమ్ 1, 2, 3 దీనిలో పొందుపరచబడినాయి.

శ్రీ పి. రామచంద్రరెడ్డి (నంగా రెడ్డి):— డిప్యూటీ స్పీకర్ గారికి మా విన్నపం యేమిటంటే యిక్కడ తమ దృష్టికి మేము యెదైనా తీసుకువస్తే అక్కడ నుంచి వారు అల్లరి చేయవద్దు. ఈ మధ్య నారాయణరావుగారు కూడా అన్‌యూజీ అయిపోయినారు. ఆ సైడు నుంచి అయన కూడా అల్లరి చేస్తున్నారు. ఈ సైడు నుచి కొన్ని పాయింట్స్ రెయిజ్ చేయడం జరిగింది. దీనికి సమాధానం చెబితే అది సాంప్రదాయం అవుతుంది. అది చెబుతారని అనుకుంటున్నాము అది కూడా వినదలచుకోకపోతే మొన్నటి మాదిరిగా మేము వెళ్లిపోతే మీరు పాస్ చేసుకోవచ్చును. మేము వెళ్ళిపోతే మీకు పర్వాలేదు. కాని డిప్యూటీ స్పీకర్ గారి దృష్టికి, రికార్డు మీద తేవడం అవసరం అని చెబుతున్నాను. మాకు సమాధానం చెప్పవలసింది చీఫ్‌విప్ కాని గౌరవ సభ్యులు కాని కాదు. గౌరవనీయులైన మంత్రులు లేకపోతే అందరు మంత్రులను చెప్పమనండి.

శ్రీ ఎన్. యతిరాజారావు:— గౌరవ సభ్యులు అడిగిన దానికి నేను సమాధానం చెబుతున్నాను. అందరితో, అన్ని సెక్షన్స్‌తో యీ అభిప్రాయ సేకరణ జరిగింది. తర్వాత యీ కమీషను యిచ్చిన రిపోర్టు యేదైతే ఉందో అది బిల్లు రూపకంగా తీసుకు రాకముందు యీ చర్చలు జరగడం, యీ కేబినెట్ కేబినెట్ ఉప సంఘం సమావేశంలో దీనికి అనుసరించే చెప్పడం జరిగింది. దీనిని డీటెయిల్ అయి నేను చెప్పడం లేదు. ఈ పేర్లు యింకా ఉన్నాయి. ఈ విధంగా వారి అభిప్రాయాలు అన్నీ రికార్డు చేయబడినాయి. వాల్యూం-1 లో యేదైతే ఉందో అది యీ హౌస్‌లో సర్క్యులేట్ చేసేందుకు యివ్వడం జరిగింది. ఇంకా యీ సమస్య గురించి చర్చించాలని అనుకున్నప్పుడు దీనికి రెండు రోజులు యేదైతే కేటాయించబడిందో బి. ఏ. సి. లో ముఖ్యమంత్రిగారు దానిని అంగీకరించడం జరిగింది. మీరందరూ కూడా అంగీకరించినారు

ఆ అంగీకారం ప్రకారం 6వ తేదీ తిరిగి 9వ తేదీ రెండు రోజులు యీ బిల్లుపై చర్చించడానికి అవసరమైన అవకాశం యివ్వడం జరిగింది. కనుక దీనిని సెలక్టు కమిటీకి పంపించవలసిన అవసరం లేదు. తర్వాత వీటన్నిటికి డెఫినిషన్స్ చెప్పడం జరిగింది. వీటన్నిటికి ఒక రోజు ముందు మేము, అడ్వకేటు జనరల్‌ను, లా సెక్రటరీని అందరిని కూర్చోబెట్టుకొని ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ యీ బిల్లు వివులంగా యొక్కడా కూడా క్లాజులో పొరపాటు లేకుండా సరిగా ఆలోచించి అన్ని అభిప్రాయాలు తీసుకొని చాలా జాగ్రత్తగా చేయడం జరిగింది. దీనిని సెలక్టు కమిటీకి పంపించవలసిన అవసరం లేదని ప్రభుత్వం భావిస్తున్నది.

శ్రీ ఎం. బాగారెడ్డి :—గౌరవనీయులైన మంత్రిగారు నా పేరు కూడా మెన్షన్ చేయడం జరిగింది. వారు చెప్పిన విషయాలు ఆలోచిస్తే చల్లా కొండయ్యగారు యీ బిల్లుకు ఒకటి, రెండు సంవత్సరములు టైము తీసుకొని యిన్ఫర్మేషన్ గేదర్ చేసినారని చెప్పినారు. అది యీ బిల్లు విషయంలో గేదర్ చేసిన విషయం కాదు. అది వేరే ఉంది. వారు కొన్ని పాయింట్స్ మీద మా కొందరి అభిప్రాయాలు తీసుకోవడం జరిగింది. మంత్రిగారి వాదన యేమిటంటే యిది కేబినెట్‌లో, కేబినెట్ ఉప సంఘంలో వివరంగా డిస్కస్ చేసినామని చెప్పినారు. ఇది మున్సిపాలిటీకో యింకా యొక్కడెక్కడికో పంపించినామని, కేబినెట్ ఉప సంఘం ఫుల్‌గా డిస్కస్ చేసిన తరువాత గౌరవసభ్యులు ఆలోచించవలసిన అవసరం యేమీ ఉందని అర్థం చేసుకుంటున్నాను. మన శాసన సభ రూల్స్‌లో సెలక్టు కమిటీ ఉంది. ఇది చాలా ముఖ్యమైనది. ఫార్ రీచింగ్ సెంటిమెంటల్ యిస్యూస్ కాబట్టి ప్రభుత్వం దీనిని ఫాల్స్ ప్రిస్టేజిగా తీసుకోకుండా దీనిని సెలక్టు కమిటీకి పంపించాలి. ఇందులో ఉన్నటువంటి సెక్షన్స్ కాని సబ్ సెక్షన్స్ కాని ప్రభుత్వానికి హెల్ప్‌ఫుల్‌గా ఉంటాయి. అసంబ్లీలో యేమి చర్చించినా అది యే పార్టీదయినా దీనిని ప్రిస్టేజ్ యిస్యూగా తీసుకొని దీనిని సెలక్టు కమిటీకి పంపించినట్లయితే మేము అక్కడ కూర్చొని యిందులో లోపాలు యేవైతే ఉన్నాయో వాటిని దూరం చేయడానికి అవకాశం ఉంటుంది. ఆ అవకాశాన్ని చేయిజారనివ్వకుండా దీనిని సెలక్టు కమిటీకి రిఫర్ చేయాలని కోరుతున్నాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—మంత్రిగారు చాలా వివరణలు చెప్పినారు. 12-30 p
మంత్రివర్గం సమావేశమయి చర్చించినారు. అది కాదనడంలేదు. ఈ బిల్లును వద్దు అనడం లేదు. ప్రతి బిల్లు సెలక్టు కమిటీకి పంపించకూడదు, ఆదరాబాదరాగా పాస్ చేసుకోవాలనే వర్ధతిని యీ ప్రభుత్వం అనుసరిస్తోంది. అంత తొందరపాటు ఎందుకో అర్థం కావడంలేదు. శాసనసభలో మేము 294 మంది కూర్చుని ఉన్నాము. ఇట్లా కూర్చున్నప్పుడు కనీసం ఒక బిల్లు విషయం పూర్తిగా చర్చించి ఒక అమెండుమెంటు కూడా తీసుకురాలేకపోతున్నాము. సెలక్టు కమిటీ ముందుకు కో ఆపరేటివ్ బిల్లు పోయినప్పుడు ఆ బిల్లులో కొన్ని అమెండ్‌మెంట్స్

మేము తీసుకొని రాగల్గినాము. కాని శాసన సభలో మాత్రం తీసుకురాలేక పోయినాము. ఈ బిల్లును యెవరు సిద్ధం చేసినారో వారు యిక్కడ తెరచాటున ఉంటారు. అది అన్నింటికీ పెద్ద యిబ్బంది. అసలు ఈ బిల్లును తయారు చేయని మంత్రి సమర్థుడు. దీనిని తయారు చేసినవారు తెరచాటున ఉంటారు. దాని కారణాలను చెప్పమని అడిగితే యిబ్బంది వస్తోంది. కనుక సెలక్టు కమిటీలో అందరూ కూర్చుని చర్చించుకోవడం వల్ల చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. అప్పుడు బిల్లు పరిపుష్టం అవుతుంది. ఇక్కడున్న మెజారిటీ సెలక్టు కమిటీలో కూడా ఉంటుంది కనుక మీరు అక్కడ పాస్ చేసుకోవడం అనేది సమస్య కాదు. కాని అందరి అభిప్రాయాలు తీసుకొని ప్రజాస్వామికంగా బిల్లు చేసుకోవడానికి వీలుంటుంది. మేము బయటకు పోయినాము కనుక మీరు పాస్ చేసుకోలేదా అంటే పాస్ చేసుకున్నారు. సంఖ్య రీత్యా మీరు పాస్ చేసుకోవచ్చును. కాని అది నైతికంగా కాదు. మీరు అసలు కాంగ్రేసేతర ప్రభుత్వాన్ని నడుపుతున్నారు. మీ మార్గం ఈ దేశానికి మార్గం అని మీరు చెప్పదలచుకున్న దానిని బట్టి యిక్కడ నడుపుతున్నారు. ఇది ఈ రాష్ట్రంలో చేసేది ప్రతిదీ రేపు "మేము దేశంలో ఇంకా ఇతర రాష్ట్రాలు అధికారంలోకి వచ్చినా కేంద్రంలో అధికారంలోకి వచ్చినా కాని మేము చేసేది యిట్లా అని చెప్పదలచుకున్నాము. ఆ చెప్పదలచుకున్నప్పుడు అవతల ఎవరివరకు దానికన్నా యైనా ఆదర్శంగా ఉండాలి తప్ప యిదివరకు నడిపిన దానికన్నా మాకు ఆదర్శం ఉండవలసిన అవసరం లేదు. మాది యథాతథంగా ఉండాలనే ప్రయాణం యే మాత్రం మంచిది కాదు". అది ప్రజాస్వామ్యానికి మంచిది కాదు. సెలక్టు కమిటీకి పంపడం అంటే బెదురు యెందుకో అర్థం కావడంలేదు. రేపు ప్రొద్దున్న పూజారుల అనువంశిక హక్కులు రద్దు చేయకపోతే ఆపని ఎల్లుండి ముంచుకు వచ్చేది ఏమీ లేదు. ఇప్పుడు అర్జెన్సీ ఏమి ఉన్నదని అడుగుతున్నాను. 10 రోజులలో చేయకపోతే మునిగిపోయేదేమీ లేదు. ఇది అందరికి శాశ్వతంగా ఉండే విధంగా ఒక మంచి పని చేసే ముందు సెలక్టు కమిటీకి నివేదిస్తే యిక్కడ రానటువంటి అంశాలు అక్కడ కొన్ని చర్చకు రావచ్చును. యిక్కడ రానటువంటి అంశాలు మన బుర్రలోకి వచ్చినటువంటి అంశాలు అక్కడ ప్రకటించడానికి అవకాశం ఉంటుంది. దీనిని సెలక్టు కమిటీకి నివేదించడంలో మీరు వెనకాడడంలో గల కారణాలు ఏమిటో ఏ రూపములోను నాకు కన్పించడం లేదు.

12-35 p.m.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:—ఇప్పుడు యిక్కడ చేసిన వర్ణనంగం మంత్రిగారు సెలక్టు కమిటీని వేసి అక్కడ ప్రారంభ ఉపన్యాసముగా చేసి ఉన్నట్లయితే బాగుండేది. సెలక్టు కమిటీకి నివేదించనక్కరలేదు, స్థూలంగా మేధావులతోను, పెద్దలతోను చర్చించడం జరిగింది, సెలక్టు కమిటీ వేయడానికి తాను వ్యతిరేకిస్తూ మాట్లాడడం — చూస్తే యిక సెలెక్టు కమిటీ అక్కరలేదు. శాసనసభలో ప్రజలచే ఎన్నుకోబడిన శాసనసభ్యుల యొక్క ఉద్దేశ్యాలను తెలుసుకునేందుకు చర్చించవలసిన అవసరం లేదు. ఏ విధంగాను వారి వాదన

సరిపోవడం లేదు. ఏదైనా బిల్లు యొక్క అర్జెన్సీ ఉంటే లేకపోతే ఇవాళో రేపో పాసు కాకపోతే యిబ్బందులున్నాయంటే, లేకపోతే కోర్టు జడ్జిమెంటు వచ్చింది పెద్ద ప్రమాదం రాబోతూ ఉంది అని చెబితే కన్సిడరు చేద్దాము, సహాయం చేద్దాము. దీనిని యింకో సెషనులో కూర్చుని పాసు చేసుకోవచ్చు. యిందులో యిబ్బంది లేదు. శాసనసభ్యుల యొక్క అభిప్రాయాలు విని దాని ప్రకారం ముందుకు పోవడం అనేది ప్రజాస్వామ్య సాంప్రదాయం. మీ ధోరణిలో మార్పు లేకపోవడమనేది సరియైనది కాదని దీనిని సెలక్టు కమిటీకి రిఫరు చేయాలని నేను మనవి చేస్తున్నాను.

(శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు.—మీరు చెప్పినటువంటి విషయాలు వ్యతిరేకించడం మా ఉద్దేశ్యం కాదు. దేవస్థానం ఆస్థులు తినిగి తీసుకుని రావడము విషయంలో మేము ఈ బిల్లుకు స్వాగతం పలుకుతున్నాము. బిల్లును వ్యతిరేకిస్తున్నామనే మీ ఆలోచన సరియైనది కాదని మనవి చేస్తున్నాను. శృంగేరి పీఠాధిపతులు, మఠాధిపతులు నిర్ణయాలను యిందాక మంత్రిగారు మెన్షను చేశారు. వారు మేము చెప్పలేదు అని వారు సమావేశాలలో చెప్పడం జరిగింది. దానిని మంత్రిగారు ఖండించనూ లేదు. ఈ బిల్లు విషయంలో దీనిని తేవడానికి (శ్రీ చబ్బా కొండయ్యగారి అధ్యక్షతన ఒక కమిటీ వేసి మీరు దీనిని తయారు చేసినప్పుడు దీని మీద మేధావులు, మఠాధిపతులు, పీఠాధిపతులు వారి వారి అభిప్రాయాలు తెలిసినప్పుడు వారితో మీరు చర్చించి వారు చెప్పిన విషయాలు ఆలోచించి దానికి సవరణలు తెచ్చినప్పుడు — వాటిని సభకు చెప్పకుండా ఈ విధంగా బిల్లును అర్జెన్సీగా తీసుకుని రావడం అనే విషయంలో, మీ పద్ధతిని వ్యతిరేకిస్తున్నాము. యిందులో మతమునకు సంబంధించి, ధార్మిక విషయాలకు సంబంధించిన వ్యవహారాలకు సంబంధించి పార్లమెంటరీ సంతరించుకున్నది. (శ్రీ తిరుపతి రామానుజ జియ్యరు మంత్రిగారికి గురువులు. మంత్రిగారు వారికి శిష్యులు. వారిని అడిగినారు. జియ్యరు స్వామిగారు ఈ చట్టాన్ని తీసుకుని రావాలని వారి శిష్యులు ప్రయత్నించినప్పుడు వారు దీనిని చట్టరూపములో తీసుకుని రావద్దు, లేకపోతే వారు ఉద్యమాన్ని తీసుకుని రావలసి ఉంటుందని చెప్పినప్పుడు — శిష్యునికి, గురువుగారికి మధ్య వైరుధ్యం ఎందుకు వచ్చింది ? మీరు అందరిని పిలవండి. సరియైన అభిప్రాయం ఈ బిల్లు మీద తీసుకుని సభకు సమర్పించండి. ఈ విధంగా చేయడం కూడదని నేను మనవిచేస్తున్నాను.

(Mr. Speaker in the Chair)

(శ్రీ సి. నర్సిరెడ్డి:—అధ్యక్షా, ఈ బిల్లును సెలక్టు కమిటీకి రిఫరు చేయమని కోరడంలో మాకు ఎటువంటి దురుద్దేశం లేదు. ఈ ప్రభుత్వము తప్పులు చేయకూడదనే ఉద్దేశ్యమే కాని వేరే ఉద్దేశ్యం కాదు. ప్రభుత్వము తప్పులు చేయకూడదు. తుణ్ణంగా బిల్లును పరిశీలించి పాసు చేయాలి. ఆ భావంతోనే ఈ బిల్లును సెలక్టు కమిటీకి రిఫరు చేయమని కోరడం జరిగింది. ప్రజాభిప్రాయాన్ని, పెద్దల అభిప్రాయాన్ని, మఠాధిపతుల అభిప్రాయాన్ని సేకరించామని మంత్రిగారు

చెప్పారు. కాబట్టి సెలక్టు కమిటీ అక్కర లేదనే అభిప్రాయంతో, ఒక విధంగా సభను కూడా సరిగా చూడడం లేదని, సభ పట్ల సదభిప్రాయం లేదన్నట్లుగా అనుమానం వస్తున్నది. ఆ అభిప్రాయం అయితే — ముందుగా శాసనసభ యొక్క శాసనసభ్యులకే ఆ అధికారం ఉందనే విషయాన్ని మంత్రిగారు గ్రహించాలని నేను మనవిచేస్తున్నాను. దీనిని సద్వినియోగం చేసే బాధ్యత మా పైన ఉంది. యింత పెద్ద బిల్లును, యింత ముఖ్యమైన బిల్లును పాసు చేయబోతున్నప్పుడు ఈ బిల్లును తుణ్ణంగా, సక్రమంగా అలోచించి సరియైన సమాచారం తీసుకుని ఆలోచించి పాసు చేయవలసిన బాధ్యత శాసనసభ్యులమైన మా పైన ఉందని మనవి చేస్తున్నాను. అది నిజమైన ఆలోచన, సక్రమమైన పద్ధతి అని మనవి చేస్తున్నాను. తమరు యిదివరలో కాంగ్రెసులో ఉన్నారు. యిదివరలో కాంగ్రెసు ప్రభుత్వము కూడా కొన్ని సందర్భాలలో యిటువంటి సందర్భాలు వచ్చినప్పుడు వారు ఒప్పుకునే వారు, తరువాత బిల్లు పాసు చేసుకునే వారు. భవిష్యత్తులో వారిని మంచిగా చేశారని చెప్పుకుంటారని చేశారో మరేమి కారణమో కాని వారు కొన్ని సాంప్రదాయాలను పాటించేవారు. ఆ సంగతి ఇప్పటి మంత్రిగారు అప్పుడు కాంగ్రెసులో ఉన్నవారే కాబట్టి వారికి తెలుసు దీనిని ఇప్పుడు ఆపుచేసి సెలక్టు కమిటీకి రిఫరు చేసే నిర్ణయాన్ని తీసుకుంటే బాగుంటుందని ఆ విషయంలో తుణ్ణంగా ఆలోచించాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ యం. ఓంకార్ :— అధ్యక్షా, యిప్పటివరకు చాలామంది సభ్యులు మాట్లాడినారు. నేను చెప్పిందే చెప్పకుండా— చర్విత చరణం కాకుండా కొన్ని విషయాలు మాట్లాడుతాను. ఒక చట్టాన్ని రూపొందించేటప్పుడు అనేక విధానాలున్నాయి. జస్టిస్ చల్లా కొండయ్యగారితో కమిటీ వేశారు. అదొక విధానం. కేబినెట్ సబ్ కమిటీ దీనిని చర్చించింది. బిల్లును మా ముందు పెట్టారు, అది ఒక విధానం. సెలక్టు కమిటీకి పంపాలనుకోవడం అది ఒక విధానం. ఇది సామాన్య ప్రజానీకానికి ఉపయోగకరంగా వుంటుంది. మత దృష్టితో చూస్తే యిది చాలా ముఖ్యమైన బిల్లు అని; ఎవరి అభిప్రాయం వారిది. శాసనసభలో మనం శాసనసభ్యులము అయినప్పటికి నా వరకు మనవిచేసేది ఏమిటంటే బయట పెద్దల అభిప్రాయాలు, సలహాలు కూడా తీసుకోవాలనేది. సెలక్టు కమిటీకి రిఫరు చేయాలని సభలో మెజారిటీ సభ్యులంటున్నారు. సెలక్ట్ కమిటీ లో కూడా మెంబర్లను ఎన్నుకొనేటప్పుడు అధికారపక్ష సభ్యులనే ఎక్కువగా ఎన్నుకుంటారు. ప్రతిపక్ష సభ్యులు ఎలాగూ తక్కువగానే వుంటారు. కనుక ఎన్నుకొనేటప్పుడు సైం తీసుకొని, ఆలోచించగలిగే సభ్యులనే 294 గురిలో ఎన్నుకొంటారు. కనుక సెలెక్టు కమిటీకి రిఫర్ చేయడంవల్ల వారికేమీ కష్టమేమీ లేదు. దీనిలోపల ఆఫీసర్లుంటారు. న్యాయశాస్త్ర సంబంధమైన సలహాలిచ్చే వారు మిగతా ఎక్స్‌పర్టు కూడా వుంటారు. ఇంకా అవసరమైన అభిప్రాయాలను సేకరించడానికి వీలుంటుంది. ఒకరకంగా చెప్పాలంటే శాసన సభలో

12-45 p.m.

పెట్టడానికి అది విచారకర. అటువంటి దశ రాకుండా అయితేనే, మనకిక్కడ చర్చించడానికి సౌకర్యం ఏర్పడుతుంది. సెలక్ట్ కమిటీకి పంపవలసిన అంశమనేది కీలకమైనది. ఎందుకంటే అన్ని రాజకీయ అభిప్రాయాలు కలిగినవారు, లౌకిక అభిప్రాయాలు, మతపరమైన అభిప్రాయాలు కలిగినవారు, ఇతర శాస్త్రజ్ఞులు అనుభవజ్ఞులు, వీళ్ళందరూ ఒకచోట కూర్చుని, అక్రాస్ టేబుల్ మీద చర్చించడము వల్ల, చాలావరకు మరింత సమగ్రంగా బిల్లును రూపొందించడానికి వీలవుతుంది. ఇవుడు వెనువెంటనే వారం రోజులలోనే దీన్ని పాస్ చేయకపోతే కొంపలు మునిగిపోయే పరిస్థితి లేదు. కావాలంటే టైం లిమిట్‌ను పొడిగించకుండా, పెట్టడానికి మీకు హక్కుంది. టైం లిమిట్‌ను అతి దగ్గరగా కూడా పెట్టుకోవచ్చు. దీనిని పిస్టేజి ఇస్యూ క్రింద తీసుకోకుండా, సెలెక్టు కమిటీకి రిఫర్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:— అధ్యక్షా, చల్లా కొండయ్యగారి రిపోర్టు వచ్చిన తరువాత, ఆ రిపోర్టును ప్రెజెంట్ చేయకముందే, దానిమీద చాలా పత్రికలలో, ఆర్టికల్ రూపంలో, హిందూ మతానికి సంబంధించినవారివి, లేక సెక్యులర్ మైండెడ్ వారివి, చాలా ఆర్టికల్స్ మేనేజిమెంట్ వారి విషయంలో వచ్చాయి. హిందూ మతానికి సంబంధించిన సంస్థలు చాలా పెద్ద ప్రొపెర్టు చేశాయి, రాబీస్ నడిపారు. కనుక ఈ విషయంపై కాసన్‌గా ముందుకు పోవడం మంచిది. ఇంతవరకు మనము ఏ చట్టాన్ని పాస్ చేసినా, ఇంత ఎక్కువగా ప్రజా దృష్టి రాలేదు. ఇటువంటి యాజిటేషనల్ స్టేట్‌మెంటు రాలేదు. దేశంలో మతానికి సంబంధించిన ఇన్‌స్టిట్యూషన్స్ నుండి, వేరే ఆర్గనైజేషన్స్ నుండి క్రిటిసైజు చేస్తూ పత్రికలలో వచ్చింది. వాటినన్నిటిని చూచి, మరొకసారి సెలెక్టు కమిటీకి పంపడం విషయం పునరాలోచనం చేయడం మంచిది. ఇందులో చాలా కాంప్లికేషన్స్ వున్నాయి. బయట వచ్చిన స్టేట్‌మెంట్సుతో దీన్ని పోల్చి చూచుకున్నాము. చాలా సీరియస్ రిఫర్‌కషన్స్, కాంప్లికేషన్స్ వున్నట్లు కనబడుతున్నది. కనుక దీన్ని సెలెక్టు కమిటికి పంపడం విషయాన్ని ఒప్పుకుంటారని ఆశిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :— సెలెక్టు కమిటీకి ఏ దశలోనయినా పంపవచ్చు. చర్చ ప్రారంభించినా కూడా At any time, this can be referred to the Select Committee. చర్చ అయిపోతే, అపుడు ఒక నిర్ణయానికి రావడం జరుగుతుంది కదా అపుడు అవసరమనుకుంటే సెలెక్టు కమిటీకి పంపవచ్చు. అంతే గాని ఇంట్రొడక్షన్ స్టేజిలోనే... సెలెక్టు కమిటీకి పంపాలన్నా దానిలో ఇంటర్ ఫియర్ కావడం లేదుగాని, చర్చ స్టార్టుచేసిన తరువాత ఎపుడయినా పంపవచ్చు.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:— చర్చించిన తరువాత "చర్చిత చరణం" అవుతుందేమో ?

మిస్టర్ స్పీకర్ :— మీరు ఇవన్ని చదివి వున్నారు. మీరు ఏమి అర్థము చేసుకున్నారో అటువైపు కూడా తెలుసుకోవాలికదా? కనుక మొదట డిస్కషన్ స్టార్టు చేయండి.

(శ్రీ) సిహెచ్. రాజేశ్వరరావు :— మీరట్లా అనుమతిస్తే మరొక దశలో మేము వత్తిడిచేయడానికి, అడగడానికి అధికారం వుందని మనవిచేస్తే సరే.

మిస్టర్ స్పీకర్ :— "ఓ ఎస్"

(శ్రీ) వి. (శ్రీ)రాములు:— క్లాజ్ 76 లో చూడండి. ఎంత డెటరియో రేటింగ్‌గా వుందో? రైతువారి పట్టాలు 80 ఏళ్ల క్రిందట యిచ్చినవి ఇలా చాలా వున్నాయి.

మిస్టర్ స్పీకర్:— అందువల్లనే, సెలెక్టు కమిటీకి పంపవలసిన అవసరము ఏముందో దాన్ని తెలుసుకోవడం కోసం ఇనిషియల్ డిస్కషన్ అవసరం. ముందు ఎవరు ప్రిపేర్ అయివచ్చారో, వాళ్ళను చెప్పనివ్వండి.

(శ్రీ) సిహెచ్. విద్యాసాగరరావు :— బేసికల్లీ, ఆంధ్ర రాష్ట్రములోనే కాదు, భారత దేశములోనే ఈ బిల్లుపై చాలా మంది నుండి వ్యతిరేకంగా — రామచంద్రారెడ్డి గారు చెప్పినట్లుగా — ఆర్టికల్స్ వచ్చాయి. బేసికల్‌గా కాంట్రాడిక్షన్స్ వున్నాయి. అవి స్పష్టంగా తెలుసు. మఠాధిపతులు, పీఠాధిపతులు వారు చెప్పిన విషయాలను సకర్మంగా మీరు చిత్రీకరించారనేది ప్రభుత్వము ఖండించలేదు.

మిస్టర్ స్పీకర్ :— ఆ స్టేజి దాటిపోయింది. యిపుడు మెంబర్సు నుందు వుంది. We are responsible to enact any legislation.

(శ్రీ) సిహెచ్. విద్యాసాగరరావు :— దాన్ని ఆధారము చేసుకొని ఈ బిల్లును తయారు చేశారు. చల్లా కొండయ్యగారు చేసిన సూచనలను కొన్నింటిని మీరు సవరించి, గవర్నమెంటు బిల్లును తీసుకొని వచ్చింది. అసలు కొండయ్యగారి కమిటీనే తప్పని వారు మొత్తుకుంటున్నారు.

మిస్టర్ స్పీకర్ :— చర్చ జరిగిన తరువాతనే దానియొక్క ముఖ్యమైన ఇంపాక్ట్ గాని.....

(శ్రీ) సిహెచ్. విద్యాసాగరరావు :— సమగ్ర చర్చకు అవకాశము యివ్వకుండా, నియంతృత్వ ధోరణిలో మీరు పోతే....

Mr. Speaker :— Ultimately, this House has to discuss the Bill in detail. If there is any necessity, at any stage, this can be referred to the Select Committee. That is my view.

(శ్రీ) డి. కె. సమరసింహారెడ్డి :— ఇది కూడా పార్ట్ ఆఫ్ డిస్కషన్‌గా ఎంచుకొని, తరువాత సెలక్టు కమిటీకి ఏ దశలోనైనా పంపవచ్చని అన్నారు.

మిస్టర్ స్పీకర్ :— అమెండ్‌మెంట్స్ ఓటింగ్ పెట్టినప్పుడు కూడా పంపవచ్చు

Sri D. K. Samarasimha Reddy :—Sir, our experience is otherwise. ఒక బిల్లుపై ఇదే హౌస్‌లో డిస్కస్ చేస్తూ వచ్చాము. అయ్యా ఈ ప్రొవిజన్ వల్ల మీరు పోలీసులకు ఎక్కువ అధికారాలిస్తున్నారు. మొదట వున్నటువంటి యాక్టులో ఇది బేలబుల్‌గా వుండె. ఇవ్వుడు నాన్ బేలబుల్‌గా చేయడంవల్ల ఈ ఇబ్బందులు వస్తాయని చెబితే, "బేలబుల్‌గా వుంటే పోలీసు ఎటాసిటిస్ ఎక్కువగా వుంటాయి, నాన్ బేలబుల్‌గా చేస్తే తక్కువగా వుంటాయని యిదే సభలో చెప్పారు. ఈ విధమైన పద్ధతి అవలంభిస్తే, ఏ స్థాయిలో పడితే ఆ స్థాయిలో పంపడం ఎక్కడ వీలవుతుంది? తమరికి కూడా అనుభవం వుంది. That is the way of their approach. That is the very reason, why we are protesting.

మిస్టర్ స్పీకర్ :— మనము కొన్ని సంస్థలను ప్రొటెక్టు చేసే పరిస్థితిలో లేము కాబట్టి, కొంత స్ట్రింజెంట్ క్లాజులు పెట్టవలసి వుంటుంది. దేవాదాయాలకు సంబంధించిన ఆస్తులను, భూములను ప్రొటెక్టు చేయాలా వద్దా?

Sri D. K. Samarasimha Reddy :— Sir, you see the way which they are adopting in this case. నేను రెఫర్ చేసింది దీన్ని గురించి కాదు. ఇప్పటికే కొండయ్యగారు 2 సంవత్సరాలకు పైగా టైం తీసుకొన్నారు. ఈ ప్రభుత్వము సంవత్సరము పైన 2 మాసాలు తీసుకొన్నది. ఇక 2—3 నెలల టైం తీసుకుంటే కొంపలు మునిగేది ఏముంది?

Mr. Speaker :— First let us take up the discussion.

(శ్రీ) ఎన్. యతిరాజారావు :— మేము చెప్పిన విషయాన్ని గౌరవసభ్యులు సరిగ్గా అర్థము చేసుకొన్నారో లేదో గాని, మరల మనవి చేస్తున్నాము. ఎప్పుడు కూడా సభ్యులను అగౌరవపరచే విధంగా మాట్లాడలేదు. ఈ సభకు అధికారముంది. ఈ సభ ద్వారానే చట్టము అవుతుందని నాకు బాగా తెలుసు. నాకు ఇక్కడుండే 22 సంవత్సరముల ఎక్స్‌పీరియన్స్‌తో చెబుతున్నాను. అందరి అనుమతితోనే ఈ బిల్లును చట్టముగా చేయనచ్చు. నాకు తెలుసు, తిరిగి కోదేది ఏమంటే, దీనిపైన చర్చ జరగాలని, నిర్ణయించినప్పుడు, 6—9 తేదీలలో రెండు రోజులు ప్రత్యేకంగా కేటాయించడం జరిగింది. తిన పూర్తి కాకపోతే, 10వ తేదీన సమావేశము అవడానికి అవకాశము కల్పించుకోవచ్చు. సెలెక్టు కమిటికి పంపవలసిన అవసరము లేదనే అభిప్రాయం లేకుండా, నేరుగా అసెంబ్లీలో పెట్టడం జరగలేదు. బాగా అవగాహన చేసుకోవడం జరిగింది. సభను అగౌరవ

పరచడం గాని, అభిప్రాయాలు వెలిబుచ్చిన సభ్యులకు ఈ విషయం తెలియదని చెప్పడంగాని, ఏమీ లేదు. తమ అభిప్రాయాలను తెలియజేయవచ్చు. అవసరమైన ఏదయినా సవరణను ప్రతిపాదిస్తే, అది ప్రభుత్వానికి ఆమోదయోగ్యమైతే, తప్పనిసరిగా దానిని స్వీకరించడం జరుగుతుంది. ఈ బిల్లును అధికారులే తయారు చేశారు, అనధికారులకు ఈ బిల్లు సంబంధము లేదు, పూరిక సంతకాలు పెట్టారు అని అనటం న్యాయం కాదు. తిరిగి ఈ బిల్లుపైన సుదీర్ఘమైన చర్చ ఉపసంఘము స్థాయిలో మా స్థాయిలో, జరిగింది. మంత్రి మండలి స్థాయిలో 2-3 సార్లు జరిగింది. గౌరవ సభ్యులతో మరొకసారి చర్చలు జరపడం మంచిదని భావించి, సభ్యులు సూచనలు చేస్తే, తప్పనిసరిగా ఎంతవరకు అవసరమో అంతవరకు అంగీకరించడానికి సిద్ధంగా వున్నాము.

(శ్రీ ఎం. భాగారెడ్డి :—మంత్రి గారు తెలిపినట్లుగా మేము మా పార్టీవైపు నుండి ఇన్‌టోటో బిల్లును అప్రోచ్ చేయడం లేదు. ఇందులో కొన్ని లోపాలున్నాయి. వాటిని సరిదిద్దించడానికి ఇది సరియైన సదస్సు కాదు. దీనిని సెలెక్టు కమిటీకి పంపితేనే అక్కడ సరియైన.....

Mr. SPeaker :—It is only recommendatory but this is the forum where we can discuss any bill in detail.

(శ్రీ ఎం. భాగారెడ్డి :—సెలెక్టు కమిటీకి పంపితే తుఱ్ఱుంగా చర్చించడానికి వీలుంటుంది, ప్రభుత్వము కూడా యాక్సెప్ట్ చేస్తుంది. మంత్రిగారు ఇంతసేపు రెండవసారి ఉపన్యాసము చేశారు. 2-3 నెలలలో ప్రపంచము మునిగిపోయేది ఏమీ లేదు. ఇప్పటికే 3 సంవత్సరములకు పైన పైపెండింగులో వుంది. ఈ 2 3 నెలలు ఆగితే, సెలక్టు కమిటీకి పంపితే, వచ్చే ప్రమాదమేదో వస్తే బాగుండేది.
12-55 p.m. సెలెక్టు కమిటీకి పంపిస్తే అక్కడ కావలసిన ఎమెండుమెంటు మనం చేసుకునే అవకాశం ఉంటుంది.

(శ్రీ జి. బుచ్చయ్య చౌదరి :—ఈ వేళ దేవాలయాల పరిస్థితులు ఏ విధంగా ఉన్నది దేవాలయ ఆస్తులు ఏ విధంగా పోతున్నాయి అనే విషయాలమీద అనేక పర్యాయాలు మనం ఈ హౌసులో చర్చలు చేశాము. ఈ చల్లా కొండయ్య కమిటీ రిపోర్టు రావడం ఇది అంతా అవడానికి మూడు సంవత్సరాలు పట్టింది. ఎంతో మందిని గతంలో మంత్రులుగా ఉన్నవారిని ఇతర పెద్దలను సంప్రదించిన తరువాత ఎన్నో వివరాలు తీసుకున్న తరువాత ఈ బిల్లుని తీసుకురావడం జరిగిందని చెప్పారు. కాబట్టి ఈ వేళ దీనిని చర్చించి చర్చల సారాంశాన్ని జేస్ చేసుకుని మనం బిల్లు పాస్ చేసుకోవచ్చు. దీనిని మళ్లీ సెలెక్టు కమిటీకి పంపించి కాల విలంబన చేయడం మంచిది కాదు.

(ఇంటరప్షన్స్)

(శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :—మంత్రివర్యులు సమాధానం చెప్పగలరుకదా.

(శ్రీ ఎ. బుచ్చయ్య చౌదరి :—నా ఉద్దేశం చెబుతున్నాను. ఇది సెలక్టు కమిటీకి పంపించవలసిన అవసరం లేదు. చర్చలలో వారి అభిప్రాయాలు చెప్పే అవకాశం ఉంది. కాబట్టి దీనిని వెంటనే చర్చలకు పెట్టమని కోరుతున్నాను.

Sri A. Dharma Rao :—They are not with open mind. They want somehow to push through the Bill. If the Government is with the view that it can be referred to a Select Committee if it is necessary, now we can go ahead with this Bill. Otherwise, what is the use of discussing this Bill?

Mr. Speaker :—At any stage, this Bill can be referred to a Select Committee. మంత్రివర్యులు ఇది సెలక్టు కమిటీకి ఏంపే అవసరంలేదు అన్నారు. అసలు ఇది రిపోర్టు మీద కొంత మంది పీఠాధిపతులు మఠాధిపతులు అభిప్రాయం ఇచ్చారా లేదా ? సెక్షన్ 61 కి సెక్షన్ 62 కి ఉన్న బేధాభిప్రాయాలను ఇంతకు ముందు విద్యాసాగర రావుగారు చెప్పారు.

(శ్రీ డి. శ్రీపాదరావు (మంథని) :—ఈ సెక్షన్స్ అన్ని డిస్కస్ చేసి అవి కరెక్టు అనే అభిప్రాయం ఆ పెద్దలందరు వెలిబుచ్చలేదు. కాబట్టి దీనిని సెలక్టు కమిటీకి పంపితే డిఫెక్ట్సు ఏమైనా ఉంటే అవి బయట పడతాయి. చల్ల కొండయ్య గారు ఇచ్చిన రిపోర్టు మీద బేధాభిప్రాయాలు ఉన్నాయని పీఠాధిపతులు మఠాధిపతులు చెప్పారు. మీరు చేసిన అభిప్రాయసేకరణలో వారు చెప్పిన అభిప్రాయాలను కూడా చదువుకునే అవకాశం మాకు ఇవ్వండి. 1-00 p.m.

(శ్రీ ఎన్. యతిరాజారావు :—ఇది 1966 వ ఏట్టుకి ఎమెండుమెంటుకాదు. ఎందుకంటే 1979 లో ఇంకో ఏక్టు తీసుకురావడం జరిగింది. తరువాత టి.టి.డి. ఏక్టులో ఉన్న కొన్ని సెక్షన్సు కూడా కలిపి తీసుకువచ్చి దానిని రిపీల్ చేయడం ద్వారా కూడా జరుగుతున్నది. నా సమాధానంలో పీఠాధిపతులు చెప్పినదానికి ఏక్టు గురించి అన్ని నేను చెబుతాను.

మిస్టర్ స్పీకర్ :—అక్కడ ఏమైనా అభ్యంతరకరమైన క్లాజులు ఉంటే డిస్కషన్‌లో చూపించవచ్చు.

(శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :—ఈ ఏక్టు చాలా పెద్దగా ఉంది.

మిస్టర్ స్పీకర్ :—మనం చాల చిన్నగా చర్చిద్దాము.

(శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :—మేము అర్థము చేసుకోలేనటువంటి విషయాలు దీంట్లో కొన్ని ఉన్నాయి. సెలక్టు కమిటీలో అయితే అక్కడ ఆఫీసర్లతో చర్చించవచ్చు. ఎక్కార్డిస్ ది బెటర్స్ చర్చ చేసుకుని సరిగా ఉంది అనుకుంటే పాస్ చేసుకోవచ్చు. సెలెక్టు కమిటీకి ఎప్పుడైనా పంపవచ్చు. కాబట్టి లాస్టు మూమెంటులో పంపాలని ఎక్కడా లేదు. ముందుగా పంపకూడదని ఎక్కడా

లేదు. ఇంత క్రైము దీని మీద వేస్టు చేసే బదులు ముందుగానే సెలెక్టు కమిటీకి పంపితే మంచిది.

మిస్టర్ స్పీకర్:—సెలెక్టు కమిటీకి మంత్రిగారు సిద్ధముగా లేరు. ఇంకా సమయం మించి పోలేదు. మనం చర్చలు ప్రారంభించి తరువాత ఏ స్టేజిలో అయినా మనం పంపించవచ్చు. You have to make out a case by going through the provisions. Unless you go through the provisions you cannot find out the way by just telling something. The Minister is not prepared to send it to the Select Committee. Now you suggest me the solution. If we start discussion, at any stage we can send it to the Select Committee. Let us explore all the possibilities.

Sri D. K. Samarasimha Reddy:—Sir, this Bill is based on Justice Kondaiah's Report. With due respects to Mr. Justice Kondaiah, he has give his opinions and expressed—otherwise with regard to their statements made before him by most of the respected people who have said to have deposed before him. These people can come and depose again before the Select Committee. I am not opposing the Bill.

Mr. Speaker:—Then, again I have to reeall that in 1985 we brought the Hindu Code Bill and lot of opposition was there from the religious institutions and there was also Government of India's interference. Even then, we have passed the bill and it has become an Act. Let us start discussions and we can find out the possibilities. I am not undermining your demand. If every Act would be sent to the Select Committee and then only it would be discussed means, it will not be possible.

1-05 p. m. (శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :—మా వైపునుంచి ఏమైనా ఎమెండుమెంట్సు యిస్తే ఒప్పుకోరు. కాబట్టి యీ సెలెక్టు కమిటీకి యీ దేవాదాయ బిల్లును పంపాలి.

మిస్టర్ స్పీకర్ :—సభ్యుల వాదనను నేను కాదనడం లేదు. కాని డిస్కషన్స్‌లో సభ్యుల అభిప్రాయాలు తెలియవరచవచ్చును కదా?

(శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :—సభలో డిస్కషన్స్‌లో యిది పీగిపోయింది. అంటే ఫాల్స్ ప్రెస్టేజిలో ప్రభుత్వం బాధపడవచ్చును.

మిస్టర్ స్పీకర్ :—పతి యాక్టు చేసేటప్పుడు అట్లా జరుగుతున్నది.

(శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :—ప్రతి యాక్టు చేసేటప్పుడు మేము సెలక్టు కమిటీకి బిల్లును పంపాలని అడగడంలేదు. ఈ సభలో ఒకేరోజు 4, 5 బిల్లులు పాస్ చేయడం జరిగింది. ఇపుడు మాకు ఈ బిల్లును చదవడానికి కూడా క్రైము లేదు.

(శ్రీ ఎన్. యతిరాజారావు :—4వ తేదీ యీ బిల్లు సభలో ప్రవేశపెట్టబడింది. 5, 6, 7, 8 తేదీలు చదువు కోవడానికి సైము ఉంది. 9వ తేదీన నేరుగా దీనిని చర్చకు తీసుకోవచ్చును. ఈ నాలుగురోజుల సైములో వారు చదువుకోవచ్చును.

(శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :—కేంద్ర ప్రభుత్వం నుంచి చట్టాలు చేసినప్పుడు యీ శిరోమణి, గురుద్వారా ప్రబంధక కమిటీవారికి సంబంధించిన ఆస్థిపాస్తుల విషయంలో ఆ మతాధిపతులకు వాటి విషయంలో అధికారం ఉంటుందనేది పెట్టారు. మన రాష్ట్ర ప్రభుత్వానికి కూడా ఒక ప్రాథమిక రిపోర్టు చల్లా కొండయ్యగారు యిచ్చారు. కాని వారు చెప్పినదానికి యిప్పుడు బిల్లులో ఉన్నదానికి తేడా కనబడుతున్నది.

(శ్రీ ఎన్. యతిరాజారావు :—ఇపుడు పంజాబు విషయం సభ్యులు చెబుతున్నారు.

మిస్టర్ స్పీకర్ :—దానికి మంత్రిగారు రిప్లయి యివ్వనక్కరలేదు. మరల వేరే టాపిక్‌లోకి మంత్రిగారు వెడుతున్నారు.

(శ్రీ ఎన్. యతిరాజారావు :—నేను చెప్పదలచుకున్నది ఏమిటంటే గవర్నమెంటు ఆఫ్ ఇండియావారు యీ బిల్లును పాస్ చేయడానికి పర్మిషన్ యిచ్చారు. ఈ విషయం చెప్పకపోతే సభ్యులు అడిగినదానికి సమాధానం యిచ్చినట్లు ఉండదు.

మిస్టర్ స్పీకర్ :—ఈవిషయం మొదలే చెబితే బాగుండేది. ఇపుడు యీ బిల్లుకు కాకతపర్భుత్వం పర్మిషన్ యివ్వడం సంతోషకరమైన విషయం. తమళనాడులో యిటువంటి బిల్లునే పాస్ చేసి 8 సంవత్సరాల క్రితం పంపితే ఆ బిల్లుకు అనుమతి యింతవరకూ లభించలేదు.

(శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :— కేంద్రప్రభుత్వం వారు కూడా బాదాపు ఆమోదించినట్లు మంత్రిగారు చెబుతున్నారు.

(శ్రీ ఎన్. యతిరాజారావు:— ఇపుడు యీ బిల్లుకు సంబంధించి కాంకరెంటు లిస్టులో ఉంది కాబట్టి యిక్కడ లా డిపార్టుమెంటు ద్వారా గవర్నమెంటు ఆఫ్ ఇండియావారికి పంపించడం జరిగింది. దానిమీద వారు పర్మిషన్ యిచ్చారు.

(శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:— కాని పంజాబు విషయంలో గురుద్వారా, శిరోమణి పీఠాలకు సంబంధించిన ఆస్థుల విషయంలో వారు పీఠాధిపతులకు అధికారం యిచ్చారు. ఆ విధంగా యిందులో లేదని చెబుతున్నాను. అందువల్ల సెలక్టు కమిటీకి పంపాలని కోరుతున్నాము.

మిస్టర్ స్పీకర్ :—ఆ విషయాలన్ని చర్చల సమయంలో ఎమెండుమెండ్సు ద్వారా తీసుకోవచ్చును.

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు :—ఆ ప్రొవిజన్ మనకు లేదు.

మిస్టర్ స్పీకర్ :—ఈ సభకు అధికారం లేదని చెప్పడానికి లేదు. మనం అండర్ మైన్ యీ సభను చేయకూడదు. ఎవరి ఎడ్వయిజ్ అక్కర్లేదు. డిస్కషన్స్‌లో మరం ఏమి అయినా మార్పులు కావాలంటే చేసుకోవచ్చును.

శ్రీ సి. నర్సిరెడ్డి :—ఈ బిల్లు కనీసం వారం రోజుల ముందు యీ సభకు యివ్వాలి. దానిని ఓవర్ లుక్ చేయడం జరిగింది. ఇపుడు సెలక్టు కమిటీకి రిఫర్ చేయాలంటే మంత్రిగారు అక్కర్లేదు అంటున్నారు. ఇపుడు ప్రభుత్వానికి సెలక్టు కమిటీకి దీనిని పంపితే ఏమైనా నష్టం వచ్చిందా అనేది మంత్రిగారు చెప్పడం లేదు. ఏమైనా యిబ్బంది ఉంటే యిక్కడ ఆలోచన చేయవచ్చును. ఏదైనా మంత్రిగారు చెప్పేది కన్‌విన్సింగ్ ఉండాలి. మేము ఏమి కోరిన యీ ప్రభుత్వ మేమంటోరే చెప్పడం జరుగుతుంది. కాంగ్రెసు వారికి కలిగిన పరిస్థితి యీ తెలుగుదేశం ప్రభుత్వానికి కలుగకూడదని చెబుతాము. ఇలాంటి బొరపాట్లు చేసే కాంగ్రెసువారు ప్రతిపక్షాలవైపు కూర్చున్నారు. మంత్రిగారు కూడా యీ పక్షమునుంచి అటువైపు వెళ్ళినవారే. మరల వారు యిటువైపు వస్తే యిబ్బంది అవుతుంది. మంత్రిగారు యిటువైపున యిదివరకు ఉన్నవారు కాబట్టి మిత్రునిగా
1-15 p.m. వారిని అడుగుతున్నాము. ఆ బాధతోనే, వీరికి నష్టం కలగకూడదనే ఉద్దేశంతోనే, ఒక మంచి చట్టాన్ని రూపొందించాలనే ఉద్దేశంతో దీనిని సెలక్ట్ కమిటీకి రిఫర్ చేయాలని కోరాను. దీనివల్ల వారికి కలిగే నష్టం ఏమైనా ఉంటే చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను.

Mr. Speaker :—He has said it.

శ్రీ సి. నర్సిరెడ్డి :— సెలక్టు కమిటీకి పంపితే వారికి జరిగే నష్టంగురించి వారు చెప్పలేదు.

మిస్టర్ స్పీకర్ :— నష్టం గురించి కాదు, లాభం ఏమి ఉందనే విషయం గురించి ఆలోచించాలి.

శ్రీ పి. రామచంద్రారెడ్డి :— నేను రివైవల్ ఆఫ్ ప్రొవిజన్ గురించి అడిగాను, దానికి మంత్రిగారు సమాధానం చెపుతారనుకొన్నాను, కాని చెప్పలేదు. నాకు, ఆయనకు చాలా జేడా ఉంది.

మిస్టర్ స్పీకర్ :— ఏదైనా గుడ్ హ్యూమర్‌తో తీసుకోవాలి. దానిని అంతవరకే ఉంచండి. అంతకుమించి పోనివ్వకండి.

శ్రీ యం. కాగారెడ్డి :— ఒక సంతోషకరమైన విషయం ఏమిటంటే ఈ శాఖను నిర్వహిస్తున్న మంత్రి యతిరాజారావుగారు కొత్త సభ్యులు కాదు, తనకు

22 ఏళ్ల అనుభవం ఉంటని వారు చెప్పారు. నాకు వారికంటే కొంత ఎక్కువ గానే, అంటే 31 సంవత్సరాల అనుభవం ఉంది.

(నవ్వులు)

శ్రీ యన్. యతిరాజారావు :— ఐయామ్ నాట్ డిస్‌ప్యూటింగ్.

శ్రీ యం. భాగారెడ్డి :— అయితే గత 22 సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎన్నో బిల్లులు వైలెట్ చేసినప్పుడు వారు పార్టిసిపేట్ చేసారు, చూసారు. ఏ స్టేజ్‌లో అయినా బిల్లును సెలక్టు కమిటీకి పంపించే ప్రొవిజన్ ఉందని తమరు చెప్పారు, ఇది సంతోషకరమైన విషయం. అయితే గౌరవనీయులైన మంత్రిగారు ఒక విషయం చెప్పాలి. వారు ఇటు కూర్చున్నప్పుడు కానీ, లేక అటు కూర్చునప్పుడుగానీ ఎన్నో బిల్స్‌ను ఇనిషియల్ స్టేజ్‌లోనే సెలక్టు కమిటీకి పంపించాము. బిల్లును గురించి డిస్కస్ చేసిన తరువాత సెలక్టు కమిటీకి పంపిన ఉదహరణ ఉందా అని అడుగుతున్నాను. దీనికి కేంద్ర ప్రభుత్వం కూడా అనుమతించింది, ఎక్స్‌పర్టు ఒపీనియన్ తీసుకొన్నాం, పెద్ద పెద్ద నాయకులంతా చల్లా కొండయ్య కమిషన్ రిపోర్టుమీద తమ అభిప్రాయం చెప్పారు, దీనిగురించి కేబినెట్ డిస్కస్ చేసింది. కేబినెట్ సబ్-కమిటీ డిస్కస్ చేసింది కాబట్టి శాసన సభలో సెలక్టు కమిటీ వేయనవసరంలేదనే వాదన డెమొక్రసీకి విరుద్ధం, డెమొక్రసీకి గొడ్డలిపెట్టు. ఈ ప్రభుత్వం సెలక్ట్ కమిటీ అంటే ఎందుకు భయపడుతున్నదో, సెలక్ట్ కమిటీని వేయడం వల్ల కొంత జాప్యం జరిగితే వచ్చే ప్రమాదం ఏమిటో మంత్రిగారు సెలవివ్వాలని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. యతిరాజారావు :—నేను చెప్పవలసిందంతా ఇదివరకే చెప్పడం జరిగింది, కొత్తగా చెప్పేదేమీలేదు. నేను బిల్స్‌ను వైలెట్ చేసానని భాగారెడ్డి గారు అన్నారు. నేను ఏ బిల్లునూ వైలెట్ చేయలేదు. తెలుగుదేశం గుర్తుపై శాసన సభకు ఎన్నుకోబడి ఆ పార్టీలోని మంత్రిగా ఈ బిల్లును వైలెట్ చేయడం జరుగుతోంది. నేను ఇదివరకు ప్రభుత్వంలో భాగస్వామిని కాదు. ఇదివరకు బిల్స్ పెట్టినప్పుడు కేవలం శాసన సభ్యుడిగానే నేను పాల్గొనడం జరిగింది. ఇక పోతే ఈ బిల్లును బాగా చర్చించిన తరువాతే సభ ముందుకు తేవడం జరిగింది. ఈ బిల్లును గురించి ఈరోజు, 9వ తారీఖు, అవసరమనుకొంటే, తమరు అనుమతిస్తే 10వ తారీకున కూడా చర్చించడానికి అవకాశం ఉంది. మార్పులు, చేర్పులు ఎప్పుడైనా చేసుకోవచ్చు కాబట్టి గౌరవ సభ్యులు చర్చకు ఉపక్రమించవలసిందిగా మరొకసారి కోరుతున్నాను.

శ్రీ వి. శ్రీరాములు :— అధ్యక్షా, సభలో ముఖ్యమంత్రిగారు లేరు.

మిస్టర్ స్పీకర్ :— ముఖ్యమంత్రిగారు ప్రెసిడెంటుగారిని రిసీవ్ చేసుకోవడానికి వెళ్ళారు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— దీనిని సెలక్టు కమిటీకి పంపించడంవల్ల వారికి వచ్చే ఇబ్బంది ఏమిటి? దీనిగురించి పత్రికలలో ప్రకటన చేసి చాలా మంది అభిప్రాయాలు తీసుకొన్నామని చెపుతున్నారు. బాగానే ఉంది. ఇది 3 సంవత్సరాలుగా జరుగుతోంది. అట్లాంటప్పుడు మరో 2, 3 నెలలు ఆలస్యమైతే ఇబ్బంది ఏమిటి? సెలక్టు కమిటీకి ఈ బిల్లును పంపి 3 నెలలోగా రిపోర్టు ఇవ్వాలని చెప్పడంలో ఇబ్బంది ఏమిటి? దీనివల్ల ప్రభుత్వానికిగానీ, దేవాలయాల ఆస్థులకు ఇంకేవరికైనగానీ ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా?

మిస్టర్ స్పీకర్ :—వారు అవసరం లేదని అంటున్నారు. ఇప్పుడు పెట్టిన బిల్లు సక్రమంగానే ఉంది, చాలా క్షుణంగా ఆలోచించే ఈ బిల్లును తయారు చేసామని వారు చెప్పడం జరిగింది.

శ్రీ సి. నర్సిరెడ్డి :—చెప్పింది కన్విన్సింగ్ ఉండాలి.

మిస్టర్ స్పీకర్ :— దీనిని వన్‌ఫర్ ఆల్ షట్ డౌన్ చేయకుండా At any stage we can send the Bill to the Select Committee. It is always open to you. This pursuance you can make it at any stage.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :—ఇప్పుడు అవసరం లేదని వారు చెప్పడం సమంజసంగా ఉండదు.

Mr. Speaker :—You have made up your case. But the Minister has not agreed to it. What is it that we can do ?

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— సెలక్టు కమిటీకి పంపించడం వల్ల ఒరిగే నష్టం ఏమిటో మంత్రిగారిని చెప్పమనండి.

Mr. Speaker :—Any further discussion is futile. I have asked the concerned Minister more than once. Every time he said that it is not a stage or it does not require sending it to the Select Committee. మన చర్చల సందర్భంలో ఏ దశలోనైనా ఈ బిల్లును సెలక్టు కమిటీకి పంపించవచ్చు. కాబట్టి మీరు డిస్కషన్‌ను ఇనిసిస్టు చేయండి. దానివల్ల పెద్ద ప్రమాదం లేదు, మునిగిపోయేదేమీ లేదు. You also do not insist upon that. Why do you want to insist ?

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :—సెలక్టు కమిటిని వేయడం వల్ల వచ్చే నష్టం ఏమిటో మంత్రిగారు చెపితే సెలక్టు కమిటీ అవసరం లేదని మేము డిసైడ్ చేయవచ్చుకదా ?

మిస్టర్ స్పీకర్ :—సెలక్టు కమిటీ అవసరం ఏమిటో చర్చలోకిపోతే తెలుస్తుంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :—బిల్లును పాస్ చేయడం ఆలస్యం జరిగితే ఫలానా ఇబ్బంది వస్తుంది, దేవాలయాల భూములు అమ్ముకొంటారు, ఆస్తులు అమ్ముకొంటారు లేక దేవుళ్లనే అమ్ముకొంటారు అని చెప్పవద్దండి. ఇంతకాలం లేని తొందర ఇప్పుడెందుకు ?

Mr. Speaker :—Why do you insist on that ?

శ్రీ వి. రామచంద్రారెడ్డి :—అధ్యక్షా, నాది ఒక సజెషన్. తరువాత దయ. గతంలో ల్యాండ్ సీలింగ్ ఆక్టు, అర్బన్ ల్యాండ్ సీలింగ్ ఆక్టు తెచ్చినప్పుడు స్టేటస్‌కో మెయింటెయిన్ చేసి ప్రాపర్టిస్‌ను సేవ్ చేయడానికిగాను రిస్ట్రిక్షన్ ఆన్ ఎలినేషన్ ఆఫ్ ల్యాండ్ అని సెంపరరీ లా చేసాము. అట్లాగే ఇప్పుడు ఆస్తులకు ప్రమాదం జరిగేట్టు ఉంటే, అమ్ముకొనే ప్రమాదంకానీ, డామేజ్ చేసే ప్రమాదం కాని ఉంటే వాటిని సేఫ్‌గార్డు చేయడానికి, పెండింగ్ పాసింగ్ ఇన్ ది లెజిస్లేచర్' అని చెప్పి కొన్ని క్లాజెస్‌ను పెట్టుకోవచ్చు, దాని వల్ల మంచి వాతావరణం ఏర్పడుతుంది. కమీషన్ ముందు మతగురువులు సాక్ష్యం ఇచ్చారు. అయితే తరువాత చాలా మంది తమ అభిప్రాయాన్ని తప్పుగా చిత్రీకరించారు, తమ అభిప్రాయం అది కాదని స్టేట్ మెంట్సు ఇచ్చారు. దీని రిపర్కషన్స్ ఉంటాయి.

మిస్టర్ స్పీకర్ :—నేను చెప్పేది ఆలోచించండి. ఆ వైటల్ పాయింట్స్ గురించి డిస్కషన్‌లో చెప్పండి. చెప్పిన తరువాత వి కెన్ ఎగేన్ థింక్ ఆఫ్ ఇట్.

Sri Ch. Vidyasagara Rao :—That is the basic point Sir.

శ్రీ వి. శ్రీరాములు :—దీనిలో ఒక మతం వారియొక్క సెంటిమెంట్సు ఇన్‌వాల్వ్ అయి ఉన్నాయి. ఆస్ట్రాల్ ఒక సినిమా విషయం తీసుకొంటే దానికి కేంద్ర సెన్సార్ బోర్డు సర్టిఫికేటు ఇచ్చినా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఒక రిప్రజెంటేషన్ ఇస్తే దానిని కాన్సిల్ చేసారు. ఆ పిక్చర్‌ను కంట్రోల్ చేసారు. అలాంటిది హిందువులు మెజారిటీగా వున్న ఈ దేశంలో, వారి సెంటిమెంట్సు ఇన్‌వాల్వ్ అయి వున్న ఈ బిల్లు గురించి చల్లా కొండయ్య కమిషన్ ముందు తాము చెప్పింది వినకుండా ఇది చేసారని అనేక మంది మతాచార్యులు పత్రికల ద్వారా ప్రకటనలు ఇచ్చారు.

మిస్టర్ స్పీకర్ :—ఆ ఆవేశమే చర్చలలోకూడా తీసుకురండి.

శ్రీ వి. శ్రీరాములు :—ఇది చాలా అన్యాయమైన, అకర్మమైన బిల్లు. దీనిలో మెజారిటీ మతం వారి సెంటిమెంట్స్ ఇన్‌వాల్వ్ అయి ఉన్నాయి. వంశపారంపర్య అర్చకత్వం మొదలైన విషయాలు కూడా ఇందులో ఇమిడి ఉన్నాయి. అందువల్ల దయచేసి తుణంగా చర్చించడానికి ఆలోచించండి. You are more democratic not only here in this Assembly . . . మీకు తెలుసు, ప్రతి విషయంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం కనీసమైన సమయం

ఇవ్వడంలేదు. ప్రభుత్వం ఈ అసెంబ్లీని మాకరీగా మారుస్తోందని మనవి చేయదలచాను. బిల్స్‌ను స్టడీ చేయడానికి వారం రోజుల సమయం ఇవ్వవలసివుండగా దానిని పాటించడం లేదు. అన్ని పార్టీలవారు, అన్ని వర్గాలవారు వ్యతిరేకించినా బిల్స్ పాస్ చేస్తున్నారు. ప్రభుత్వం ఈ విధంగా చేయడం శోచనీయం. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక కన్వెంషన్స్ అన్నింటికీ తిలోదకాలు ఇచ్చి ఈ విధంగా చేయడం మంచి పద్ధతి కాదని మనవిచేస్తున్నాను.

1-25 p.m. అధ్యక్షా, ఇంకొకటి మీ ద్వారా మనవి చేస్తాను.

మిస్టర్ స్పీకర్ :—నేను అడగలేదు. మీ మనవి అవసరంలేదు.

(ఇంటరప్షన్)

శ్రీ మహ్మద్ రజబలీ :—అధ్యక్షా, మొట్టమొదట మా పార్టీ తరపున చెప్పినట్లుగా దాన్ని సెలెక్టు కమిటీకి పంపడం జరగుంటుంది. పెద్దలంతా వయా మీడియాగా సూచన చేశారు. అందులో వున్న బేధాభిప్రాయాలు ఉపన్యాసంలో వ్యక్తం చేస్తే ఆ స్టేజీలో కూడా పంపవచ్చునంటున్నారు. దీనిపై మంత్రిగారు పట్టుపట్టారు. దీనికి ఏమైనా లక్ష్మణ రేఖ ఉందా ? దాటడానికి వీలు లేదా ? ఈ లక్ష్మణ రేఖ దాటడానికి వీలు లేదనేటటువంటిది ఏమైనా ఉందా అని తమ ద్వారా అడుగుతున్నాను. ఇంత డెడ్ లాక్ ఎందుకు పట్టాలి, ఈ విధానంపై, అవసరం ఏమంది అని నేను మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి :—రావణ రేఖ ఉందండి.

మిస్టర్ స్పీకరు :—మూడు రోజులు చర్చించడానికి అవకాశం ఉంది.

శ్రీ ఎన్. యతిరాజారావు :—తిరిగి మనవి చేస్తున్నాను. లక్ష్మణ రేఖ కాదు, సీత రేఖ కాదు అని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకరు :— లెటజ్ స్టార్ట్ డిస్కషన్.

శ్రీ ఎన్. ఇందిరాసేనా రెడ్డి :—రామచంద్రారెడ్డిగారు ఒక సూచన చేశారు. మేము అడిగిన దానికి సమాధానం చెప్పకుండా కన్‌విన్స్ చేయాలి కదా సార్. రామచంద్రారెడ్డిగారు కూడా సజెషన్ చెప్పారు. వారి అభిప్రాయం చెప్పాలి. ఫలానా నష్టం ఉంది, ఆ నష్టాలను అపడానికి ఏర్పాటు కూడా చేసుకోవచ్చు. దాని తరువాత డిస్కషన్ చేసుకోవచ్చునని అనుకున్నాము.

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకరు :— ఐ యామ్ నాట్ గోయింగ్ టు సజెస్టు టు ది గవర్నమెంటు.

The Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments Bill, 1987.

(శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :—నా దాపు ఒకటిన్నర గంటల సమయం కాబోతున్నది. అయిపోయింది. మీరు భద్రాచలం వెళ్లవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం పట్టుదలతో ఉన్నప్పుడు 9వ తారీఖున మళ్లీ ఉదయం చర్చకు తీసుకోండి. అప్పుడు బాగారెడ్డిగారు చర్చ ప్రారంభిస్తారు. తమ సలహా ప్రకారం అవసరమనుకుంటే, మేమంతరం చెప్పిన తరువాత సెలెక్టు కమిటీకి పంపవచ్చు. ఇంతటితో సమాప్తం చేయండి ?

మిస్టర్ స్పీకర్ :—చర్చలు బిగిన్ కావాలి. (9 వ తారీఖున) 10-10 a.

(శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :—రజబలిగారు లక్ష్మణ రేఖ అని చెప్పారు. అష్టమి అని చాటడం లేదు. దశమి అయిన తరువాత దాటుతారు ఏమో ?

(శ్రీ ఎన్. యతిరాజారావు :—ఏకాదశిన చెప్పుతాను.

Mr. Speaker :—The house is adjourned till 8-30 a. m. on the 9th April, 1987.

(The House then adjourned at 1-30 p. m. till 8-30 a. m. on Thursday, the 9th April, 1987).